RNI.No. APTEL/2014/57702 Estd.: 2000 www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

సంపుటి : 11 ‖ సంచిక : 263 ‖ గుంటూరు ‖ సోమవారం, మార్చి 17, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12

## ఏపీలో పింఛన్‌దారులకు శుభవార్త.




రాష్ట్రంలోని పింఛన్‌దారులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త వినిపించింది. ప్రతి నెలా మొదటి రోజే ఇళ్లవద్దే పింఛన్లు పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది చేతుల మీదుగా పింఛన్ల పంపిణీ జరుగుతోంది. ప్రతి నెలా ఒకటో తేదీ పింఛన్లు అందిస్తుండగా.. ఆ రోజు సెలవు అయితే ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. అయితే పింఛన్ల పంపిణీ సమయంలో ఒక్కొక్కసారి ఇబ్బంది కలుగుతోంది. టెక్నికల్ సమస్య కారణంగా పింఛన్ల పంపిణీ అక్కడక్కడా ఆలస్యమవుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. సర్వర్ సమస్య ఒకటి అయితే.. పింఛన్ తీసుకునే వారి వేలిముద్రలు పడకపోవటం మరో సమస్య. అయితే ఈ సమస్యను పరిష్కరించే దిశగా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్టీఆర్ భరోసా పథకం కింద రాష్ట్రంలోని లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా లబ్ధిదారులు తమ వేలిముద్రలను స్కాన్ చేసిన తర్వాత సచివాలయ సిబ్బంది వారికి పింఛన్ మొత్తాన్ని అందిస్తారు. అయితే వృద్ధాప్యం కారణంగా కొంతమంది వృద్ధులకు వేలిముద్రలు అరిగిపోవటంతో సమస్య వస్తోంది. వీరి వేలిముద్రలు స్కానర్లపై పడకపోవటంతో పింఛన్ల పంపిణీలో ఇబ్బంది కలుగుతోంది. ఈ సమస్యను పరిష్కరించడం కోసం ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ, వార్డు సచివాలయాలకు నూతన ఫింగర్ ప్రింట్ స్కానర్లను పంపుతోంది. పింఛన్ల పంపిణీ సమయంలో వీటిని ఉపయోగించనున్నారు. మొత్తం 1,34,450 స్కానర్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించనుంది. సచివాలయాల వారీగా వీటిని పంపిణీ చేయనున్నారు.

ఉడాయ్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసిన నూతన పరికరాల సాయంతో వేలిముద్రల సమస్యకు చెక్ పెట్టవచ్చని అధికారులు, ప్రభుత్వం భావిస్తోంది. ఈ కొత్త స్కానర్లు అందుబాటులోకి వస్తే అవ్వాతాతలకు కూడా ప్రయోజనం కలగనుంది. మరోవైపు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని తెల్లవారుజామునే కాకుండా ఏడు గంటల నుంచి అందిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు వేలిముద్రల సమస్యకు పరిష్కారం చూపిస్తూ ఉండటంతో పింఛనర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## స్కూలు విద్యార్థులకు ఇచ్చిన సైకిళ్లపై చంద్రబాబు బొమ్మ..




ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నిత్యం ఏదో ఒక వార్త లేదా పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా అలాంటిదే మరో ఘటన జరిగింది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మీద ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలో ఇటీవల తీవ్ర విమర్శలు చేశారు. వైఎస్ జగన్ తన పబ్లిసిటీ పిచ్చితో పిల్లలకు ఇచ్చే బ్యాగులపై కూడా తన బొమ్మ వేయించుకున్నారంటూ నారా లోకేష్ విమర్శించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇచ్చే స్టేషనరీ సామాగ్రిపైనా వైఎస్ జగన్ తన ఫోటోలను ముద్రించుకున్నారని నారా లోకేష్ ఆరోపించారు. అలాగే వైసీపీ హయాంలో విద్యార్థులకు పంపిణీ చేసిన వేరుశనగ బర్ఫీ, స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు, గుడ్లను లోకేష్ శాసనసభకు తీసుకువచ్చారు. స్కూల్ బ్యాగులపై, నోట్‌బుక్‌లపై ఉన్న జగన్ ఫోటోలను చూపిస్తూ విమర్శించారు. అలాగే తమ ప్రభుత్వం ఎలాంటి రాజకీయ రంగు, గుర్తులు లేకుండా విద్యార్థులకు యూనిఫాం, కిట్లు అందిస్తుందని నారా లోకేష్ తెలిపారు. విద్యా సంవత్సరం ఆరంభం నుంచి విద్యార్థుల యూనిఫామ్ మారనుందని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి కిట్‌లో భాగంగా కూటమి ప్రభుత్వం విద్యార్థులకు యూనిఫామ్, బ్యాగు, బెల్టులు అందించనుంది. అయితే మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై నెట్టింట కొన్ని పోస్టులు వచ్చాయి. క్లెయిమ్ ఏంటీ? మంత్రి నారా లోకేష్ వైసీపీ ప్రభుత్వం, వైఎస్ జగన్‌ను విమర్శించిన నేపథ్యంలో.. ఆ తర్వాత సోషల్ మీడియాలో కొన్నిపోస్టులు వైరల్ అయ్యాయి. విద్యార్థులకు ఇచ్చిన సైకిళ్ళపై నారా చంద్రబాబు నాయుడు బొమ్మ ఉందంటూ నెట్టింట కొన్ని పోస్టులు పెట్టారు. అసలు నిజమెంత? అయితే వైరల్ ఫోటోలు ఇప్పటివి కావు. 2017లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తీసిన ఫోటోలుగా ఫ్యాక్ట్ చెకింగ్‌లో తేలింది. ఎలా తెలిసిందంటే.. ఇటీవలి కాలంలో సీఎం చంద్రబాబు సైకిళ్లు పంపిణీ చేశారా అని తెలుసుకోడానికి గూగుల్ సెర్చ్ చేశాం. అయితే చంద్రబాబు సైకిళ్లను విద్యార్థులకు అందించినట్లు ఎక్కడా కనిపించలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అలాంటి కార్యక్రమం చేపట్టలేదు. అలాగే యూట్యూబ్‌లోనూ సీఎం చంద్రబాబు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం విజువల్స్ కోసం వెతికాం. ఈ క్రమంలోనే పలు మీడియా సంస్థలకు చెందిన వీడియోలు కనిపించాయి.

## అమరావతికి మరో గుడ్ న్యూస్..




ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి మరో శుభవార్త అందింది. అమరావతి నిర్మాణానికి హడ్కో రూ.11000 కోట్లు రుణం ఇవ్వనుంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హడ్కో)– సీఆర్‌డీఏ అధికారులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం అమరావతి నిర్మాణాలకు హడ్కో రూ.11000 రుణం ఇవ్వనుంది. వాస్తవానికి అమరావతి నిర్మాణానికి రుణం మంజూరు చేసేందుకు హడ్కో గతంలోనే అంగీకారం తెలిపింది. జనవరి 22న ముంబయిలో జరిగిన హడ్కో బోర్డు సమావేశంలో రుణం ఇవ్వడానికి ఆమోదం తెలిపారు. అయితే ఆదివారం హడ్కో, సీఆర్‌డీఏ మధ్య అధికారికంగా ఒప్పందం కుదిరింది. ఈ నేపథ్యంలో త్వరలోనే అమరావతికి నిధులను విడుదల చేయనున్నారు. అమరావతికి ఇప్పటికే ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణం ఇచ్చేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. వీటికి తోడు హడ్కో ద్వారా కూడా రుణం వస్తున్న నేపథ్యంలో అమరావతి నిర్మాణ పనుల్లో వేగం పెరగనుంది. ఈ నెలలోనే అమరావతి నిర్మాణ పనులు ప్రారంభించాలని అధికారులు, ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే పలు నిర్మాణాలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ ముగిసింది. మార్చి నెలాఖరులోగా పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు. మరోవైపు మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతిని మరోసారి రీలాంచ్ చేయాలని భావిస్తున్నారు. అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహంఅమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళులు అర్పించారు. ఉండవల్లిలోని తన నివాసంలో పొట్టి శ్రీరాములుకు నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడిన చంద్రబాబు.. అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షను ప్రతిబింబించేలా.. అమరావతిలో 58 అడుగుల పొట్టిశ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే స్మారక పార్కు ఏర్పాటు చేస్తామని తెలిపారు. నెల్లూరు జిల్లాలోని పొట్టి శ్రీరాములు సొంతూరిలో మ్యూజియం ఏర్పాటు చేస్తామని, ఆయన పేరుతో ఆధునిక ఉన్నత పాఠశాల నిర్మిస్తామని ప్రకటించారు. ఇక పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో ఉగాది నుంచి పీ–4 విధానం ప్రారంభిస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలను 12 నెలలు 12 కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.



## అమరావతి ఓఆర్ఆర్..

### దాదాపు 190 కి.మీ. పొడవున అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు
### 70 మీటర్ల వెడల్పుతో భూసేకరణకు కేంద్రం అనుమతి
### 150 మీటర్లకు అనుమతించాలని ఏపీ ప్రతిపాధన

అమరావతి ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) నిర్మాణానికి కేంద్ర రవాణ, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్) ఆమోదం తెలుపుతూ గత నెలలో భూసేకరణకు నోటిఫికేషన్ జారీచేసిన విషయం తెలిసిందే. అయితే, 70 మీటర్ల వెడల్పుతో భూసేకరణకు అనుమతించింది. కానీ, 150 మీటర్ల వెడల్పుతో భూసేకరణ జరిగేలా అనుమతించాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం మరోసారి అభ్యర్థించింది. 70 మీటర్ల వెడల్పు సరిపోదని, గతంలో తాము కోరినట్లు 150 మీటర్లు ఉండాలని పునరుద్ఘాటించింది. ఈ అభ్యర్థనపై కేంద్రం పరిశీలిస్తోన్నట్టు తెలుస్తోంది. రాజధాని అమరావతి చుట్టూ ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో 189.4 కిలోమీటర్ల మేర ఆరు లైన్ల ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర ఉపరితల రవాణా శాఖకు చెందిన ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ గతేడాది డిసెంబరు 20న సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో 70 మీటర్ల వెడల్పుతో మొత్తం 1,702 ఎకరాల మేర భూసేకరణకు అనుమతులు ఇచ్చింది. భూసేకరణ, ఇతర అనుమతులు సహా నిర్మాణ ఖర్చులు సహా ప్రాజెక్టు వ్యయం రూ.16,310 కోట్లుగా అంచనా వేసింది. అమోదం తెలిపే సమయంలో ఓఆర్ఆర్ ఎలైన్‌మెంట్‌లో ఐదు చోట్ల స్వల్ప మార్పులు చేయాలని అప్రూవల్ కమిటీ సూచించింది. ఈ మేరకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) అధికారులు.. క్షేత్రస్థాయిలో పరిశీలించి, స్వల్ప మార్పులు చేసి వాటిని రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. దీనిని ఇటీవల పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం.. మార్పులకు సమ్మతించింది. అయితే, వెడల్పు 150 మీటర్లు ఉండాల్సిందేనని, ఆ మేరకు భూసేకరణకు అనుమతించాలని కోరుత . దస్త్రాన్ని గత వారం మోర్త్‌కు పంపింది. వాస్తవానికి ప్రతిపాదనలు ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీకి పంపినప్పుడే 150 మీటర్ల వెడల్పుతో ఆరు వరసులుగా ఔటర్ రింగ్ రోడ్డు భూ సేకరణకు అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. భవిష్యత్‌లో దీనిని ఎనిమిది లైన్లుగా విస్తరించడానికి, దాని వెంబడి రైల్వేలైన్ వేసి, సబర్బన్ రైళ్లు నడిపేందుకు భూమి అవసరమవుతుందని అందులో పేర్కొంది. కానీ, ఇందుకు మోర్త్ ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ నిరాకరించింది. నేషనల్ హైవే ప్రాజెక్టు కోసం సేకరించిన భూములను... వాటి కోసమే వినియోగించాలని చట్టం చెబుతోందని, రైల్వే లైన్ కోసమైతే భూసేకరణకు అమనుతించబోమనే అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది. ఒకవేళ ఓఆర్ఆర్ వెంబడి రైల్వే మార్గం చేపట్టాలనే ఆలోచన ఉంటే.. రైల్వేశాఖను సంప్రదించాలని సూచించింది. కాగా, అమరావతి ఓఆర్ఆర్‌కు భూసేకరణ ప్రక్రియ ఇప్పటికే ప్రభుత్వం ప్రారంభించింది.

. దీని కోసం సంయుక్త కలెక్టర్లను కూడా నియమించింది. వచ్చే ఏడు నెలల్లో టెండర్లను పిలవాలని ఎన్‌హెచ్ఏఐ భావిస్తోంది.

## తిరుమలలో మరో మోసం.




కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు నెలవైన తిరుమలకు నిత్యం వేలాది మంది భక్తులు తరలి వస్తుంటారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటూ ఉంటారు. అయితే శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులలో ఎక్కువ మంది ఏదైనా సమాచారం కావాలన్నా, శ్రీవారి దర్శనం టికెట్లు, వసతి గదులు వంటి వాటి కోసం టీటీడీ అధికారిక వెబ్‌సైట్ సందర్శిస్తూ ఉంటారు. కొంతమంది భక్తులు మాత్రం దళారులను ఆశ్రయించి మోసపోతూ ఉంటారు. ఇలాంటి ఘటనలు ఎన్ని జరిగినప్పటికీ.. భక్తులు అప్రమత్తంగా వ్యవహరించడం లేదు. తాజాగా ఇలాంటి మోసం ఒకటి తిరుమలలో వెలుగుచూసింది. టీటీడీ ఛైర్మన్ జనరల్ సెక్రటరీ పేరుతో ఇద్దరు దళారులు శ్రీవారి భక్తులను మోసం చేసిన వైనం తిరుమలలో వెలుగుచూసింది. ఇద్దరు దళారులు టీటీడీ ఛైర్మన్ జనరల్ సెక్రటరీమంటూ శ్రీవారి భక్తురాలిని మోసగించారు. తమిళనాడుకు చెందిన ఓ యువతి విజయవాడలోని సిద్ధార్థ కాలేజీలో పీజీ చదువుతున్నారు. సంఘమిత్ర తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలని అనుకున్నారు. ఇందు కోసం టీటీడీ ఛైర్మన్ జనరల్ సెక్రటరీ అని చెప్పుకునే దీపుబాబు, పవన్ కుమార్ అనే దళారులను సంఘమిత్ర ఆశ్రయించారు. దీంతో శ్రీవారి దర్శనానికి సంబంధించిన ఐదు వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్లు, మరో ఐదు సుప్రభాతం టికెట్లు ఇప్పిస్తామని చెప్పి దీపుబాబు, పవన్ కుమార్ శ్రీవారి భక్తురాలిని మోసగించారు. ఆమె నుంచి ఫోన్‌పే ద్వారా రూ.2.60 లక్షలు వసూలు చేశారు. ఆ తర్వాత మొబైల్ ఫోన్ స్విచాఫ్ చేసి పత్తాలేకుండా పోయారు. దీంతో మోసపోయానని గ్రహించిన యువతి.. జరిగిన ఘటనపై తిరుమల టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. యువతి ఫిర్యాదు మేరకు శనివారం రాత్రి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మరోవైపు తిరుమలలో ప్రైవేటు హాకర్ల ఆగడాలు శ్రుతిమించాయి. శ్రీవారి ఆలయం నుంచి లడ్డూ కౌంటర్ మీదుగా మాడవీధుల్లోకి వచ్చి.. అక్కడ నుంచి బయటకు వచ్చే ప్రాంతంలో రెండు తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. అయితే ఈ తాత్కాలిక మరుగుదొడ్ల వద్ద ఫ్రూట్‌జ్యూస్ బాక్సులు దాచి వ్యాపారం చేస్తున్నారు.

ఈ వ్యవహారాన్ని కొంతమంది భక్తులు గమనించారు. టీటీడీ భద్రతా విభాగం అధికారులు ఇలాంటి హ్యాకర్ల మీద చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## ఏపీవాసులకు అలర్ట్..

తెలుగు రాష్ట్రాలపై భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. మార్చిలోనే మండిపోతున్నాడు. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటిపోయాయి. వేడిగాలులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే ఏపీ విపత్తుల నిర్వహణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. సోమవారం ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 35 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీసే అవకాశం ఉందని హెచ్చరించింది. సోమవారం విజయనగరం జిల్లాలోని 15 మండలాలు, పార్వతీపురం మన్యం జిల్లాలోని 12 మండలాలు, శ్రీకాకుళం జిల్లాలోని 8 మండలాల్లో తీవ్రవడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. అలాగే శ్రీకాకుళం జిల్లాలోని 16 మండలాలు, విజయనగరం–10, మన్యం–3, అల్లూరి –9, విశాఖ–2, అనకాపల్లి–16, కాకినాడ–15, కోనసీమ–9, తూర్పుగోదావరి–19, పశ్చిమగోదావరి–3, ఏలూరు–13, కృష్ణా–10, ఎన్టీఆర్–8, గుంటూరు–14, బాపట్ల–1, పల్నాడు జిల్లాలోని 19 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపనున్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. ఆదివారం అనకాపల్లి జిల్లా నాతవరంలో 42.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు తెలిపింది. నంద్యాల జిల్లా రుద్రవరం, విజయనగరం జిల్లా పెదనదిపల్లిలో 41.8ళీ%జ% అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలు, తీవ్రవడగాల్పుల నేపథ్యంలో వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు,. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. తీవ్రవడగాల్పులు వీచే మండలాలు ఇవే.. పార్వతీపురం మన్యం జిల్లా – 12 మండలాలుబాలాజీపేట, గరుగుబిల్లి, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, కొమరాడ, కురుపాం, మక్కువ, పాలకొండ, పార్వతీపురం, సీతమ్మపేట, సీతానగరం, వీరఘట్టంశ్రీకాకుళం జిల్లా – 8 మండలాలు

బుర్జ, హీరామండలం, జలుమూరు, కంచిలి, లక్ష్మీనరసంపేట, పాతపట్నం, సరవకోట, సారుబుజ్జి,

విజయనగరం జిల్లా – 15 మండలాలు

బదంగి, బొబ్బిలి, బొండపల్లె, దట్టిరాజేరు, గజపతినగరం, గరివిడి, గుర్ల, మెంటాడ, మెరకముద్దియం, రాజాం, రామభద్రాపురం, రేగిడిమదలవలస, సంతకవిటి, తెర్లాం, వంగర

# సంపాదకీయం

## పర్యాటకులపై పైశాచికత్వం

దేశంలో కశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకు ఎన్నో చారిత్రక పర్యాటక ప్రాంతాలున్నాయి. వీటిని సందర్శించడానికి విదేశాల నుంచి కొన్ని వేల మంది పర్యాటకులు వస్తుంటారు. భారత పర్యాటకరంగం ప్రస్తుతం 250 బిలియన్ డాలర్ల ఆదాయంతో వర్ధిల్లుతుండగా, మరో పదేళ్లకు 523 బిలియన్ డాలర్ల వరకు వృద్ధి చెందుతుందని అంచనా. 2023లో విదేశీ పర్యాటకులు 9.24 మిలియన్ల మంది వరకు అరుదెంచగా, 2028 నాటికి ఈ సంఖ్య 30.5 మిలియన్లకు చేరుతుందని అంచనా. 2034 నాటికి జిడిపికి రూ. 43,25,000 వరకు ఆదాయం సమకూరుతుందని చెబుతున్నారు. ఈ అద్భుతమైన అంచనాలు సాకారం కావాలంటే స్వదేశీ, విదేశీ పర్యాటకులకు తగిన ఆతిథ్యం నుంచి భద్రత వరకు వివిధ సదుపాయాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. ఎలాంటి భయాందోళనలకు, అఘాయిత్యాలకు గురికాకుండా పర్యాటకులు స్వేచ్ఛగా, నిర్భయంగా చారిత్రక, సుందర ప్రదేశాలను సందర్శించే ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే పర్యాటకులు తమ జీవితాంతం ఈ జ్ఞాపకాలను గుర్తు పెట్టుకోగలుగుతారు. కానీ గత రెండు మూడేళ్లుగా విదేశీ పర్యాటకులపై ముఖ్యంగా మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుండడం భారత పర్యాటక రంగాన్ని అప్రతిష్ఠపాలు చేస్తున్నాయి. దక్షిణాదిలోని హంపీ విజయనగర సామ్రాజ్య చారిత్రక ఆనవాళ్లు ప్రపంచ చరిత్రలో చెప్పుకోదగినవి. 14 వ శతాబ్దం నుంచి 16 వ శతాబ్దం వరకు విజయనగర వైభవం వర్ధిల్లింది. ఆ సామ్రాజ్య పరిపాలకుల్లో శ్రీకృష్ణదేవరాయలు కీర్తి చిరస్మరణీయం. ఆనాటి కట్టడాల శిథిలాలను సందర్శించడానికి విదేశాల నుంచి విశేష సంఖ్యలో టూరిస్టులు వస్తుంటారు. ఈ నేపథ్యంలో మార్చి 6 వ తేదీ రాత్రి టూరిస్టులపై జరిగిన అఘాయిత్యం సంచలనం కలిగించింది. ఇజ్రాయెల్ నుంచి వచ్చిన టూరిస్టు యువతి, అమెరికా టూరిస్టు డేనియల్, నాసిక్‌కు చెందిన టూరిస్టు పంకజ్, ఒడిశాకు చెందిన బిబ్బాస్, స్థానిక హోమ్‌స్టే యజమానురాలు హంపీ సమీపంలో అనెగొంది ప్రాంతంలో మార్చి 6 వ తేదీ రాత్రి నక్షత్రాలను సందర్శించడానికి వెళ్లగా వీరిపై దుండగులు దాడి చేశారు. ఇజ్రాయెల్ టూరిస్టు యువతిపైన, హోమ్‌స్టే యజమానురాలిపైన ముగ్గురు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. వారి వద్ద ఉన్న రూ. 9500 నగదు, రెండు మొబైల్ ఫోన్లను కాజేశారు. ఈ బృందంలో ఉన్న ముగ్గురు పురుషులపై దాడి చేసి వారిని తుంగభద్ర కాలువలోకి తోసేశారు.డేనియల్, పంకజ్ ప్రాణాలతో బయటపడగా బిబ్బాస్ మృతదేహం తరువాత బయటపడింది. కొప్పల్ ప్రాంతంలోని సనపుర సరస్సువద్దకు రాత్రి పూట నక్షత్రాలను సందర్శించడానికి సాధారణంగా ఎవరూ వెళ్లరని, అక్కడ చిరుత పులులు, ఎలుగుబంట్లు ఎక్కువగా సంచరిస్తుంటాయని స్థానికులు చెప్పారు. ఈ దుర్ఘటన హంపీ క్షేత్ర పర్యాటక చరిత్రలో విషాద ఘట్టంగా మిగిలింది. హంపీ సర్కిల్ ఆర్కియాలజీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 202425 డిసెంబర్ వరకు 5.8 లక్షల స్వదేశీ టూరిస్టులు, 9357 మంది విదేశీ టూరిస్టులు హంపీని సందర్శించడానికి రాగా, వీరిలో ఇజ్రాయెల్, ఐరోపాకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారు. ఏటా హోలీ వేడుక జరుపుకోవడానికి హంపీకి టూరిస్టులు భారీ సంఖ్యలో వస్తుంటారు. కానీ ఈసారి టూరిస్టుల సంఖ్య బాగా తగ్గింది. అత్యాచార సంఘటన కూడా దీనికి కారణం కావచ్చు. హంపీ ప్రాంతంలో అనధికార అతిథి గృహాలు ఎక్కువగా నడుస్తున్నాయి. 2020 లో తుంగభద్ర నదిలోని విరుపాపుర గడ్డి ద్వీపంలో ఏర్పాటైన అక్రమ రిసార్టులను అధికారులు కూల్చివేశారు. ఇక్కడ విస్కీ పార్టీలు, డ్రగ్ వినియోగం భారీగా జరుగుతోందని స్థానికులనుంచి ఫిర్యాదులు కూడా పోలీసులకు అందుతున్నాయి. హంపీ ప్రాంతంలో టూరిస్టులపై అత్యాచార సంఘటన మరువక ముందే హంపీ ప్రాంతంలోనే మరో ఇజ్రాయెల్ టూరిస్టు మహిళపై అత్యాచారం జరిగినట్టు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఇదిలా ఉండగా, భారత పర్యటనకు వచ్చిన ఓ బ్రిటిష్ మహిళపై ఢిల్లీలోని హోటల్‌లో ఇద్దరు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడిన సంఘటన జరిగింది. మహారాష్ట్ర, గోవాలో పర్యటించడానికి బాధితురాలు గత నెలలో భారత్‌కు చేరుకున్నారు. కొద్ది రోజుల పాటు ముంబైలో పర్యటించారు. ఈ నేపథ్యంలో ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో కైలాస్ అనే 24 ఏళ్ల వ్యక్తితో పరిచయం అయింది. తనను కలిసేందుకు ఢిల్లీ రావాలని కైలాస్ కోరడంతో ఆమె ఢిల్లీ చేరుకున్నారు. మహీపాల్ పుర్ ప్రాంతంలో ఓ హోటల్‌లో గది తీసుకున్నారు. తొలుత ఆ రాత్రి హోటల్‌లో పనిచేసే వ్యక్తి లిఫ్ట్‌లో తనపై లైంగికంగా దాడి చేశాడని, ఆ తర్వాత కైలాస్ అత్యాచారానికి పాల్పడ్డాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. 2024 మార్చిలో జార?ండ్‌లోని దుమ్‌కా జిల్లా లో భారత్‌లో పర్యటించడానికి వచ్చిన స్పెయిన్ దంపతులపై దుండగులు దాడి చేయడమేకాక, స్పెయిన్ మహిళపై అత్యాచారం జరపడం దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. బీహార్ మీదుగా నేపాల్ బయలుదేరిన వీరు ప్రపంచ యాత్రకు సిద్ధం అయ్యారు. దారిలో ఓ ప్రాంతంలో తాత్కాలిక గుడారంలో ఉన్న ఆమెపై స్థానిక యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. దీనిపై ప్రపంచ దేశాల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ఈ దారుణంపై జార?ండ్ అసెంబ్లీలో తీవ్ర దుమారం రేగింది. మొత్తం ఏడుగురు ఈ దారుణానికి పాల్పడ్డారు. ఈ సంఘటనలను పరిశీలిస్తే దేశంలోని పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులకు తగిన భద్రత ప్రశ్నార్థకంగా తయారైంది. దేశం మొత్తం మీద శిక్షణ పొందిన, రిజిస్టర్ అయిన టూరిస్టు గైడ్లు ఉన్నప్పటికీ, ప్రత్యేక పోలీస్ బలగాల రక్షణ మాత్రం లోటుగా కనిపిస్తోంది. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు కేంద్రం కూడా పర్యాటక ప్రదేశాలకు తగిన భద్రత కల్పించవలసిన అవసరం ఉంది.

# నిజాం వ్యతిరేక పోరాట యోధుడు మందుముల



మందుముల నరసింగరావు (మార్చి 17, 1896 – మార్చి 12, 1976) నిజాం విమోచన పోరాట యోధుడు, రాజకీయ నాయకుడు, పత్రికా రచయిత, న్యాయవాది, ఆంధ్ర జనసంఘ స్థాపకులు, సంఘ సంస్కర్త, పాలమూరు జిల్లాకు చెందిన సమరయోధుడు మందుముల నరసింగరావు మార్చి 17, 1896 న ప్రస్తుత రంగారెడ్డి జిల్లా చేవెళ్ళలో జన్మించారు. తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన నరసింగరావు న్యాయ శాస్త్రంలో పట్టభద్రులు అయినారు. పర్షియన్ భాషలో కూడా అయన గొప్ప పండితులు, పత్రికా రచయితగా పేరు పొందారు. 1921లో ఆంధ్ర జనసంఘాన్ని స్థాపించిన వారిలో ఒకడు. 1927లో న్యాయవాద వృత్తికి స్వస్తి చెప్పి పత్రికారచన, రాజకియాలు చేపట్టారు. 1927లో రయ్యత్ అనే ఉర్దూ వార్తాపత్రిక స్థాపించి సంపాదక బాధ్యతలు చేపట్టారు. మందుముల, సమర రంగంలో కూడా కీలకపాత్ర వహించి 1937లో ఇందూరు (నిజామాబాదు) లో జరిగిన 6వ ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించారు. 1938–42 కాలంలో నిజాం లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా ఉన్నారు. 1947లో జాయిన్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అరెస్టు అయ్యారు. బాల్య వివాహాల రద్దుకు, వితంతు వివాహాలకు బాగా కృషి చేశారు. 1952లో కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున హైదరాబాదు శాసనసభకు ఎన్నికయ్యారు. 1957–62 కాలంలో రాష్ట్ర మంత్రివర్గంలో పని చేశారు. నిజాం కాలంలోని దుష్పరిపాలనను వర్ణిస్తూ "50 సంవత్సరాల హైదరాబాదు" గ్రంథాన్ని స్వీయజీవిత చరిత్రగా రచించారు. మందుముల నరసింగరావు...టేకుమాల రంగారావు, మాడపాటి హనుమంత రావు, మిట్ట లక్ష్మీనరసయ్య, ఆదిరాజు వీరభద్రరావు, నడింపల్లి జానకి రామయ్య, బూర్గుల రామకృష్ణా రావు, బోయినపల్లి వెంకట రామారావు, కొమ్మవరపు సుబ్బారావు బూర్గుల నరసింహా రావు, డాక్టర్ పందింటి రామస్వామి నాయుడు తదితరులతో కలిసి 'ఆంధ్ర జనసంఘం'ను స్థాపించారు. హైదరాబాద్ సంస్థాన ఆధునిక చరిత్రలో రావి నారాయణరెడ్డి, ముఖ్దూం మొహియుద్దీన్ వంటివారు అతివాద వర్గం ప్రతినిధులు కాగా, బూర్గుల రామ కృష్ణారావు, మందుముల నరసింగ రావు, మాడపాటి హనుమంత రావు, మాదిరాజు రామకోటీశ్వర రావుతదితరులు మితవాదులు. భువనగిరిలో జరిగిన ఆంధ్రమహా సభలకు వివిధ గ్రామాల నుండి ఎడ్ల బండ్లపై వచ్చిన వారు...రావి నారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, మందుముల నరసింగరావు, బూర్గుల రామకృష్ణరావు లాంటి ప్రముఖులను ఎడ్ల బండ్ల మీద ఊరేగించారు. ఆయన బాల్య వివాహాల రద్దుకు, వితంతు వివాహాలకు బాగా కృషిచేశారు. 1952లో కల్వకుర్తి నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున హైదరాబాదు శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957–62 కాలంలో రాష్ట్ర మంత్రివర్గంలో పనిచేశాడు. నిజాం కాలంలోని దుష్పరిపాలనను వర్ణిస్తూ "50 సంవత్సరాల హైదరాబాదు" గ్రంథాన్ని స్వీయజీవిత చరిత్రగా రచించాడు. యాభై ఏళ్ల హైదరాబాదు నగర సమగ్రచరిత్ర ఈ గ్రంథం. హైదరాబాదు రాజకీయ సామాజిక జీవనంలో ప్రధానపాత్ర పోషించి, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ప్రజాస్వామ్య ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన మందుముల నరసింగరావు కలం నుండి వెలువడిన రచన. ప్రత్యక్ష సాక్షిగా ఆయన కథనం. మందుముల నరసింగరావు కూతురు అనంతలక్ష్మిని బూర్గుల రామకృష్ణారావు రెండో వివాహం చేసుకున్నారు. సమర యోధుడిగా పేరుపొందిన మందుముల రామచంద్రారావు ఆయన సోదరుడు. మార్చి 12, 1976 న మందుముల మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# ఆసియా తొలి మహిళ వ్యోమగామి కల్పనా చావ్లా

కల్పనాచావ్లా.. భారతదేశ గర్వించదగ్గ వ్యోమగామి. ప్రపంచ వ్యాప్తంగాఎందరికో స్ఫూర్తిగా నిలిచిన మహిళ. అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ, అంతేకాక ఇండో – అమెరికన్ మహిళ వ్యోమగామి కల్పనా చావ్లా. పట్టుదల, కృషి, అంకితభావం ఉంటే సాధించ లేనిది ఏదీ ఉండదని ఆమె నిరూపించారు. ఎందరో యువతులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు. కల్పనా చావ్లా, భారత దేశం లో హర్యానా లోని కర్నాల్ అనే ఊరులో సంప్రదాయ శాఖాహార ఒక పంజాబీ కుటుంబంలో మార్చి17, 1962 లో పుట్టారు. తండ్రి బనారసీలాల్ చావ్లా . సోదరుడు సంజయ్ చావ్లా కమర్షియల్ పైలట్ కావాలని కలలు కనేవాడు. తన గదిలో విమానాల బొమ్మలుంచేవాడు. అవి కల్పనలో స్ఫూర్తిని రగిలించాయి. కల్పనా చావ్లా ముందుగా, కర్నాల్ లో ఉన్న టాగోర్ పబ్లిక్ స్కూల్లో చదువుకున్నారు.



పంజాబ్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏరోనాటికల్ ఇంజినీరింగ్ డిగ్రీ పూర్తిచేసిన కల్పనా చావ్లా ఎంఎస్ కోసం 1982లో అమెరికాకు వలస వెళ్లారు. 1982 లో ఈమె అమెరికా వెళ్లి అక్కడ "ఏరోస్పేస్ ఇంజనీరింగ్" లో మాస్టర్ ఆఫ్ సైన్సు డిగ్రీని, అర్లింగ్టన్ లో ఉన్న టెక్సాస్ విశ్వవిద్యాలయం నుంచి 1984 లో పొందారు.1986 లో, చావ్లా రెండవ మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని మరియు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ లో పి.హెచ్ .డి ని బౌల్డర్ లో ఉన్న కోలోరాడో విశ్వవిద్యాలయం నుంచి పొందారు. ఆమె 1983 లో విమానయాన శిక్షకుడు మరియు విమాన చోదక శాస్త్ర రచయిత ఐన జీన్–పియర్ హారిసన్ ను వివాహం చేసుకున్నారు.భారత దేశంలో మొట్టమొదటి విమానాన్ని నడిపిన జె.ఆర్.డి.టాటా యే తనకు స్ఫూర్తి, అందుకనే ఏరోనాటిక్స్ ఇంజనీరింగ్ ను కెరీర్ గా తీసుకున్నానని చెపుతుండే ఆమె చెపుతుండే వారు. లింగ వివక్షతను అధిగమించి తల్లి సహకారంతో కల్పన చిన్ననాటి నుంచే ఆకాశంలో విహరించాలనే కోరికను సాకారం చేసుకున్నారు. కల్పన తన పేరును సార్థకం చేసుకున్నారు. టెక్సాస్ యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తయిన తర్వాత, 1988లో కొలరాడో యూనివర్సిటీ నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో పీహెచ్ పట్టాను స్వీకరించారు. 1988లో అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసాకు చెందిన ఏమ్స్ రిసెర్చ్ సెంటర్లో ఉద్యోగంలో చేరారు. నాసా పరిశోధన కేంద్రంలో చేరిన కల్పన పవర్ లిఫ్ట్ కాంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ విభాగంలో వైస్–ప్రెసిడెంట్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత నాసాకు వైస్–ప్రెసిడెంట్‌గా సేవలు అందించారు. 1991లో ఆమెకు అమెరికా పౌరసత్వం లభించింది. తొలిసారిగా 1997లో కొలంబియా నౌక ద్వారా అంతరిక్షయానం చేసిన కల్పనా చావ్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలో 376 గంటలు గడిపి భూమిచుట్టూ 252 సార్లు పరిభ్రమించి 6.5 మైళ్లు తిరిగారు.

అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ మహిళగానే కాదు, తొలి ఆసియా మహిళగానూ కల్పన రికార్డులకెక్కారు. తన మొదటి స్పేస్ మిషన్‌లో భాగంగా కొలంబియా STS–87 అంతరిక్ష నౌకలో ప్రయాణించేటప్పుడు ఆమె అప్పటి భారత ప్రధాని ఐకే గుజ్రాల్‌తో మాట్లాడారు. ఆ సమయంలో అంతరిక్షం నుంచి తీసిన హిమాలయాల ఫోటోలను గుజ్రాల్‌కు చూపించారు.


2003 జనవరిలో రెండోసారి అంతరిక్షంలోకి వెళ్లి 16 రోజులు గడిపి 80 ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించారు. భారత మూలాలు ఉన్న కల్పన 40 ఏళ్ల వయసులో, 2003లో చనిపోయారు. 2003 ఫిబ్రవరి 1 న అంతరిక్షం నుంచి తిరిగివస్తూ ఆమె ప్రయాణిస్తున్న అంతరిక్ష నౌక భూమి వాతావరణంలోకి ప్రవేశిస్తున్నప్పుడు ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో కల్పనతో పాటు ఆమెతో కలిసి ప్రయాణిస్తున్న మరో ఆరుగురు సిబ్బంది కూడా మరణించారు. కొలంబియా అంతరిక్ష నౌక షెడ్యూల్ ల్యాండింగ్‌కు 16 నిమిషాల ముందు అమెరికాలోని టెక్సాస్ ప్రాంతంలో కూలిపోయింది. ఆమె గౌరవార్థం తమిళనాడు ప్రభుత్వం కల్పనా చావ్లా పురస్కారాన్ని 2003 నుంచి ఏటా ప్రకటిస్తోంది. దీన్ని వివిధ రంగాల్లో 15 మంది శక్తివంతమైన మహిళకు అందజేస్తుంది. కల్పన గౌరవార్థం దేశంలోని ఎన్నో విద్యాసంస్థలకు, అవార్డులకు ఆమె పేరు పెట్టారు. యువ మహిళా శాస్త్రవేత్తలను ప్రోత్సహించేందుకు కర్ణాటక ప్రభుత్వం 2004లో కల్పనా చావ్లా అవార్డును ఏర్పాటు చేసింది. భారతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం 2003లో ప్రయోగించిన మెట్ శాట్‌కు కల్పనా చావ్లా పేరు పెట్టారు.తండ్రి బనారసీలాల్ చావ్లా సాధారణ వ్యాపారి. కల్పనపై ఆయన ప్రభావం ఎక్కువ. పేదరికం నుంచే ఆయన పైకెదిగి, పట్టుదల, అందుకు తగిన కృషి తోడుగా, చిన్నగా టైర్ల వ్యాపారాన్ని ప్రారంభించిన ఆయన ఎన్నో కష్టనష్టాలు ఎదురైనా, అనుకున్నది సాధించేందుకు ముందుకు సాగిపోయారు. అప్పటి వరకూ టైర్ల తయారీకి విదేశీ యంత్రాన్ని ఉపయోగించేవారు. ఆ క్రమంలో ఆయన దేశీయంగానే ఆ యంత్రాన్ని రూపొందించారు. బనారసీలాల్ శ్రమ ఫలించి, రాష్ట్రపతి నుంచీ అభినందనలు అందుకున్నారు. ఆడపిల్లే అయినా జీవితంలో ఏదో సాధించాలన్న తపన కల్పనలో పాదుకోవడానికి తండ్రేకారణం. "పరిస్థితులు ఎలాగున్నా... కన్న కలల్ని నిజం చేసుకోవడమే అంతిమ లక్ష్యం అన్న మాటలు నా తండ్రి జీవితంలో నిజమయ్యాయి. ఫలితంగా అవే నాలోనూ జీర్ణించుకు పోయాయి. అందుకు నాన్నే కారణం." అంటూ తొలి అంతరిక్షయానం తర్వాత ఇంటర్వ్యూలో కల్పన వివరించారు. "ఏదో ఒకటి చేయండి, కానీ దాన్ని మీరు మనస్ఫూర్తిగా చేయాలను కోవాలి. ఏదైనా పనిని కేవలం ఒక లక్ష్యం కోసం చేయడం కాక,... దానిలో లీనమై అనుభవించాలి" అని యువతులకు సందేశం ఇచ్చేవారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# అభినవ కవితా యుగ సంస్థాపకులు రాయప్రోలు

"ఏ దేశమేగినా ఎందుకాలిడినా
ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనిన
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము"...అంటూ "జన్మభూమి" గీతాన్ని రచించి.. తెలుగు జాతి గౌరవాన్ని ఎలుగెత్తి చాటిన సుప్రసిద్ధ రచయిత, కవి రాయప్రోలు సుబ్బారావు. నవ్య కవితా పితామహునిగా పేరుపొందిన రాయప్రోలు సుబ్బారావు (మార్చి 17, 1892 – జూన్ 30, 1984) తెలుగులో భావ కవిత్వానికి ఆద్యులు. ఈయన 1913లో వ్రాసిన తృణ కంకణముతో తెలుగు కవిత్వములో నూతన శకము ఆరంభమైనదని అంటారు.జాతీయోద్యమ కవిత్వాన్ని పుష్కలంగా రచించిన కవి రాయప్రోలు సుబ్బారావు. "నాదు జాతి, నాదు దేశము, నాదు భాష అను అహంకార దర్పనమందు" అని ప్రబోధిస్తూ జాత్యభిమానం, దేశాభిమానం, భాషాభిమానం ప్రతి ఒక్కరికీ నరనరాల్లో జీర్ణించుకు పోయేలా ఆయన సృజన చేశారు. ఒక కొత్త మార్గాన్ని పలుకుబడిని, భాషను దర్శనాన్ని ఇచ్చి నూతన యుగానికి సంస్థాపకుడుగా వెలసిన వారు రాయప్రోలు సుబ్బారావు. అభినవ కవితాయుగానికి ఆయన సంస్థాపకులు. నన్నయ్య తర్వాత తెలుగు కవిత్వ భాష ఆమూలంగా పరివర్తనం పొందింది రాయప్రోలు వల్లనే. ఆయన తెలుగు సంస్కృత భాషలే కాకుండా. రవీంద్రుని ప్రభావంతో భారతీయ జాతీయతా భావాలను కొత్త ఒరవడిలో తెలుగు కవితలో ప్రవేశపెట్టారు. రాయప్రోలు పరిపక్వమతులు, పాశ్చాత్య సాహిత్య విశారదులు, నవ్య కవితోపాసకులు. పాశ్చాత్య కవుల ప్రకృతి ఆరాధనా విధానాన్ని ఆకళింపు చేసుకున్న తెలుగు కవి. పాశ్చాత్య దేశాలలో పరిమళించిన ఈ భావుకతను రాయప్రోలు తెలుగులో సుసంపన్నం చేశారు. భావ కవిత్వోద్యమానికి నాయకత్వం వహించి, తృణకంకణం, స్నేహలత, ఆంధ్రావళి, జడ కుచ్చులు లాంటి రచనలు చేసిన ఆయనకు 'కోకిలస్వామి' అనే బిరుదు ఉంది. సంస్కృత రచనలపై అతిగా ఆధారపడిన తెలుగు కవిత్వాన్ని స్వతంత్ర రచనలవైపు మళ్ళించారు. రాయప్రోలుది కేవలం అనుకరణ కాదు. తెలుగు, సంస్కృత భాషా పటిమను ఆయన వీడలేదు. సమకాలీన సమాజానికి అనుగుణంగా భావుకతను అల్లి తెలుగు కవితకు క్రొత్త సొగసులు అద్దారు. రాయప్రోలు గొప్ప జాతీయవాది. అంతేకాదు. తెలుగు జాతి అభిమాని. ఆయన దేశభక్తి గేయాలు ఎంతో ఉత్తేజకరంగా ఉంటాయి. అయన వ్రాసిన గీతాలలో అందరినోళ్లలోనూ బాగా నానిన జన్మభూమి" గీతంలో తెలుగుదనం, జాతీయాభిమానం, గత వైభవ సంకీర్తనం, ప్రబోధం లాంటివి తొణికిసలాడుతాయి. ఇప్పటికీ ఈ గీతం ఉత్తమ దేశభక్తి ప్రబోధంగా నిలిచిందనడంలో అతిశయోక్తి లేదు. "అవమానమేలరా! అనుమానమేలరా! భారతీయుడ నంచు భక్తితో పాడ...లేరురా మనవంటి వీరులింకెందు...ఏ పూర్వ పుణ్యమో, ఏ యోగ బలమో జనియించినాడ వీ స్వర్గఖండమున ఏ మంచి పూవులన్ ప్రేమించినావో నిను మోచె ఈ తల్లి కనక గర్భమున...లేదురా ఇటువంటి భూదేవి యెందూ లేరురా మనవంటి పౌరులింకెందు. సూర్యుని వెలుతురుల్ సోకునందాక ఓడలా ఝుండాలు ఆడునందాక...అందాక గల ఈ అనంత భూతలిని మన భూమి వంటి చల్లని తల్లి లేదు పాడరా నీ తెలుగు బాల గీతములు పాడరా నీ వీర భావ భారతము". ఇంతకంటే గొప్ప దేశభక్తి పూరిత కవిత్వం ఇంకేముంటుంది. 1918లో ఉస్మానియా విశ్వ విద్యాలయం స్థాపించ బడి, తెలుగు శాఖ ఏర్పడటం జరిగాక, .. ఆయన ఉస్మానియా తెలుగు శాఖకు తొలి ఆచార్యుడిగా నియమింప బడ్డారు. ఆనాడు తెలుగు శాఖలో చదువుకున్న విద్యార్థుల్లో పల్లా దుర్గయ్య, అనుముల కృష్ణమూర్తి, రంయాల రంగాచార్యులు, అలాగే జువ్వాడి గౌతమరావు లాంటి వారు ఎందరో ఉన్నారు. 1958 ప్రాంతాల్లో జువ్వాడి గౌతమరావు జయంతి పత్రిక నడిపేవారు. దాన్లో సాహిత్యధార అనే శీర్షికను నిర్వహించేవారు.

రాయప్రోలు అందులో రచనలు చేసేవారు. కాళిదాస మేఘ సందేశాన్ని దూత మేఘము అన్న పేరుతో యతి ప్రాసలు లేకుండా రాయప్రోలు వారు రచించగా, పలువురి విమర్శలకు గురైనారు.ఆయన ఒక పక్క కవిత్వంలో తెలుగు ప్రజల వంటి ధీరులింకెందునూ లేరని, ఏదేశ మేగినా జాతిగౌరవం నిలపాలని



వ్రాస్తూనే, మరొక పక్క తెలంగాణలో ప్రజలు రాజ్యంతో వీరోచితంగా పోరాడు తూండగా నైజాం రాజ్యాన్ని పొగుడుతూ రచించారన్న పేరు మూట కట్టుకున్నారు. రవీంద్రుని శిష్యుడైన రాయప్రోలు సుబ్బారావు నిజాం ప్రభువునకు అనుకూలంగా ప్రవర్తించడం.. ప్రజలకు వ్యతిరేకంగా ఉండటం నాటి జాతీయోద్యమ నాయకులకు నచ్చలేదు. "కోకిల స్వామి" బిరుదాంకితుడు అయిన రాయప్రోలు గురించి, కాళోజీ నారాయణరావు నా గొడవలో

...'ఓ కోయిలా.. ఏ మావి చివురులు తిని ఎవరిని పాడుతున్నావు?' రాయప్రోలును ఉద్దేశించి ఒక గేయం రాశారు. కట్టమంచి రామలింగారెడ్డి ఆయనను స్తుతించారు. రాయప్రోలు కవిత్వాన్ని జాతీయ భావ ప్రేరకంగా దుగ్గిరాల గోపాల కృష్ణయ్య వంటి కవిత్వ ప్రేమికులు భావించి 1913 నాటి బాపట్ల ఆంధ్ర మహాసభల్లో వాటిని గానం చేయడం విశేషం.రాయప్రోలువారి సప్తతి సందర్భంలో విజయవాడలో జరిగిన సభలో...తాను రాయప్రోలు వల్ల ప్రేరణ పొందినట్లు తొలి రచనలు చేసినట్లు కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ పేర్కొనడం గమనార్హం.రాయప్రోలు జూన్ 30, 1984న మరణించారు.

# క్రిస్టియన్ మత బోధకుడు సెయింట్ పాట్రిక్



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రతి ఏట 17 మార్చిన క్రిస్టియన్ మత సమాజం నిర్వహించుకునే మతపరమైన, సాంస్కృతిక వేడుకగా "సెయింట్ పాట్రిక్ డే"ను 1601 నుంచి ఘనంగా నిర్వహించడం జరుగుతున్నది. ఐర్లాండ్‌కు చెందిన సెయింట్ పాట్కిక్ వర్ధంతి సందర్భంగా నిర్వహించే ఈ వేడుకల్లో షెమ్రాక్ ఆకులు, ఆకుపచ్చ బీర్లు/పానీయాలు, ఆకుపచ్చ దుస్తువులు, పరేడ్లు, బ్యాండ్ మోతలు, మిలిటరీ యూనిట్ల సందడులు, ప్రత్యేక వంటల విందులు, నాట్యాలు లాంటివి విధిగా కలిపిస్తాయి. మత ప్రచారకుడిగా సెయింట్ పాట్రిక్:

సెయింట్ పాట్రిక్ జననం బ్రిటన్‌లోని ధనవంతుల కుటుంబంలో జరిగింది. తన టీన్ ఏజ్‌లోనే శ్రామికులు కిడ్నాప్ చేసినతీసుకెళ్లి వెట్టిచాకిరీ చేయించడంతో పాటు గొర్రెల పెంపకం పనులు చేయించడం జరిగింది. అక్కడే పాట్రిక్‌ను దేవుడిపై విశ్వాసం పెరగడం, దేవుడు ప్రత్యక్షమై క్రిస్టియన్ మత ప్రచారం చేయమని ఆదేశించడం జరిగిందని చరిత్ర చెబుతున్నది. అక్కడి నుంచి తప్పించుకొని బ్రిటన్‌కు చేరిన తర్వాత ఐర్లాండ్‌కు వెళ్లి తన మత ప్రచారం పెద్ద ఎత్తున ప్రారంభమైంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు క్రిస్టియన్ మత ప్రచారంతో పాటు చర్చిలు, మాన్‌స్టరీస్ స్థాపనలు వేగంగా జరిపారు. బిషప్‌గా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలను మతం గొడుగు కిందికి తీసుకురావడంలో సఫలమైన సెయింట్ పాట్రిక్ వర్ధంతి రోజు ప్రపంచ క్రిస్టియన్ సమాజం పండుగ చేసుకోవడం ఆనవాయితీగా మారింది.

సెయింట్ పాట్రిక్ డే వేదికగా చర్చిల్లా ప్రత్యేక ప్రార్థనలు, ప్రత్యేకమైన విందులు, సంబరాలు చేసుకుంటున్న పౌర సమాజం కూడా శాంతి స్థాపన దిశగా తమ మత బోధనలను మానవత్వం పండించే విధంగా వినియోగించుకోవాలని కోరుకుందాం. సెయింట్ పాట్రిక్ డే శుభాకాంక్షలు తెలియజేద్దాం.

## ప్రమోద సాహితీ నూతన కార్యవర్గం ఎన్నిక




చిట్యాల మార్చి 16(వుదయం ప్రతినిధి)బీ చిట్యాల ప్రమోద సాహితీ 2025 27 సం.గాను నూతన కార్యవర్గం ను వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల అధికారికి కూడా గోవర్ధన్ సమక్షంలో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కందిమల్ల కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా సిలువేరు నరసింహ,అద్దెల లక్ష్మారెడ్డి,ప్రధాన కార్యదర్శి తాడూరు చంద్రం, కోశాధికారి సిలివేరు కృష్ణ, కార్యదర్శులు జిట్టా రాజు,సోమిరెడ్డి శంకర్ రెడ్డి,సిలువేరు యాదగిరి, నర్రాభిక్షం రెడ్డి,కార్యవర్గ సభ్యులు దాసరి శ్రీరాములు,పిల్లలమర్రి కృష్ణ, కాసులు ఆంజనేయులు,కంచి రవికుమార్,సలహాదారులు కుకడాల గోవర్ధన్,కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి,సాగర్ల సత్తయ్య పగిడిపాటి నరసింహ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## గ్రీన్ ఇండియా కోఆర్డినేటర్లుగా మహిపాల్ రెడ్డి దుర్గాప్రసాద్



కొండపాక మార్చి16(వుదయం ప్రతినిధి): మాజీ రాజ్యసభ సభ్యులు కల్వకుంట్ల సంతోష్ రావు ఆధ్వర్యంలో నడుస్తున్న గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ప్రోగ్రాంలో భాగంగా ఆదివారం నాడు అంగడికిష్టాపూర్ లో తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గారిపల్లి సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రీన్ ఇండియా కొండపాక మండల హరితసేన కోఆర్డినేటర్ గా కశిరెడ్డి మహిపాల్ రెడ్డి, సబ్ కోఆర్డినేటర్ దోమల దుర్గాప్రసాద్ యాదవ్ లను నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ చెప్యాల రాజేశ్వరరావు , గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్, సినీ యువ హీరో అనిల్ కుమార్ మొగిలి, బిఆరెస్ రాష్ట్ర నాయకులు అంబటి బాలచందర్ గౌడ్, హరిత సేన నాయకులు

### పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు...



కోరుట్ల మార్చి 16 (వుదయం ప్రతినిధి) అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని కోరుట్ల వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో గడిబూరుజు వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈసందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజులు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి తన జీవితాన్ని సైతం త్యాగం చేశారని అంతటి మహనీయులు మన ఆర్యవైశ్యులైనందుకు మన కెంతో గర్వకారణమన్నారు అనంతరం స్వీట్ పంపిణి చేశారు ఈకార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు నీలి గాయత్రి కార్యదర్శి ముత్యపు మంజుల కోశాధికారి గుడిసె శివజ్యోతి ఉపాధ్యక్షురాలు మోటూరి అర్పణ మంచాల రాధ డిస్టిక్ ఆఫీసర్ నీలి లక్ష్మి జోనల్ చైర్మన్ శ్రీపతి వాణి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# సాగులో ఉన్న పంట పొలాలన్నింటికీ పంటకోత వచ్చేవరకు సాగునీటిని అందిస్తాం

- ఏ ఎం ఆర్ పి కింద సుమారు 2 లక్షల 20 వేల ఎకరాలకు గాను ఇప్పటివరకు రెండు లక్షల 15 వేల ఎకరాలకు సాగునీటిని అందించాం
- ప్రధాన కాలువ లైనింగ్ చేపట్టేందుకు 850 కోట్లు, మరో 350 కోట్లతో డిస్ట్రిబ్యూటరీల మరమ్మతుకు టెండర్లు పిలవనున్నమని, లైనింగ్ కార్యక్రమం 6 నెలల్లో పూర్తి చేయిస్తాం
- ఫామ్ పాండ్ల నిర్మాణం వల్ల భూగర్భ జలాలు పెరిగి రైతుల బోర్లలో నీటి మట్టాలు పెరుగుతాయి
- రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





నల్గొండ మార్చి 16(వుదయం ప్రతినిధి): సుమారు వెయ్యి కోట్ల రూపాయల నిధులతో ఏఎమ్ఆర్ పి ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటరీల లైనింగ్, మరమ్మతు పనులను చేపట్టనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం అయన ఎ ఎం ఆర్ పి ఆయకట్టు పరిధిలోకి వచ్చే కనగల్ మండల కేంద్రం సమీపం లోని మైల సముద్రం చెరువు వద్ద సాగునీటిని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ఈ సంవత్సరం అన్ని గ్రామాలకు సాగునీటిని ఇవ్వడం జరిగిందని ఏ ఎం ఆర్ పి కింద సుమారు 2 లక్షల 20,000 ఎకరాలకు గాను ఇప్పటివరకు రెండు లక్షల 15000 ఎకరాలకు సాగునీటిని ఇచ్చామని, అలాగే ప్రస్తుతం సాగులో ఉన్న పంట పొలాలన్నింటికీ పంటకోత వచ్చేవరకు సాగునీటిని అందిస్తామని, అందువల్ల రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రధాన కాలువ లైనింగ్ చేపట్టేందుకు 850 కోట్లు, మరో 350 కోట్లతో డిస్ట్రిబ్యూటరీల మరమ్మతుకు టెండర్లు పిలవనున్నమని ,లైనింగ్ కార్యక్రమం 6 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ సంవత్సరం డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ లో కంప చెట్లు తొలగించేందుకు తన సొంత నిధులతో 90 లక్షలు వెచ్చించి తొలగించడం జరిగిందని తెలిపారు. రైతులు కాలువలకు గండి కొట్టడం, మోటర్లు పెట్టడం వంటివి చేయవద్దని, ఆయకట్టు చివరి వరకు సాగునీటిని అందించేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని, అప్పుడే చివరి భూములకు సాగునీరు అందుతుందని అన్నారు. ఆయకట్టు చివరిలో ఉన్న భూములకు సాగునీటిని అందించడంతో పాటు, పైన ఉన్న భూములలో రైతులు సాగు చేసుకునేందుకు ప్రభుత్వం తరఫున ఉపాధి హామీ పథకం కింద ఫామ్ పాండ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నామని వెల్లడించారు. ఇందుకు ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, ఫామ్ పాండ్ల నిర్మాణం వల్ల భూగర్భ జలాలు పెరిగి రైతుల బోర్లలో నీటి మట్టాలు పెరుగుతాయని అన్నారు. అలాగే వ్యక్తిగతంగా నీటి నిల్వ కట్టడాలతో పాటు, ఇడ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకునే ముందుకొచ్చే వారికి ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేయడం జరుగుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన రైతులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మైల సముద్రం చెరువు ద్వారా గత సంవత్సరం ఒక ఎకరాకు సాగునీరు ఇవ్వలేదని, ఈ సంవత్సరం 80% సాగునీటితో నింపామని, తాగునీటితో పాటు, సాగునీటికి ఇప్పుడు ఇబ్బంది లేదని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మైల సముద్రం తూమును, నీటి సరఫరాను పరిశీలించారు. అనంతరం డి -25 కాలువను, 6 ఎల్ కాలువను పరిశీలించి అక్కడ రైతులతో ముఖాముఖి మాట్లాడి కాల్వ చివరి భూముల వరకు సాగునీరు అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు .ఎక్కడ పంటలు ఎండిపోవడం లేదని రైతుల ద్వారా నిర్ధారించుకున్నారు. ఈనెల 28 న సుమారు 74 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పునుగోడు, నర్సింగ్ బట్ల, కంచనపల్లి, బక్కసాయికుంట 4 కొత్త లిఫ్టులకు,అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయ అదనపు భవనాల నిర్మాణానికి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇరిగేషన్ ఇంజనీర్లు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, ఇరిగేషన్, వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ, తదితర అధికారులు ఉన్నారు.

# ఆయకట్టు చివరి భూములన్నింటికీ సాగునీటిని అందిస్తాం

- ఆయకట్టు చివరి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం, మామిడాల పెద్ద చెరువును తనిఖీ

నల్గొండ మార్చి 16(వుదయం ప్రతినిధి): ఏ ఎం ఆర్ పి ద్వారా తిప్పర్తి మండలం లోని ఆయకట్టు చివరి భూములన్నింటికీ సాగునీటిని అందిస్తామని రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అందువలన ఆయకట్టు చివరి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఆదివారం అయన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం, మామిడాల పెద్ద చెరువును తనిఖీ చేశారు. అంతేగాక తిప్పర్తి మండలం మామిడాల చుట్టుపక్కల గ్రామాల్లో ఎంఆర్పి ద్వారా అందిస్తున్న సాగునీటి సరఫరాను తనిఖీ చేశారు. కాగా డి. 40 ప్రధాన కాలువ కింది 11.ఎల్ మైనర్ కాలువ ద్వారా మామిడాల పెద్ద చెరువు నింపే క్రమంలో కాలువ తవ్వకానికి రైతు పురుషోత్తమ రావు అభ్యంతరం తెలుపగా, ఈ విషయమై మంత్రి అధికారులతో నష్టపరిహారం వివరాలన్నింటినీ తెలుసుకున్న అనంతరం మామిడాల పెద్ద చెరువు నుండే నేరుగా పురుషోత్తమ రావు తో మాట్లాడి కెనాల్ తవ్వేందుకు సహకరించాలని, దానివల్ల చెరువు కింద ఉన్న సుమారు 160 నుండి 200 ఎకరాలకు సాగునీరు అందుతుందని కోరగా, అందుకు పురుషోత్తం రావు అంగీకారం తెలిపారు. రైతు అంగీకారం అనంతరం మంత్రి తక్షణమే ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో మాట్లాడుతూ వెంటనే కాలువ తవ్వకం పూర్తిచేసి మామిడాల పెద్ద చెరువును నీటితో నింపాలని, తద్వారా చెరువుకింది ఆయకట్టు భూములన్నింటికీ సాగునీరు ఇవ్వాలని, ఎట్టి




పరిస్థితులలో రైతుల పంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పూర్తిస్థాయిలో కాలువ తవ్వే వరకు తాత్కాలికంగా తవ్వకం ఏర్పాటు చేసుకొని చెరువుకు నీళ్లు వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆర్డీవోను, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మామిడాల తో పాటు, మండలంలోని ఇతర గ్రామాలలో ఆయకట్టు చివరి భూములకు సాగునీరు వస్తుందని అందువలన రైతులేవరు ఆందోళన చెందవద్దని ఆయన కోరారు. చివరి వరకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి రైతులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా మామిడాల పెద్ద చెరువు సమీపంలోనే వడ్డెర కులానికి చెందిన ముత్తం రాజేశ్వరి ఇల్లు లేక గుడిసెలో నివసిస్తుండడాన్ని చూసిన మంత్రి తక్షణమే వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలనిఎం పి డి ఓ ను ఆదేశించారు. అంతేకాక అప్పటివరకు తాత్కాలికంగా నివసించేందుకు 50 వేల రూపాయలు తో ఉండేందుకు షెడ్ లాంటిది ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఆర్ అండ్ డిప్యూటీ ఇంజనీర్ గణేష్,జిల్లా స్థాయి అధికారులు, మండల అధికారులు, ఉన్నారు.

## ఈజీఎస్ నిధులు 35 లక్షల మంజూరు...

### సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన...
### ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల మార్చి 16 (వుదయం ప్రతినిధి) జగిత్యాల మోతే గ్రామ గోవింద్ పల్లి లో ఈజీఎస్ నిదులు 35 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అంతకుముందు శ్రీశివాంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృద్ధికి ప్రజలందరి సహకారం అవసరమన్నారు ప్రజలు లెఔట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని కోరారు పట్టణంలో 14 జోన్ల 121 సర్వే నంబర్ మార్పుతో చట్టబద్ద అనుమతులు వస్తున్నాయని గోవింద్ పల్లి వాగుపై 4.5 కోట్ల తో వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరుకు ప్రపోజల్ పంపడం జరిగిందని 2 కోట్లతో మోతే చెరువు పునరుద్ధరణ నిధులు మంజూరు అయ్యాయన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్ గిరి నాగభూషణం గోలి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ లు స్వప్న రాజేశ్వర్ రెడ్డి జుంభర్తీ శంకర్ మాజీ కౌన్సిలర్ కొలగాణి ప్రేమలత సత్యం ఎంపీడీవో వాసవి గట్టు సతీష్ కస్తూరి శ్రీనివాస్ గుడాల రాజేష్ దయాళ్ శంకర్ మల్లారెడ్డి ఎల్ జి రమేష్ బెజ్జంకీ లక్ష్మణ్ వీరబత్తిని శ్రీనివాస్ ప్రభాత్ శరత్ రావు భిక్షపతి ప్రవీణ్ రావు ఏఈ అజయ్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వయోవృద్ధుల చట్టంపై అవగాహన సదస్సు...

### సీనియర్ సిటీజన్స్ కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం జన్మదిన వేడుకలు...



కోరుట్ల మార్చి 16 (వుదయం ప్రతినిధి) తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ల కోరుట్ల డివిజన్ శాఖల ఆధ్వర్యంలో వయోవృద్ధుల రక్షణ పోషణ సంక్షేమ చట్టంపై వయోధికులకు వారి కొడుకులకు కోడళ్లకు వివిధ సంఘాల ప్రతినిధులకు రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అవగాహన కల్పించారు శనివారం కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డులో గల శివసాయి ఫంక్షన్ హాలులో శనివారం రాత్రి వరకు జరిగిన ఈ సదస్సులో కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజన్స్ పెన్షనర్స్ సంఘాల అధ్యక్షులు పబ్బా శివానందం 77వ జన్మదిన వేడుకలు నిర్వహించారు

ఈ జన్మదిన వేడుకల్లో సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ ప్రధాన సలహాదారుగా ఎన్నుకున్న గుంటుక సాంబమూర్తి వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిలుక గంగారాం అసోసియేట్ అధ్యక్షులుగా డి రాజేశ్వర్ లచే హరి ఆశోక్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు వారిని జిల్లా డివిజన్ కార్యవర్గాల ప్రతినిధులు సన్మానించారు అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ వివిధ సంఘాల ప్రతినిధులకు వయోవృద్ధుల చట్టం పై అవగాహన కల్పించారు వయోధికులకు అండగా ఉంటూ ఆర్డీవో కు ఫిర్యాదులు అందజేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సీనియర్ సిటీజన్స్ కోరుట్ల డివిజన్ ప్రతినిధులను అభినందించారు ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ జిల్లా నాయకులు పిసి హన్మంత్ రెడ్డి కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం అసోసియేట్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాబితలి కోశాధికారి ఎన్ లక్ష్మీ నారాయణ సంయుక్త కార్యదర్శి టి రాజయ్య చిన్న మల్కయ్య కల్లూరు మాజీ సర్పంచ్ వనతడుపుల ఆంజయ్య కొరుట్ల మేడిపల్లి కథలాపూర్ మండల సీనియర్ సిటీజన్స్ పెన్షనర్స్ బీసీ జేఏసీ ప్రతినిధులు పాల్గొన్నారు

## ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరడమే ధ్యానం...



కోరుట్ల మార్చి 16 (వుదయం ప్రతినిధి) మనం ఉన్న స్థితి నుండి మానసికంగా ఉన్నత స్థితికి చేరుకోవడమే ధ్యానం అని హార్ట్ ఫుల్ నెస్ రామచంద్ర మిషన్ యోగ ట్రైనర్ హరికృష్ణ పేర్కొన్నారు హార్ట్ ఫుల్ నెస్ సంస్థ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ వాసవి కళ్యాణ భవనంలో 3 రోజుల ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జరిగిన యోగ కార్యక్రమం ఆకట్టుకుంది మొదట నిర్వాహకులు మంచాల కృష్ణ మాట్లాడుతూ హార్ట్ ఫుల్నెస్ సంస్థ లక్ష్యాలను పరిచయం చేశారు ధ్యాన శిక్షకులు హరికృష్ణ మాట్లాడుతూ ధ్యానం చేయడం వల్ల ఆధ్యాత్మికతతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు మన ప్రస్తుత స్థితి నుంచి ఉన్నత స్థితికి చేరుకోవడానికి ప్రశాంతంగా ఆరోగ్యంగా ఉండడానికి ధ్యానం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మోటూరి రాజు నిర్వాహకులు కేఎల్ఎన్ కృష్ణ పడిగెల శ్రీనివాస్ మంచాల జగన్ బట్టు హరికృష్ణ మంచాల రాజలింగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## జగదీష్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి.

**కేటీఆర్,జగదీష్ రెడ్డిలు బహుజన వ్యతిరేకులు.**
**బహుజనుడు అత్యున్నత స్పీకర్ స్థానంలో ఉండడాన్ని కెసిఆర్ అండ్ బి.ఆర్.ఎస్ కంపెనీ ఓర్వలేక పోతుంది.**
**టేకుమట్లమండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్.**




భూపాలపల్లి మార్చి 16 (ప్రుదయం ప్రతినిధి): గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ ని ఏకవచనంతో సభ నీ సొంతం కాదు అంటూ మాట్లాడి గౌరవ స్పీకర్ స్థానాన్ని అగౌరపరిచిన సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి శాసన సభ సభ్యత్వాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ టేకుమట్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రులు కేటీఆర్.జగదీష్ రెడ్డి ల దిష్టి బొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ..... బహుజనుడు స్పీకర్ స్థానంలో ఉండడాన్ని కేసీఆర్ కంపెనీ ఓర్వలేక పోతున్నారని స్పీకర్ స్థానాన్ని అగౌరపరిచిన జగదీష్ రెడ్డి మాట్లాడిన మాటలే నిదర్శనం గౌరవ ప్రధానమైన స్థానం స్పీకర్ స్థానం అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగంపు స్థానమని ఆ స్థానాన్ని అగౌరపరిచిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.మొదటి నుంచి కెసిఆర్ పార్టీ విధానమే బడుగు బలహీన వర్గాలను అవమాన పరుస్తూనే ఉన్నారని దళిత బహుజనులు అంటే ఇంత అలుసా ఎందుకింత అహంకార అధికారం పోయినా దొరతనపు అహంకారం ఇంకా తగ్గలేదని అన్నారు. బడుగు బలహీన వర్గాలు లేకుండానే మీరు ఎమ్మెల్యేగా గెలిచారా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జగదీష్ రెడ్డికి శాసన సభను స్పీకర్ స్థానానికి గౌరవించాలని తెలియదా అని ప్రశ్నించారు. ఒక దళితుడు స్పీకర్ స్థానాల్లో కూర్చోవడం టిఆర్ఎస్ పార్టీకి ఇష్టం లేదని అన్నారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నాయకుడిగా ఉన్న దళితుడైన బట్టి విక్రమార్కుని కూడా ఇలానే అవమానపరిచారు. ప్రతిపక్ష పాత్ర లేకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను టిడిపి ఎమ్మెల్యేలను టిఆర్ఎస్ లో కలుపుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన గనుడు కేసీఆర్ కాదా అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపట్టి కులగణన చేపడితే కనీసం సర్వేలో కూడా కేసీఆర్ కుటుంబం పాల్గొనలేదు అంటే వీళ్ళకు బీసీల పట్ల దళితులపట్ల ఎంత ప్రేమ ఉందో స్పష్టమవుతుందని అన్నారు. ధృత రాష్ట్రుని కౌగిలిలా కెసిఆర్ కంపెనీ వ్యవహరిస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు 56 శాతం రిజర్వేషన్స్ కల్పించాలని శాసనసభలో తీర్మానం చేస్తే దాన్ని కూడా హేళన చేసే విధంగా మాట్లాడారని ఆయన విమర్శించారు. దళితులు బడుగు బలహీనవర్గాల పట్ల మీ వైఖరిని మార్చుకోక పోతే టిఆర్ఎస్ కేసీఆర్ కుటుంబాన్ని తెలంగాణ సమాజం బహిష్కరించడానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్. యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్.బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం. బొల్లికొండ రాజయ్య మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య.కనుమరుగుల సదయ్య.మండల ప్రధాన కార్యదర్శులు దాసరపు సదానందం.బండి రవి.ఎడ్ల రమేష్.వివర్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆడెపు సంపత్.ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లద్దునూరి ఐలయ్య.యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొల్లూరి అనిల్.మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కుమ్మరి రమాదేవి. అధ్యక్షులు పేరుమాండ్ల క్రాంతి.గొల్లపల్లి వెంకటేశ్వర్లు.గజ్జి రమేష్.అల్లం ఓదెలు మండల నాయకులు పోతే దాసరి గణేశం.వంగ కుమార స్వామి.కూర వెంకట రామ రెడ్డి.వంగ నరేష్.ఎలబోయిన రాజేందర్.సోరుపాక సదానందం.కోరే చందు.నల్లబెల్లి వెంకయ్య.దానరి కుమార స్వామి.కురె ప్రభాకర్.దుర్గయ్య.మండల యువజన కాంగ్రెస్ నాయకులు నాగుల నరేందర్.జరుపుల అజయ్. బొండ్ల మహేష్.జంగిటి రాజు.భాషవేన రాజేందర్.కొడగాని అనిల్.పెనరు విష్ణు.కూర అజయ్ సింహా రెడ్డి.సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ చిలక రవి తదితరులు పాల్గొన్నారు.

## లివాల్మీకి,బోయ లను ఎస్టీ లలో కలపడం చట్ట విరుద్ధం - "తుడుం దెబ్బ"



కొత్తగూడ మార్చి 16(ప్రుదయం ప్రతినిధి ): ఇటీవల పార్లమెంట్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ తెలంగాణ రాష్ట్రం లో ఉన్న వాల్మీకి,బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పార్లమెంట్ సమావేశం లో వాదించడం తో ఆదివాసీలు తీవ్ర ఆగ్రహానికి లోనవుతున్నారని "ఆదివాసీ హక్కుల పోరాట సమితి-తుడుం దెబ్బ" కొత్తగూడ మండల అధ్యక్షుడు పూనెం సందీప్ కుమార్ మండి పడ్డారు.గతం లో ఎస్టీ జాబితాలో కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని కులాలను ఎస్టీ జాబితాలో అక్రమంగా చేర్చి ఆదివాసీలను అన్యాయం చేస్తుందని.గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లప్ప కమిషన్ పేరుతో ఇతర కులాలను ఎస్టీ జాబితాలో కలపాలని ప్రయత్నం చేసిందని అ ప్రయత్నాన్ని ఆదివాసీలు తిప్పి కొట్టారని ఇప్పుడు బీజేపీ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ తన రాజకీయ లబ్ధి కోసం వాల్మీకి, బోయ కులాలను ఎస్టీ ల్లో కలపాలని ప్రకటన చేయడం విడ్డూరంగా ఉందని.ఇటువంటి ఆలోచనలు మానుకోవాలని రాజకీయ నాయకులు తమ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఆదివాసీలను ఆగం చేస్తే భవిష్యత్తు లో ఆదివాసీలు తిరుగుబాటు చేయక తప్పదని హెచ్చరించారు. ఆదివాసీ లను కేవలం ఓటు హక్కు కొరకు మాత్రమే వాడుకుంటూ వారి హక్కులను , చట్టలను రిజర్వేషన్లు పై అన్ని రాజకీయ పార్టీలు మాట్లాడాలని అన్నారు.ఆదివాసీలను మోసం చేస్తే సహించేది లేదని ఆదివాసులు మొత్తం ఏజెన్సీ లో రాజకీయ పార్టీలను బహిష్కరించే రోజులు తప్పక వస్తాయని అన్నారు.

## అన్నపురెడ్డిపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె



అన్నపురెడ్డిపల్లి మార్చి 16 :(ప్రుదయం ప్రతినిధి): అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని తొట్టిపంపు, పెంట్లం, రంగాపురం, గ్రామాలలో ఎస్ సీ సబ్ ప్లాన్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన సీసీ రోడ్ల పనులకు శంఖుస్థాపనలు చేసి నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.రంగాపురం గ్రామానికి రోడ్డు వేయించిన తరువాతే గ్రామాన్ని సందర్శిస్తానని చెప్పి, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నానని ఈ సందర్భంగా జారె ఆదినారాయణ అన్నారు. అనంతరం పెంట్లం గ్రామంలో బీరప్ప దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయకమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం పలు గ్రామాలలో జరుగుతున్న వివాహ వేడుకలలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు... ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

## టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోఏడోవ రోజుకు చేరిన నిరాహార దీక్ష .



భూపాలపల్లి మార్చి 16 (ప్రుదయం ప్రతినిధి)మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ మరియు ఎంఎస్పి జిల్లా నాయకులు కన్నూరి సారయ్య మాదిగ అధ్యక్షతన నిరసన దీక్షలు 7 వ రోజుకు చేరుకున్నాయి నిరసన దీక్షలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెస్ పి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రాంచందర్. మాదిగ ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా నాయకులు రేణుకుంట్ల సంపత్ మాదిగ హాజరై మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ ఎస్సీల ఏబిసిడి వర్గీకరణకై పోరాటలు చేస్తున్న సందర్భంగా ఎట్టకేలకు గౌరవ సుప్రీంకోర్టు ఆయా రాష్ట్రాలను ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పునివ్వడం జరిగింది అట్టి తీర్పును అనుసరించి గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా ఈ దేశంలో తెలంగాణ ముందు వరుసలో ఏబిసిడి వర్గీకరణ మేమే చేస్తామని నీతి మాటలు మాట్లాడిన రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి గురై మాదిగలకు అన్యాయం చేస్తున్నారు ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నైనా ఏబిసిడి వర్గీకరణ 11% చేయకపోతే రానున్న రోజుల్లో రాజకీయంగా కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని వారు తెలిపారు అదేవిధంగా మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని వారు అన్నారు అదేవిధంగా ఎస్సీ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత కల్పించి గ్రూపు వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ వెల్ఫేర్ మరియు అన్ని రకాల పోటీ పరీక్షల ఫలితాలను వాయిదా వేయాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల గౌరవాధ్యక్షులు మచ్చ సారయ్య మాదిగ టౌన్ అధ్యక్షులు మచ్చ సర్వోత్తమ్ మాదిగ నాయకులు పాలకుర్తి రేణిగుంట్ల బాబు మాదిగ అందె కుమారు మాదిగ శాస్త్రాల తిరుపతి మాదిగ దాసరపు సదయ్య మాదిగ సరిగోమ్ముల ప్రభాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభలో స్పీకర్ ను అవమానపరిచిన

**మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి నీ బర్తరఫ్ చేయాలి.**
**పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్.**



పరకాల మార్చి 16 (ప్రుదయం ప్రతినిధి): పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడా శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం శాసనసభలో ఒక్క దళిత స్పీకర్ ను అగౌరవిరిచేలా వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా పరకాల బస్ స్టాండ్ కూడలి లో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది ఏండ్ల పాలనలో మీ నాయకుడు కేసీఆర్ దళిత నాయకుడిని సీఎం చేస్తా అని చెప్పి చేయని చరిత్ర మీ పార్టీ .మీరు చెయ్యని కుల గణన,ఎస్ సి కుల వర్గీకరణ తో దళితులలో రాష్ట్ర ప్రభుత్వం పై పెరుగుతున్న ఆదరణ చూడలేక ఒక్క రాజ్యాంగ పదవిలో ఉన్న సభాపతిని కించపరుస్తూ మీ దొర అహంకారాని వెల్లకక్కుతూ ప్రభుత్వం పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్న మీకు ప్రజలు గత ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్ప రని అయినా మీరు మారలేదని ఇంకా అహంకారాన్ని వీడని మీరు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క దళిత బిడ్డను శాసనసభ కు అధిపతిని చేస్తే..ఓర్వలేక అతని పై అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారని అన్నారు. ఇకనైనా మీరు మరకపోతే మిమ్ములను దళిత సంఘాలు నియోజకవర్గంలో తిరుగనివ్వరని అన్నారు.. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ,కుంకుమేశ్వర ఆలయకమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు,సమన్వయకమిటీ సభ్యులు పంచగిరి జయమ్మ, చిన్నాల గొనాద్,రంజాన్ అలీ,ఏకు రాజు,మార్క రఘుపతి,వనుల రమేష్,వనుల విజయ,ఒంటెరు శ్రవణ్,పోరండ్ల వేణు,గడ్డం శివ,దుబాసి వెంకట స్వామి, బొచ్చు రవి,గొట్టె రమేష్,తో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హరీష్ రావు, జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




మధిర మార్చి 16 (ప్రుదయం ప్రతినిధి): దళిత బిడ్డ తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పైన అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు జగదీశ్వర్ రెడ్డి మరియు హరీష్ రావు అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణలు చెప్పాలి సూరంశెట్టి కిషోర్ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ పిలుపుమేరకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఆదివారం దిష్టిబొమ్మలు దగ్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ అసెంబ్లీలో దళితుడైన స్పీకర్ గడ్డం ప్రసాద్ ని ఎస్సి అనే నెపంతోనే నెపంతో వివక్షతో జగదీశ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ను ఉద్దేశించి మాట్లాడుతూ తనను అవమానపరుస్తూ పార్లమెంటరీ వ్యవస్థను ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ వ్యవస్థను గవర్నర్ వ్యవస్థను అవమానపరుస్తూ అవహేళన చేస్తూ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయినటువంటి గడ్డం ప్రసాద్ ని అవమానపరిచినందుకు దళిత జాతిని అవమానించినందుకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని స్పీకర్ కి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, షేక్ జహంగీర్, యస్సం కోటేశ్వరరావు, ఉస్సేరు రామకృష్ణ, మెండెం వెంకన్న, మండల ఐఎన్టియూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి, సాలెక సురేష్, దూదేకుల జానీ, బాహాటం వనజ, వనపర్తి కళావతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతులను నొక్కి ఉద్యమాన్ని ఆపలేరు....

**ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి.**



పరకాల మార్చి 16 (ప్రుదయం ప్రతినిధి): మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీ ఆధ్వర్యంలో ఏడవ రోజులలో నిరాహార పరకాల పట్టణ డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో దీక్షను ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఈరోజు రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్టేషన్ ఘనపూర్ పరిధిలోని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలనుఅక్రమ అరెస్టు చేసి నిర్బంధించడం దుర్మార్గమైన చర్య అని అక్రమ అరెస్టు నిర్బంధాన్ని ఏకు శంకర్ మాదిగశంకర్ మాదిగఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండించారు.నేటి దీక్ష కార్యక్రమంలో మాదిగరుప్పు కళాకారుల సంఘం మండల నాయకులు మడికొండ ప్రమోద్ మాదిగ బొచ్చు విజయ్ మాదిగ మేకల శివకుమార్ మాదిగ మడికొండ రాజు మాదిగ ఒంటేరు రాజు కోటి మడికొండ భాస్కర్ మాదిగ బొచ్చు విష్ణు మాదిగ బొచ్చు రమేష్ మాదిగ కోయిల రంజిత్ మాదిగ మడికొండ రవి మాదిగ ఎమ్మార్పీఎస్ మాదిగ విద్యార్థి సమైక్య నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత.

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి.**



పరకాల మార్చి 16 (ప్రుదయం ప్రతినిధి): పరకాల పట్టణ కేంద్రంలో ఆదివారం రోజున 16కోటి 43 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆసుపత్రి పరిసర ప్రాంతాలను అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణలో గుంతలు చేసి మట్టి తరలించడాన్ని గమనించి ఆసుపత్రి వైద్యులను అడిగి ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టి తరలించిన కాంట్రాక్టర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యా,వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఆధునిక వసతులతో మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఆరోగ్య బీమా కవరేజీని ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని అన్నారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరవేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని,గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే ఎలాంటి పథకం ప్రజలకు ఉపయోగపడలేదు అన్నారు. వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వీడి అంకితభావంతో పనిచేసి ప్రజలకు సేవా దృక్పథం తో వైద్య సేవలు అందించాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించి,పూర్తి స్థాయి వైద్యులతో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతుందని, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు రూ. 200 కోట్లను ప్రభుత్వం కేటాయించడం సంతోషకరమని సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి ధన్యవాదాలు తెలిపారు.

## పేటను ధర్మ నగరిగా మార్చడమే నా లక్ష్యం డాక్టర్ శాంతానంద స్వామీజీ పురోహిత్



నారాయణపేట టౌన్ మార్చ్ 16(ప్రుదయం ప్రతినిధి) :నారాయణపేటను ధర్మ నగరిగా మార్చడమే నా లక్ష్యమని శక్తిపీఠం వ్యవస్థాపకులు డాక్టర్ శాంతానంద స్వామీజీ అన్నారు. సురభి గోశాల పంచమ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జరిగిన శ్రీకృష్ణుడి విగ్రహ ప్రతిష్టాపన, గోమాత సీమంతం, గోమాత కళ్యాణం, గోమాత డోలారోహణం, సురభి హోమం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను పట్టణవాసులను ఉద్దేశించి డాక్టర్ శాంతానంద పురోహిత్ స్వామీజీ మాట్లాడుతూ శక్తిపీఠంలో జరుగు జగన్మాత పూజా కార్యక్రమాల ఆశీర్వచనాలతో నారాయణపేట దినదిన అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కరోనా సమయంలో ప్రతి చోట కరోనా కేసులు పెరిగినాయని పేటలో మాత్రం అమ్మవారి ఆశీర్వాదం ఉండడంతో కరోనా సంఖ్య పెరగ లేదని ఆయన గుర్తు చేశారు. ఇందుకు కారణం శక్తిపీఠంలో జరుగుతున్న యజ్ఞ కార్యక్రమాలు అని ఆయన అన్నారు. యజ్ఞంతో దేవుడి ప్రత్యక్షం అవుతారని ఇందుకు శక్తి పీఠంలో యజ్ఞ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఈ యజ్ఞం వల్లనే నారాయణపేటలో కరోనా కేసులు తక్కువగా నమోదు అయ్యాయని ఆయన అన్నారు. ఇంతటి భక్తి భావన కలిగిన నారాయణపేట ను ధర్మ నగరిగా మార్చేందుకు తాను ఎంతో కృషి చేస్తున్నానని ఇందుకు గాను ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. నారాయణపేట సమీపంలో గల బైరం కొండ గ్రామంలో 60 ఎకరాల భూమిలో తిరుపతి స్థాయిలో బాలాజీ మందిర్, అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన శ్రీమహావిష్ణువు మందిరాలతో పాటు తదితర మందిరాలను ఏర్పాటు చేసి నారాయణపేట ధర్మ నగరిగా మార్చేందుకు కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు శక్తి పీఠం సురభి గోశాల పంచమ వార్షికోత్సవ కార్యక్రమంలో గోమాత కళ్యాణం,గోమాత సీమంతం, గోమాత డోలారోహణం, సురభి హోమం కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణవాసులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హాజరు అయ్యారు.

## ఎన్ఎంసి లో జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం...



కుత్బుల్లాపూర్, మార్చి 16,(ప్రుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి చౌరస్తాలో టి పి సి సి ఉపాధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హన్మంత్ రెడ్డి పిలుపు మేరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను అవమానించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. అనంతరం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగిందని మళ్లీ ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమ్మెట నారాయణ, కొలను జీవన్ రెడ్డి, రాజిరెడ్డి, నవీన్, నారాయణ రెడ్డి, బికిండ్ షా, గజ్జెల మల్లికార్జున్, సురేందర్ యాదవ్, విష్ణు, శరత్, మహేందర్, వేణుగోపాల్ రెడ్డి, సంతోష్ రెడ్డి, అంజనేయ వర్మ, హర్యానాయక్, మురళి, వెంకటేష్ పటేల్, కమ్మెట జీతయ్య, లక్ష్మణ్, మౌలీశ్వరరావు, ఆదిరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగదీష్ రెడ్డి ఎమ్మెల్యే సభ్యత్వన్ని రద్దు చెయ్యాలి




జయశంకర్ భూపాలపల్లి మార్చి 16(ప్రుదయం ప్రతినిధి): దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ని ఎమ్మెల్యే సభ్యత్వన్ని రద్దు చెయ్యాలి అని మహాదేవపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు ఆదివారం మహాదేవపూర్ మండలకేంద్రంలోని శ్రీపాదరావు విగ్రహం వద్ద ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మొన్న జరిగిన అసంబ్లీ సమావేశం లో బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలపై దేశ రాజ్యాంగం బద్దమైన స్పీకర్ ని అవమాన పరిచినందుకు నిరసనగా నేడు ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి టి ఆర్ ఎస్ పార్టీ ల దిష్టి బొమ్మలు దగ్ధం చేయడం జారింది అన్నారు జగదీష్ రెడ్డి ని అసంబ్లీ నుండి శాశ్వతంగా ఎమ్మెల్యే సభ్యత్వన్ని రద్దు చెయ్యాలి అని డిమాండ్ చేశారు బి ఆర్ ఎస్ కి దళితులంటే చిన్న చూపు అని దళిత వర్గాలంటే ఎందుకు ఇంత కోపం అని అన్నారు,ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని వారు డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, యూత్ అధ్యక్షుడు సరేష్ యాదవ్, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు లేతకరి రాజబాబు, మండల ప్రధాన కార్యదర్శి,తిరుపతి రెడ్డి,టౌన్ అధ్యక్షులు నాయిము,సినియర్ నాయకులు వామన్ రావు, కోట సమ్మయ్య,అశోక్, నాయమొద్దీన్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణలో ఓపెన్ కాస్టులను రద్దు చేయాలి.

**తెలంగాణ ప్రజాఫ్రంట్ మూడవ మహాసభలో రాష్ట్ర కన్వీనర్ రాచమోని నాగభూషణ్.**

భూపాలపలి మార్చి 16 (వుదయం ప్రతినిధి) ఉత్తర తెలంగాణలో ఉన్న ఓపెన్ కాస్టులను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ రాచమోని నాగభూషణ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతాల రాజన్న భవన్ లో తెలంగాణ ప్రజాప్రజా ఫ్రంట్ మూడవ మహాసభలను జిల్లా కో కన్వీనర్ దుబాసి పార్వతక్క అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం జరిగిన,ప్రజాస్వామిక తెలంగాణ రాలేదన్నారు.మొన్న కేసీఆర్ దొరల పాలన వస్తే నేడు రేవంత్ రెడ్డి పాలనలో రెడ్డిలు రాజ్యం ఎలుతున్నారని తెలిపారు.పేదలకు నిధులు,నియామకాలు వచ్చి,ఆకలి రాజ్యం తీరాలంటే ప్రజా స్వామిక తెలంగాణ కోసం వామపక్షాలు కలిసి మరో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి కేంద్రంలో నల్ల,ఉప చట్టాలను తీసుకొచ్చి పేద,అణగారిన,దళిత, గిరిజన ప్రజలను అణచివేసిందన్నారు.తెలంగాణలో వనరుల దోపిడీని అరికట్టి,స్థానిక ప్రజలకు అందేలా చూడాలన్నారు.కార్పొరేట్ విద్య,వైద్యం అరికట్టి,తెలంగాణలో పెదప్రజాలకు విద్య,వైద్యం ఉచితంగా అందించాలని కోరారు.ప్రాజెక్టుల పేరుతో కోట్ల ప్రజాధనం దుర్వినియోగమైంది వాటిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ రమాదేవి, రాష్ట్ర కో కన్వీనర్ మొంతిని సంజీవ్ రావు,పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మదన కుమారస్వామి, ఎస్.ఎస్.ఏప్ రాష్ట్ర అధ్యక్షుడు చారువాక, యువైఏప్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్,టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా కోశాధికారి




చింతల కుమార్ యాదవ్,సింగరేగి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర్ల గట్టయ్య, ఆర్ఎంపీ,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ముడుతనపల్లి ప్రభాకర్, విప్లవ రచయితుల సంఘము కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బాలసాని రాజయ్య, సిపిఐ ఎంఎల్ రెబరెబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్,తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు రత్న కిరణ్,సిపియుఎస్ ఐ జిల్లా కార్యదర్శి వావిలాల లక్ష్మన్ తోపాటు ఉద్యమకారులు,మేధావులు,ప్రజలు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ ప్రజా ఫ్రంట్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ కుమార్, ఉపాధ్యక్షురాలుగా కుడిమేత సరస్వతి, ప్రధాన కార్యదర్శిగా దుబాసి పార్వతి, సహాయ కార్యదర్శిగా మిణుగు నగేష్,కోశాధికారిగా రాగం విజయ్ కుమార్, అధికారప్రతినిదిగా ఆకుల లలిత,కార్యవర్గ సభ్యులుగా ఎడ్ల శ్రీనివాస్, డబ్బేద నగేష్,లావణ్య,ముడుతనపల్లి ప్రభాకర్,రాములు,శంకర్ ఎన్నికయ్యారు.

# శ్రీ శ్రీ ష.బ్ర. 108 వీరేశ్వర శివాచార్య హీరేమఠ్ వారి ఆధ్వర్యంలో దనశ్రీ - శ్రీశైల క్షేత్ర మహా పాదయాత్ర విజయవంతం



సంగారెడ్డి జిల్లా, మార్చి 16 (వుదయం ప్రతినిధి) :శ్రీ శ్రీ ష.బ్ర. 108 వీరేశ్వర శివాచార్య హీరేమఠ్ దనశ్రీ వారి ఆధ్వర్యంలో ధనశ్రీ నుండి శ్రీశైలం వరకు ప్రతి సంవత్సరం జరుగు శ్రీశైల క్షేత్ర మహా పాదయాత్ర కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ సంవత్సరం 30వ పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొని శ్రీశైలం వరకు నిర్మలమైన నల్లమల అటవీ ప్రాంతం గుండా శ్రీశైల మహాక్షేత్రం వరకు పది రోజుల పాటు మాహా పాదయాత్ర కొనసాగుతుంది. ఈ మాహా పాదయాత్ర ముగింపు సందర్భంగా శ్రీశైల క్షేత్రంలోని సాక్షి గణపతి వద్ద అప్ప గారు పూజ చేసి ఈ సంవత్సరం పాదయాత్రను ముగించారు. ఈ సందర్భంగా అప్ప గారు మాట్లాడుతూ 1995 సంవత్సరంలో పది మందితో ధనశ్రీ నుంచి శ్రీశైలం వరకు మహ పాదయాత్రను ప్రారంభించి,ప్రతి సంవత్సరం కర్ణాటక , తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రముల నుండి కుల మత జాతి లింగ భేదం లేకుండా స్వామి వారి భజన కీర్తనలు చేస్తూ వేల మంది పాల్గొంటారని, ఈ పాదయాత్ర ధనా శ్రీ గ్రామంలో ప్రారంభమై చించోలి, తాండూర్, కొస్గి , అన్వాడ, అచ్చంపేట, దోమలపెంట మీదుగా శ్రీశైలం చేరుకుంటారని, ఈ సంవత్సరం 30 వ మాహా పాదయాత్ర విజయవంతం గా ముగిసిందని తెలియచేశారు. పాదయాత్రలో పాల్గొన్న భక్తులు మాట్లాడుతూ వారికి ఈ పాదయాత్రలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందని, వారు కోరిన కోర్కెలు నెరవేరయని, అప్ప గారు భోజన,వసతి మరియు ఇతర ఏర్పాట్లు చాలా బాగా చేశారని, కొందరు భక్తులు గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ఈ పాదయాత్రలో పాల్గొని స్వామి వారి కృప,ఆశీర్వాదం పొందుతున్నమని తెలియచేశారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి మార్చి 16 (వుదయం ప్రతినిధి):తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల ను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు, రాయపర్తి, పెద్దవంగర మండలాలకు చెందిన 104 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 33,93,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ



వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి, ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బ్లాక్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రపంచ వినియోగదారుల దినోత్సవం వేడుకలు .

**సి ఆర్. ఓ. తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ బొద్దుల నగేష్ కుమార్.**






యాదాద్రి భువనగిరి/యాదగిరిగుట్ట, మార్చి 16 (వుదయం ప్రతినిధి): ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 15 మార్చ్ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ వారు డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారులకు వచ్చే సమస్యలు ఏ విధంగా పరిష్కరించుకోవాలి వాటిని పరిష్కరించే సమయంలో చట్టాలను ఏ విధంగా ఉపయోగించుకోవాలి, తరచూ మోసాలకు పాల్పడే సంస్థలను ఏ విధంగా గుర్తించాలి 2019 కన్స్యూమర్ ఆక్ట్ ద్వారా ఆన్లైన్ మోసాలు ద్వారా జరిగే మోసాలు ఎలా పసిపెట్టాలి ఆన్లైన్ ద్వారా ఏ విధంగా సంప్రదించాలి అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ ప్రెసిడెంట్ రామగిరి హరిబాబు ,జనరల్ సెక్రెటరీ కిరణ్ ,వైస్ ప్రెసిడెంట్ శివ కుమార్ ,సభ్యులు రిక్క భాస్కర్ ,విశాల్ తంగళ్ళపల్లి భాస్కరాచారి, మద్దూరి శ్రీకాంత్, మెరుగు భాస్కర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజారాం, కామర్స్ లెక్చరర్ నాగమణి మరియు కళాశాల లెక్చరర్స్ బృందం విద్యార్థులు పాల్గొన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన అడ్వకేట్ కాలూరి సిద్ధులు కి కళాశాల బృందం, కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ నగేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



మధిర,మార్చి16(వుదయం ప్రతినిధి) :స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు.స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు లింగంపల్లి అప్పారావు, మహంకాళి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు జయంతిని జరుపుకోవడం తెలుగువారికి గర్వకారణమన్నారు. స్వాతంత్ర ఉద్యమం, సామాజిక ఉద్యమంలో స్వచ్ఛందంగా త్రికరణ శుద్ధిగా పనిచేశారు. 1952 అక్టోబర్ 19న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించి 1952 డిసెంబర్ 15న అమరులయ్యారు. పొట్టి శ్రీరాములు సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు జంగా శ్రీనివాస్ రెడ్డి, పల్లబోతు ప్రసాదరావు, చల్లసత్యనారాయణ, పులి నరసింహారావు, దాచేపల్లి రాము, కళ్యాణపు పున్నయ్య, రంగిశెట్టి శ్రీనివాసరావు, గండూరి రాంబాబు, నంబూరు మురళి, తుములూరు రాజా, వట్టే సైదులు,ఆవుల సంతోష్, కష్టాల సతీష్, బజాజ్ సాంబిరెడ్డి, మహిళా స్విమర్స్ సుమ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో గ్రీన్ కానుక -



**వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య**

కొత్తగూడ మార్చి 16(వుదయం ప్రతినిధి):మండలం లోని దుర్గారం జీపి లోని గుండ్రపల్లి(లక్ష్మీపురం ) గ్రామానికి చెందిన దాసి జమున– కీ"శే " కుమారస్వామి దంపతుల ద్వితీయ పుత్రుడు విజయ్ కుమార్– సంగీత ల వివాహ వేడుకకు హాజరై నూతన వధు వరులకు గ్రీన్ కానుకగా మొక్కను బహుకరణ చేసిన వన ప్రేమి. దంపతులు ఈ సందర్భంగా వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య మాట్లాడుతూ రోజు రోజుకు పర్యావరణం కాలుష్యం విషపు కొరల్లో చిక్కుకొంటుందని దీనికి మనం అడ్డుకట్ట వేయకపోతే మానవ మనుగడకు మరియు జీవ రాశి ఉనికికే ప్రమాదం కావున ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన ఆక్సిజన్ అందాలంటే ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలను విరివిగా నాటి వాటిని సంరక్షించాలని అలాగే చెట్లను పెంచు – ఆరోగ్యాన్ని పంచు నినాదం తో ముందుకు వెళ్లాలని వన ప్రేమి డాక్టర్ పులు సం సాంబయ్య పిలుపునిచ్చారు.

# ఘనంగా ఆర్యవైశ్యుల వనభోజనాలు



వెల్దండ మార్చి 16 (వు దయం ప్రతినిధి): మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామ ఆర్య వైశ్యులు ఆదివారం ఘనంగా వనభోజన కార్యక్రమం నిర్వహించారు గుండాల అంబ రామలింగేశ్వర స్వామి ప్రాంగణంలో చెట్ల కింద వంట వార్పు ఏర్పాటు చేసి మనదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి ఆర్యవైశ్యులు మహిళలు సామూహిక భోజనాలు చేశారు అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి అజిలాపూర్ వాసి వాస తిరుపతయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మన మహోత్సవానికి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, మిరియాల రాజయ్య, పూరి రమేష్, పూరి శివ, బికుమాండ్ల శ్రీనివాస్ అజిలాపూర్ గ్రామస్తులు వాసా అరుణ్, ఆలంపల్లి గోవర్ధన్, రవి, జగదీష్, లక్ష్మయ్య, బాల నారాయణ, రమాదేవి, శ్యామలమ్మ, నిర్మలమ్మ, రాజేశ్వరి అలివేలు తో పాటు పలువురు పాల్గొన్నారు

## బుధరావుపేట కాకతీయ ట్రాక్టర్ యూనియన్ ఓనర్ కుమార్తె వివాహానికి హాజరైన యూనియన్ అధ్యక్షుడు ఉపేందర్.



ఖానాపురం మార్చి 16 (వుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన బుధరావుపేట కాకతీయ ట్రాక్టర్ యూనియన్ సభ్యుడు కర్ర చెన్నకేశవరెడ్డిసుకన్య దంపతుల కుమార్తె వివాహానికి బుధరావుపేట కాకతీయ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్ హాజరై నూతన వధూవరులు శృతిరెడ్డి విక్రంరెడ్డి లపై అక్షింతలు వేసి ఆశీర్వదించి ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన దంపతులకు గిఫ్ట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బుధరావుపేట కాకతీయ ట్రాక్టర్ ఓనర్ యూనియన్ ఉపాధ్యక్షులు ఎస్.కె సయ్యద్, ఎస్.కె ఇక్బాల్, కార్యదర్శి గట్ల వీరేష్, ట్రాక్టర్ యూనియన్ ఓనర్స్ తెడ్డు సంపత్, ఎస్కే లాల్ పాషా, గట్ల సుదర్శన్, గిరగాని నరసయ్య , కొండ్ల మధు, వలెపు కుమార్, పసునూరి నరసయ్య, కాసాని వెంకన్న, కొమ్మిడి భగవంతు రెడ్డి, మహాలక్ష్మి వెంకన్న, ఎల్లంశెట్టి ఏకాంతం, కర్ర కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు.

మధిర,మార్చి16(వుదయం ప్రతినిధి): పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆదివారం మధిర అభిరామ్ టవర్స్ లో జయంతి వేడుకలను మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధిర సేవా సమితి సభ్యులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పింపించారు. ఈ సందర్భంగా మధిర సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ అమర జీవి పొట్టి శ్రీరాములు ఆత్మ త్యాగం ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని ఆయన చేసిన త్యాగాల ఫలితంగా భాష ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు ఆమరణ నిరహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన పొట్టి శ్రీరాములు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మదిర సేవాసమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి మువ్వ రామకృష్ణ, కోశాధికారి లింగంపల్లి అప్పారావు, కస్తాల సతీష్ , చల్లా సత్యనారాయణ , బాణాల



శంకరాచారి , ఎస్కే సైదా , బత్తుల శ్రీనివాసరావు , ఎస్.కే ఖాదర్ , నేరెళ్ల శ్రీనివాసరావు , మాధవరపు నాగేశ్వరావు , ఇరుకుళ్ళ లక్ష్మీనరసింహారావు , చెడే రామ కోటేశ్వరరావు , జల్లా రాధాకృష్ణమూర్తి , వేముల నవీన్ కుమార్ , వట్టే సైదులు,దాచేపల్లి రాము , నంబూరు మురళి , పత్తేపురపు సంగయ్య , వనపర్తి కళావతి , బహటం వనిజ తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ చెయ్యాలి నియామకాలు ఆపాలి

**గంగపుత్ర సంఘం కార్యదర్శి గరిగే రమేష్**

జయశంకర్ భూపాలపల్లి మార్చి 16(వుదయం ప్రతినిధి): ఎస్సీ వర్గీకరణ చేయాలని నియమకాలు ఆపాలని మహాదేవపూర్ మండల గంగపుత్ర సంఘం కార్యదర్శి గరిగే రమేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో ఆదివారం గంగపుత్ర సంఘం నాయకులు దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులకు సంఘీభావం తెలుపుతూ



దీక్షకు మద్దతు పలికారు ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం కార్యదర్శి గరిగే రమేష్ మాట్లాడుతూ మాదిగలకు రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేసే వరకు ప్రభుత్వ నియామకాలు ఆపాలని గత 30 సంవత్సరాలుగా చేస్తున్న ఉద్యమానికి ఫలితం దక్కేలా చూడాలని డిమాండ్ చేశారు గత మూడు దశాబ్దాల పోరాటానికి ముగింపు పలికి మాదిగల ఆకాంక్షలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సమన్యాయం చేయాలని వారికి ఏ బి సి డి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు అదేక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ మాదిగలకు వర్గీకరణ చేసిన ఫలితం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని వర్గీకరణ అయ్యేవరకు నియామకాలు ఆపాలని అదే కాకుండా మాదిగలకు రావలసిన 11% రిజర్వేషన్లు మా వాటా మాకు ఇవ్వాలని లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునే వరకు చూడొద్దని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గంగపుత్రుల సంఘం మండల అధ్యక్షులు నాగుల ధర్మయ్య రాష్ట్ర కట్ల మురళి మండల యువసేన అధ్యక్షులు మంథని రవితేజ టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట్ల సదానందం కోటయ్య. బెల్లంపల్లి జాషువా. కొలుగురి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**-జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం**
**-ఎం.మోతీలాల్ నాయక్**

వెల్దండ 16 మార్చి (వు దయం ప్రతినిధి): శాసన సభ మౌలిక సూత్రాలను తుంగలో తొక్కి నియంత భావజాలంతో స్పీకర్ గడ్డం ప్రసాద్ ను అవమానించేలా మాట్లాడిన సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసన సభ సభ్యత్వాన్ని పూర్తిగా రద్దు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.మోతీలాల్ నాయక్ డిమాండ్ చేశారు.ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



టిపిసిసి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సంయుక్త పిలుపు మేరకు హైద్రాబాద్– శ్రీశైలం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజ్యాంగ సూత్రాలతో పనిలేకుండా గడిలా దొర కెసిఅర్ ఆదేశాలతో ఫ్యూడల్ భావజాలంతో పనిచేస్తూ ప్రజాస్వామ్య విలువలను గాలికి వదిలేసి అహంకార ధోరణితో స్పీకర్ కుర్చీనే కాకుండా స్పీకర్ గడ్డం ప్రసాద్ ను అవమానించే రీతిలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటని ఆయన ఆరోపించారు. మనస్సాక్షిగా, ప్రమానాపూర్వకంగా ప్రజాస్వామ్య విలువలను,రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడతానని ప్రమాణస్వీకారం చేసిన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి దానికి విరుద్ధంగా కుల అహంకారంతో దళిత వర్గానికి చెందిన గడ్డం ప్రసాద్ స్పీకర్ ఉండడం జీర్ణించుకోలేని బిఆర్ఎస్ అధి నాయకత్వ(కెసిఅర్)ఆదేశాల మేరకే స్పీకర్ ను అవమానించే పంథాను అసెంబ్లీ వేదికగా ఎంచుకున్నారని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి అడ్డగోలు వాదనలతో లొల్లిని సృష్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమాన్ని,అభివృద్ధిని ప్రజాక్షేత్రంలో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు అధికార ధర్పంలో ఉన్నట్టు పగటి కలల ఊహాల నుండి బయటికి వచ్చి ప్రజా సమస్యల సాధనకై ప్రతిపక్షం పాత్రను సంపూర్ణంగా పోషించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్ర శ్రీను,సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ,యువజన కాంగ్రెస్ నాయకులు కడారి శ్రీనివాస్ యాదవ్,భరత్ గౌడ్, కాడురాం నాయక్,లాల్ నాయక్,రామస్వామి,అరుణ్ నాయక్,జక్కుల మల్లేష్, నర్సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# నాగర్ కర్నూల్ బస్టాండ్ లో శ్రీ సత్యసాయి ఉచిత చలివేంద్రం ఏర్పాటు



నాగర్ కర్నూల్ మార్చి 16 (వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా నేటి నుండి వందరోజులపాటు సత్యసాయి సేవా సమితి నాగర్ కర్నూల్ వారిచే ప్రయాణికులకు ఉదయం 9:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు శుద్ధి చేయబడిన చల్లని త్రాగు ప్రయాణికులకు అందించచే చలివేంద్రాన్ని ఆర్టీసీ డిపో అసిస్టెంట్ డిపో మేనేజర్ బాల సరస్వతి,సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకిం విశ్వప్రసాద్ చలివేంద్రాన్ని ఆదివారం నాడు బస్టాండ్ ఆవరణలో ప్రారంభించారు.కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు నవంబర్ 26 వరకు ప్రత్యేక నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ప్రతినిత్యం వేలాదిగా ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు దాహార్తి తీర్చుటకు ఉచితంగా శుద్ధి చేయబడిన చల్లని త్రాగునీటిని అందించినట్లు ఆయన తెలిపారు. నేటినుండి 100 రోజులపాటు ఈ చలిమేంద్రాన్ని నాగర్ర్ కర్నూల్ పట్టణంలోని 10 జోన్ల సత్యసాయి భక్తులు ఉదయం తొమ్మిది నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రత్యేక సేవలు అందించనున్నట్లు తెలిపారు.నాగర్ కర్నూల్ నుండి ప్రయాణించే ప్రయాణికులు ఈ ప్రాంత వాసులు అధిక సంఖ్యలో వినియోగించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కంట్రోలర్ పి సాయిబాబు,శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ కన్వీనర్ ఎలివే ఈశ్వరయ్య,వివిధ జోన్ల సత్యసాయి భక్తులు సత్యనారాయణ,లింగం, సుప్రజ,సువర్ణ,పద్మ, సునంద, సతీష్ ,బాలకృష్ణ, బాల్ రాజ్,భాస్కర్,రంగారావు, కన్వీనర్లు,భక్తులు, మహిళలు,యువత, సేవాదళ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవాళికి టీకాలే సంపూర్ణ ప్రాణ రక్ష

-ప్రతి గర్భవతి, శిశువు సంపూర్ణ టీకాకరణే మన లక్ష్యం
-100 శాతం సంపూర్ణ టీకా కరణ లక్ష్యాన్ని సాధించాలి
-జిల్లా టీకాకరణ అధికారి
-డాక్టర్ కే.రవి కుమార్ నాయక్



నాగర్ కర్నూల్ మార్చి 16(వుదయం ప్రతినిధి): జాతీయ టీకాకరణ రోజు సందర్భంగా జిల్లా టీకాకరణ అధికారి డాక్టర్ కే .రవికుమార్ నాయక్ ఆదివారం నాడు తెలకపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనఖీ చేశారు. ఆసుపత్రిలో వ్యాక్సిన్ నిల్వలను, రికార్డులను,శీతలీ కరణ మెయింటెనెన్స్ ను ప్రత్యేకంగా పరిశీలించారు. ప్రతి చిన్నారికి 12 ప్రాణాంతక వ్యాధులు క్షయ,హెబటైటిస్.బి, పోలియో,కంఠసర్పి, కోరింత దగ్గు,ధనుర్వాత%శీ%, హిమోఫిలస్ ఇన్ఫ్లుఎంజా టైప్.బి,నిమోనియా,నీళ్ల విరేచనాలు,తట్టు, రుబెల్లా ( జర్మన్ తట్టు),మెదడు వాపు వ్యాధులు రాకుండా నివారించడానికి టీకాకరణ చేస్తున్నామని తెలియజేశారు.టీకాల యొక్క పొటెన్సీ (ప్రభావం) తగ్గకుండా వ్యాక్సిన్ తయారీ నుంచి లబ్ధిదారులకు టీకాలు అందించే వరకు శీతలీకరణను మెయింటైన్ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తాలూకా మరియు జిల్లా ఆసుపత్రులలో ఐ.ఎల్. ఆర్,డీప్ ఫ్రీజర్స్ ,వ్యాక్సిన్ క్యారియర్స్అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. శీతలీకరణ స్థితిని ఈ - విన్ ద్వారా ఆన్లైన్లో పర్యవేక్షణ చేయవచ్చు అని తెలియజేశారు. జిల్లాలో ప్రతి బుధవారం,శనివారము గ్రామాలలో వ్యాధి నిరోధక టికా కార్యక్రమాన్ని మహిళా ఆరోగ్య కార్యకర్తలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సాధారణ జిల్లా ఆస్పత్రిలో ప్రతిరోజు అప్పుడే పుట్టిన నవజాత శిశువులకు బీ.సీ.జీ టీకా వేస్తున్నట్లు తెలిపారు. త్వరలో ఆరు రకాల కేటగిరి చెందిన పెద్దవారికి కూడా అడల్ట్ బి.సి.జి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని,లో ఆడవారికి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా నివారించడానికి హెచ్.పి.వి12-17 సంవత్సరాల ఆడపిల్లలకు టీకా కరణ చేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలియజేశారు.నాగర్ కర్నూల్ లోని జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చింతపట్ల నీరజ్ కుమార్, పర్యవేక్షకుడు పసియుద్దీన్,మగ ఆరోగ్య కార్యకర్త టి.యాదగిరి, రవీందర్ రావు,అనురాధ తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



పెద్దవంగర, మార్చి 16 (వుదయం ప్రతినిధి): ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేద ప్రజలకు వరమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మండల పరిధికి చెందిన 20 మందికి 6.88 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆర్థిక స్తోమత లేక అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రజలకు సకాలంలో సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్వోసీల పత్రాలను అందజేసి మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గంజి విజయ్ పాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ముత్యాల పూర్ణచందర్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, బండారి వెంకన్న, సోమాచారి, ముత్తినేని సోమన్న, కన్నె సంతోష్, రమేష్, సుధాకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేటలో జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



పాపన్నపేట,16 మార్చి(వుదయం ప్రతినిధి): పాపన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం పాపన్నపేట చౌరస్తాలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హాఫీజ్ మాల్ సాబ్ లు మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు పూర్తి అభ్యంతరకరమని, ఒక దళిత స్పీకర్ గా ఉన్న గడ్డం ప్రసాద్ పై జగదీష్ రెడ్డి అహంకార పూరిత మాటలను ఖండిస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీ దళితుల పట్ల చూపిస్తున్న ధోరణి సరికాదన్నారు. దళిత సీఎం అని చెప్పి మోసం చేసిన పార్టీ బిఆర్ఎస్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనను ఓర్వలేకనే బిఆర్ఎస్ లీడర్లు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మరోసారి అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీనే, రెండోసారి రేవంత్ రెడ్డి సీఎం అవుతారని, మైనపల్లి రోహిత్ ఎమ్మెల్యే అవుతారని పేర్కొన్నారు. అనంతరం కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్ గుప్తా మాట్లాడుతూ జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు వెంటనే వెనక్కు తీసుకొని, స్పీకర్ కు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లప్ప, నాయకులు రమేష్ గౌడ్, పట్లోళ్ల నాగరాజు, శ్రీకాంత్ రెడ్డి, నరేందర్ గౌడ్,బాబర్, గౌస్,శ్రీధర్,రఘు, నాని, ముశెట్టి కిష్టయ్య, గూడెం నాని, మురళి, రాజేందర్, నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు విఠల్,నాగరాజు,గోపాల్ రావు, అంజి,దుర్గేష్, సాయిలు,చోటు తదితరులు పాల్గొన్నారు.

## ఉభయ దేవేరులతో వేంకటేశ్వరుని తెప్పోత్సవం,డోలోత్సవం

-బ్రహ్మ పుష్కరిణిలో హంస వాహనంపై వెంకటనాథుడు
-శ్రీ వేంకటేశ్వరుని కన్నులారాగాంచి తరించిన భక్తులు



ధర్మపురి మార్చి16(వుదయం విలేఖరి): ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆది వారం వెంకటేశ్వర స్వామి డోలో త్సవం తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు.ఆలయ కార్యనిర్వ హణాధికారి సంకటాల.శ్రీనివాస్, చైర్మన్ జక్కు.రవీందర్ ఆధ్వర్యం లో ముందుగా ఆలయం నుండి యజ్ఞాచార్యులు కందాలై.పురుషోత్త మాచార్యులు నేతృత్వంలో ముఖ్య అర్చకులు నంబి.శ్రీనివాసాచార్యు లు, ఉప ప్రధాన అర్చకులు నెరేళ్ల.శ్రీనివాసా చార్యులు,వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ,సంతోష్ శర్మ,పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ,అర్చకులు సముద్రాల.వంశీ,నెరేళ్ల.వంశీ, నెరేళ్ల. విజయ్,చక్రపాణి.కిరణ్, ఒద్దిపర్తి. కార్తిక్, తదితరులు పాల్గొనగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పల్లకిసేవ పై ఆశీనులను చేసి ముందుగా బ్రహ్మ పుష్కరిణికి తీసుకొని రాగా భక్తుల గోవింద నామస్మరణ మధ్య స్వామివారి కోసం అందంగా అలంకరించిన హంసవాహనంపై ఆశీనులను చేసి బ్రహ్మ పుష్కరి ణిలో విహరించిన అనంతరం భోగ మండపంలో ఏర్పాటు చేసిన ఉయ్యాలలో స్వామివారిని ఇరువురు దేవేరులతో ఆశీనులను చేసి డోలోత్సవం నిర్వహించగా ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ అడ్లూరి. లక్ష్మణ్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నా రు.అనంతరం భక్తులు స్వామివారిని దర్శించి కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సీఐ రాం నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ఉదయ్ కుమార్ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,ఎఎంసి చైర్మన్ చిలుముల.లావణ్య,సంఘన బట్ల దినేష్,చిలుముల లక్ష్మణ్,వేముల. రాజేష్,ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టు అప్రజాస్వామికం

-బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్



పెద్దవంగర, మార్చి 16 (వుదయం ప్రతినిధి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగాం జిల్లా పర్యటన నేపథ్యంలో బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ యాదవ్ అన్నారు. రేవంత్ రెడ్డి హామీలను నెరవేర్చకుండా జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గానికి రావడాన్ని నిరసిస్తూ అడ్డుకోవడానికి వెళ్తున్న బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో అక్రమ అరెస్టులు, అరాచకాలు మొదలయ్యాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వంపై రోజురోజుకు ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుందన్నారు. ప్రభుత్వ తీరును రాష్ట్ర ప్రజలు అంతా గమనిస్తున్నారని ఇప్పటికైనా అక్రమ అరెస్టులకు ముగింపు పలకాలని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో కట్టోజు భాస్కర్, కోట కుమార్, జాటోత్ శంకర్ తదితరులు ఉన్నారు

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



లక్షెట్టిపేట, మార్చి 16 (వుదయం ప్రతినిధి) : పట్టణంలో ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతిని ఆర్యవైశ్య మహాసభ , మహిళా జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ చౌక్ లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్మాస్ కాంతయ్య, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.....రాష్ట్రం కోసం అమరణ దీక్ష చేపట్టి అమరుడయ్యాడని అన్నారు. ఆయన చూపిన మార్గంలో అహింస పద్ధతిలో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు చెట్ల రమేష్ రాజమౌళి కట్కం రమేష్ తాటికొండ శ్రీనివాస్ కృష్ణమోహన్ మహేందర్ జిల్లా ఆర్యవైశ్య మహిళ సంఘం ప్రధాన కార్యదర్శి నరెందుల సాహితి, రాధిక ,లావణ్య, సంధ్య, అనూష, లత శ్రీ, సరిత , దివ్య, రమాదేవి ,ఆర్ పద్మ, వి పద్మ, దీపిక,టి పద్మ , తదితరులు పాల్గొన్నారు.

1)శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మహిళా సంఘం నాయకులు

2)పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేస్తున్న ఆర్యవైశ్య మహాసభ నాయకులు

## ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట... ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ...

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



కోరుట్ల మార్చి 16 (వుదయం ప్రతినిధి) ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు ఆదివారం కథలపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో కథలపూర్ మండల పరిధిలోని పలువురుకి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన 10 లక్షల 77 వేల రూపాయల విలువ గల 28 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్థానిక నాయకులతో కలసి ప్రభుత్వ విప్ ఆది వేములవాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ లబ్ధిదారులకు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని ఇందులో భాగంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల పెంచడం జరిగిందని తెలిపారు ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందన్నారు ఆరోగ్యపరంగా అత్యవసర చికిత్స నిమిత్తం పలువురి కి ఎల్ఓసి లను అనారోగ్యంతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకల తిరుపతి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తక్షణమే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి: ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి



ఎండపల్లి,మార్చి 16(వుదయం విలేకరి): ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తక్షణమే అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించాలని వెల్గటూర్ ఉమ్మడి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చెన్న కుమారస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేస్తున్న ఉద్యోగాల భర్తీలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే భర్తీ చేయాలని కోరుతూ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో రాజారాం పల్లి లో ఆదివారం రెండవ రోజు రిలే నిరవధిక దీక్షను నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ఇచ్చిన హామీ నీటి మూటగానే మిగిలిందని తక్షణమే వర్గీకరణ హామీని అమలు చేసిన తర్వాతనే ఉద్యోగాల భర్తీ చేపట్టాలని లేదంటే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎనగందుల సంతోష్ గోడిశెలపేట గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జెల మల్లయ్య , ముంజంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు భూమయ్య శనిగరపు మల్లేష్,అరికిళ్ల రాములు, గోడిశాల రాజేష్, ఎనగందుల మహేష్, తాడూరి సాయి, లింగంపల్లి నవీన్, ఎనగందుల అజయ్, ఎనగందుల వినోద్, ఎనగందుల వంశీ సీనియర్ నాయకులు చొప్పదండి నర్సయ్య, దొనకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మెడలో నుంచి బంగారు పుస్తెలతాడు దొంగతనం

లక్షెట్టిపేట, మార్చి 16 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని గోదావరి రోడ్డులో నివాసం ఉండే శ్యామల మెడలో నుంచి మూడు తులాల బంగారు పుస్తెలతాడు ఓ మహిళ దొంగలిచ్చినట్లు ఆదివారం ఎస్సై సతీష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... ఆదివారం శ్యామల తన ఇంట్లో ఒంటరిగా ఉండటం గమనించిన ఓ మహిళ ఆమె మెడలో నుంచి మూడు తులాల బంగారు పుస్తెలతాడు దొంగలించి పారిపోయిందన్నారు. బాధితురాలు కొత్త శ్యామల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## ఆటో ప్రమాద బాధితులను పరామర్శించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి.



కరీంనగర్, మార్చి16(వుదయం ప్రతినిధి): సుల్తానాబాద్ నుంచి పెద్దపల్లివైపు విద్యార్థులతో వెళుతున్న ఆటో రోడ్డుపై నిలిపి ఉన్న ఓ లారీని ఢీకొన్న సంఘటనలో సుల్తానాబాద్ అల్ఫోర్స్ విద్యాసంస్థలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు స్వల్పంగా గాయపడగా ఆదివారం కరీంనగర్ పట్టణంలోని అపోలో ఆస్పత్రి మరియు ఆదిత్య హాస్పిటల్లో చికిత్స పొందుతున్నా కిషోర్, ఆదిత్య లను.. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వి నరేందర్ రెడ్డి పరామర్శించారు. ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడి వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు..

## ఇద్దరమ్మ ఇండ్లను పంపిణీ చేయాలి డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్



నాగర్ కర్నూల్ మార్చి 16(వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావస్తున్న ఇప్పటికి ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గారెంటీల అమలుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని దీపావళికి ఇందిరమ్మ ఇండ్ల కానుక అని గొప్పగా చెప్పుకున్న ప్రభుత్వం నేటికీ దాని ప్రస్తావనే లేదని దళిత హక్కుల పోరాట సమితి ( డి హెచ్ పి ఎస్) జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ విమర్శించారు. ఆదివారం నాడు నాగర్ కర్నూలు జిల్లా కేంద్రం బస్సు డిపో దగ్గర గత ప్రభుత్వం డబల్ బెడ్ రూముల పంపిణీ అని ఎంతో ఆర్భాటంగా ప్రచారం చేసి అక్కడ నిర్మాణం అసంపూర్తిగా వదిలేసిన ఇండ్లను డిహెచ్పిఎస్ జిల్లా నాయకుల ప్రతినిధి బృందం సందర్శించి ఇళ్లను పరిశీలించడం జరిగింది. 192 డబల్ బెడ్రూంలు నిర్మించి అసంపూర్తిగా నిర్మాణాన్ని గత ప్రభుత్వం గాలికి వదిలేసింది అని అన్నారు. అలాగే పెద్ద ముద్దునూరు, వనపట్ల గ్రామాలలో డబల్ బెడ్ రూమ్లు నిర్మించి అసంపూర్తిగా నిర్మాణం పూర్తి చేయకుండా వదిలేసిన పరిస్థితి ఉన్నది. ఈ ప్రభుత్వం అయినా ప్రజా పాలన ప్రభుత్వం అని మాటలకే పరిమితం కాకుండా చేతల్లో దళితులకు పేదలకు ఈ నిర్మాణాన్ని పూర్తిగా చేపట్టి అన్ని వసతులు కల్పించి పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలని ఎన్నికల ముందు హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను ఆర్టీసీ బస్సు ఎక్కియడం తప్ప ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదన్నారు. రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు అని గొప్పలు చెప్పిన ప్రభుత్వం లక్షలాది మంది రైతులను మోసం చేసిందన్నారు. ఒక లక్షన్నర, ఒక లక్ష 80000, రెండు లక్షల రైతులు రుణాలు మాఫీ కాక తీవ్ర ఆందోళనలో ఉన్న ఈ ప్రభుత్వం మాపి చేసిందని చెప్పుకోవడం విడ్డూరం అన్నారు. దీపావళికి ఇందిరమ్మ ఇండ్ల కానుక అని ఉగాది పండుగ వచ్చినా నేటికి దాని ఊసే లేదన్నారు. నిష్పక్షపాతంగా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆయన చెప్పారు. వీటిలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన దళితులందరికీ పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. చేవెళ్లలో దళిత డెకరేషన్ ప్రకటించిన ఈ ప్రభుత్వం ఆ డిక్లరేషన్ లో అంబేద్కర్ అభయాసం పేరున 12 లక్షలు ఇచ్చి దళితులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి దానికి సంబంధించి మార్గదర్శకాలు రూపొందించలేదని విమర్శించారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, వాహనాల రుణాలు ఏవి గత 16 ఏళ్లుగా అమలుకు నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కూడా దారి మళ్లిస్తున్నారు. దళితుల అభివృద్ధి కోసం వారి వాడల అభివృద్ధి కోసం ఖర్చు చేయకుండా నిధులను పక్కదారి మళ్లిస్తున్నారు. రేపు 19వ తేదీన ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్లో దళితుల జనాభా నిష్పత్తి ప్రకారం 30 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని కేటాయించిన డబ్బులను తప్పకుండా ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మాటలతో కాలం గడపకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను తక్షణం నిర్మించి ఇవ్వాలని, అలాగే స్థలాలు ఉన్నవారికి ఆరు లక్షలు ఇల్లు నిర్మించుకోవడానికి ఇవ్వాలని, అసంపూర్తిగా వదిలేసిన పటంలో ఇల్లు లేని వారి సంఖ్య పెరిగిందని కిరాయిలు కట్టలేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని స్థలాలు లేని పరిస్థితి ఉన్నదని కావున నిర్మించిన డబల్ బెడ్ రూమ్లను నిర్మాణాన్ని పూర్తిచేసి అన్ని రకాల సౌకర్యాలు మిషన్ భగీరథ నీరు, అండర్ డ్రైనేజీ, సిసి రోడ్లు అన్ని రకాల సదుపాయాలు కల్పించి తక్షణం పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ బృందంలో డి హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం శివ శంకర్, కొత్త రామస్వామి,చిన్నపాగ శ్రీనివాస్, నాయకులు కొమ్ము భీమయ్య, నరసింహ, లక్ష్మమ్మ, యశోద తదితరులు ఉన్నారు.

## అసెంబ్లీ స్పీకర్ ని అవమానించిన బిఆర్ఎస్ ఎం ఎల్ ఎ ల డిస్టిబొమ్మాలను దగ్ధం



కుకునూర్ పల్లి 16 మార్చి వుదయం విలేకరి):ఈరోజు కుకునూర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ వెళ్లి నిరసన తెలుపుతూ బిఆర్ఎస్ ఎం ఎల్ ఎ జగదీశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే తారక రామారావు గారి దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కుకునూర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో దళిత స్పీకర్ శ్రీ ప్రసాద్ గారిని ఏకవచనంతో సంబోధించడంతోపాటు, అసెంబ్లీని జాగీరు కాదు అనే విధంగా సంబోధించడం అనేది ఒక దళిత వ్యక్తి అసెంబ్లీ స్పీకర్ గా ఉండడాన్ని జీర్ణించుకోలేక స్పీకర్ పట్ల అసభ్యంగా అనుచిత వ్యాఖ్యలు మాట్లాడడం జరిగింది. బిఆర్ఎస్ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న తారక రామారావు గారు కూడా దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం చిన్నచూపు తో మాట్లాడడం అనేక సంఘటనలు చూసాం. బిఆర్ఎస్ పార్టీ గతంలో కూడా దళితుల పట్ల వివక్ష చూపింది. రాజయ్య గారిని ఉపముఖ్యమంత్రిగా పెట్టి వెంటనే అతని పదవిని తొలగించింది. ఈ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి దళితున్నే చేస్తారని మోసం చేసింది, దళితులకు మూడెకరాల భూమి ఇస్తారని మోసం చేశారు, దళిత బంధు పేరుతో దళితుల మధ్య చిచ్చు పెట్టి వాళ్ళ జీవితాలతో నాటకాలు ఆడి మోసం చేశారు. ఇలా చెప్పుకుంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో దళితులను అణువణువునా కించపరిచి అవమానపరిచిన సందర్భాలు అనేకం కోకోల్లాలుగా ఉన్నాయి. కావున దళిత స్పీకర్ అయిన ప్రసాద గారి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి జగదీశ్వర్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి 5 వేల ఆర్థిక సాయం



వెల్దండ మార్చి 16 (వు దయం ప్రతినిధి) మండల కేంద్రంలో గుద్దేటి లక్ష్మమ్మ ఆరోగ్యంతో మృతి చెందింది ఆమె కుటుంబాన్ని భాజపా నాయకులు పరామర్శించి 5000 ఆర్థిక సాయం అందజేశారు బిజెపి మండల ధ్యక్షులు కురిమిద్దె యాదగిరి సింగల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి గుద్దేటి రామస్వామి పెద్దయ్య మాదిగ గెల్వెయ్య కుప్పు తదితరులు ఉన్నారు

# పెద్దాపూర్ మల్లన్న స్వామి జాతర...

**స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల మార్చి 16 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో గల మల్లన్న స్వామి జాతర మహోత్సవం తేదీ 16 3 2025 ఆదివారం అత్యంత వైభవంగా జరగగా ఇట్టి జాతర మహోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం వారు మాట్లాడుతూ ఆ మల్లన్న స్వామి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకల తిరుపతి కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ నాగరాజు భీమావరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నెగూడెం మాజీ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి మల్లన్న స్వామి ఆలయ పాలకవర్గం కాంగ్రెస్ పార్టీ వివిధ హోదా నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు...



కోరుట్ల మార్చి 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శ నగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయ షోడశ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం ఉదయం సుప్రభాత సేవ నిత్యారాధన శాత్తుముత్తై శాంతిపాఠం అగ్ని ప్రతిష్ట యాగశాల ప్రవేశం చతుస్థానార్చన నిత్యహవనం మూలమంత్ర మూర్తి మంత్ర హవనములు సంతానం ప్రాప్తి కొరకు గరుడ సంతాన గోపాల హవనం పంచసూక్త హవనం పూర్ణాహుతి ధ్వజారోహణం సంతానం కొరకై గరుడ ప్రసాదం అందజేయడం జరిగింది అలాగే సాయంత్రం ఆరు గంటలకు సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం యాగశాలలో చతుస్థానార్చన నిత్యహవనము పంచసూక్త హవనము పూర్ణాహుతి బేరి పూజ దేవత ఆహ్వానము బలిహరణం తీర్థ ప్రసాద గోష్టితో కార్యక్రమాలు ముగించారు ఇట్టి కార్యక్రమాలు యజ్ఞచార్యులు శ్రీరామాచార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం అన్నయ్య ఫోటో చేయడం జరిగిందని అలాగే అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వహకులు బురుగు రామస్వామి గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు శ్రీనివాసాచార్యులు శ్రీకాంతాచార్యులు బాలాజీ స్వామి వరుణ్ వాసుదేవా చార్యులు రమణాచార్యులు ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనా చారి శ్రీ పెరంబదూరి శ్రీనివాస్ ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ ఎలిశెట్టి భూమారెడ్డి పుప్పాల ప్రభాకర్ ముత్యాల గంగాధర్ ఉప్పులూరి రాఘవులు పడాల వెంకటేశ్వరరావు బాదం పురుషోత్తం చిలుక గంగాధర్ రేగుల మోహన్ కాలనీవాసులు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# బీసీ కార్పొరేషన్ లోన్ ను సద్వినియోగం చేసుకోవాలి

**బీసీ అజాది రాష్ట్ర అధికార ప్రతినిధి బొంగోని అభిలాష్ గౌడ్.**



శంకరపట్నం మార్చి16(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ బీసీ లకు స్వయం ఉపాధి నిమిత్తం 3 లక్షల వరకు కార్పొరేషన్ లోన్ కొరకు దరఖాస్తులు ఈ నెల 17 నుంచి ఏప్రిల్ 5 వరకు ఆన్లైన్ లో అప్లై చేసుకోవాలని సూచించారు. బీసీ లు స్వయం ప్రాతిపదకగా ఎదగడానికి ఈ పథకం ఎంతో ఉపయోగ పడుతుందని వీటిని నిరుద్యోగ బీసీ యువత సద్వినియోగం చేసుకోవాలని అభిలాష్ గౌడ్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

## చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె...



అన్నపురెడ్డిపల్లి, మార్చి16(వుదయం ప్రతినిధి): రెండు మండలాలలో అయ్యన్నపాలెం గ్రామంలో ఉత్తరపొంటు ఎస్సీ కాలనీ సిసి రోడ్లు కు అన్నపురెడ్డిపల్లి మండలంలో తొట్టి పంపు, పెంట్లం, రంగాపురం పంచాయతీలలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద మంజూరు చేసిన సిసి రోడ్లను ఆదివారం ఎమ్మెల్యే జార ఆదినారాయణ శంకుస్థాపన చేశారు. అనంతరం పెండ్లం గ్రామంలో బీరప్ప దేవాలయాన్ని సందర్శించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, సేవాదళ్ నాయకులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీలక్ష్మి నారాయణ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు...

**స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**




కోరుట్ల మార్చి 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ షోడశ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ ఆహ్వాన మేరకు విచ్చేసి శ్రీఅష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ జువ్వాడి నర్సింహారావు అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీ నారాయణస్వామి కృపా కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని శ్రీఅష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింహారావు శ్రీఅష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వనతడుపుల నర్సయ్య మేడిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వినోద్ కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు భీమావరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నెగూడెం మాజీ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి పుప్పాల ప్రభాకర్ ముత్యాల గంగాధర్ ఉప్పులూటి రాఘవులు వెంకటేశ్వరరావు నాగరాజు రాజు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ ఇంటర్నేషనల్ 320జి జిల్లా రెండవ ఉప గవర్నర్ ఏకగ్రీవ ఎన్నిక...

**ఉప గవర్నర్గ గా ఏకగ్రీవంగా ఎన్నికైన గుంటుక చంద్ర ప్రకాష్**



కోరుట్ల మార్చి 16 (వుదయం ప్రతినిధి) లయన్స్ ఇంటర్నేషనల్ 320జి జిల్లా రెండవ ఉప గవర్నర్గా ఏకగ్రీవంగా ఎన్నికైన లయన్ గుంటుక చంద్ర ప్రకాష్ పిఎంజెఎఫ్ ను లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల తరపున హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేశార ఈ సందర్భంగా లయన్ గుంటుక చంద్ర ప్రకాష్ నాయకత్వం జిల్లాలో లయనిజాన్ని మరింత అభివృద్ధి చేస్తుందని క్లబ్ సభ్యులు ఆకాంక్షించారు ఈ వేడుకలో ప్రముఖ లయన్స్ సభ్యులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కుందారపు మహేందర్ కార్యదర్శి శ్రీగద్దే నరేంద్ర కోశాదికారి కొమ్ముల జగపతి రెడ్డి రీజినల్ చైర్మన్ పోతాని ప్రవీణ్ కుమార్ జెడ్ సి ఆడేపు కమల విపి 1 కొమ్ముల జీవన్ రెడ్డి పి ఆర్ సి ఎస్ డాక్టర్ గంద్ర దిలిప్ రావు అడేపు మధు అల్లాడి ప్రవీణ్ చాప కిషోర్ అలిమిల్ల ఉషాకిరణ్ ఈ జెడ్ సి గుంటుక సురేష్ బాబు మంచాల జగన్ గంద్ర అజయేంధర్ రావు గుంటుక మహేష్ దుబాయ్ శ్రీను పొలస రవీందర్ గజెంగి నాగభూషణ్ మండలోజు రవీందర్ నల్ల గంగాధర్ పడాల నారాయణ గౌడ్ బండి మురళి కొత్త విద్యా సాగర్ గొనె అనిల్ తునికి రాజేష్ గంగుల రాజశేఖర్ లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవధుర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వివాహవేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చల్లా..



పరకాల మార్చి 16 (వుదయం ప్రతినిధి): గీసుకొండ మండలం ధర్మారం గ్రామానికి చెందిన గంగుల భాగ్యలక్ష్మి – సూర్యనారాయణ దంపతుల కుమారుడు డా.రాజ్ కుమార్ – రశ్విత ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.

# ఆత్మీయ సమ్మేళనానికి బయలుదేరిన కథలాపూర్ బిజెపి నేతలు



కోరుట్ల మార్చి 16 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి కథలాపూర్ మండల పార్టీ పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీల జగిత్యాల జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు కోడిపల్లి గోపాల్ రెడ్డి కథలాపూర్ మండలం భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు తరలివెళ్లారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విచ్చేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు కాసోజు ప్రతాప్ భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మాలోత్ రమేష్ నాయక్ కుటుంబాన్ని ఫోన్ లో పరామర్శించి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు



కోరుట్ల మార్చి 16 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా బీమారం మండలం పసునూరు తండాకు చెందిన భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్త మాలోత్ రమేష్ నాయక్ కుమారుడు అనుకోని ప్రమాదానికి గురై మెదడులో రక్తం గడ్డకట్టడంతో తీవ్ర పరిస్థితుల్లో చికిత్స పొందుతూ నిమ్స్ హాస్పిటల్లో మృతి చెందాడు ఈ ఘటన రమేష్ నాయక్ కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచేసింది ఈ విషాదకర సంఘటనపై భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు చల్మెడ లక్ష్మీ నర్సింహ రావు స్పందించారు బాధిత కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు ఎలాంటి సహాయం అవసరమైనా తమ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు వేములవాడ సీనియర్ నాయకులు చల్మెడ లక్ష్మి నర్సింహ రావు సూచన మేరకు ఆదివారం ఉదయం రమేష్ నాయక్ కుటుంబానికి భీమారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు క్యాతం సత్తిరెడ్డి పార్టీ సీనియర్ కార్యకర్తలు అజిత్ రావు నేల్లుట్ల ప్రభాకర్ దిలీప్ రావు సురేందర్ రావు లోలపు రాజి రెడ్డి గాగోజీ చారి ఈరవేణి గంగాధర్ తదితరులు వెళ్లి పరామర్శించారు

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**5000 ఆర్థిక సాయం**

**పిఎసిఎస్ డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్**



వెల్దండ మార్చి 16 (వు దయం) ప్రతినిధి) మండల కేంద్రంలో గుద్దేటి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది మృతి చెందిన లక్ష్మమ్మ కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్ పరామర్శించి 5000 ఆర్థిక సాయం అందజేశారు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు కాంగ్రెస్ నాయకులు పుల్లయ్య, నారాయణ, కిష్టాలు, శ్రీను, శంకరయ్య, మహేష్, సాయిబాబు, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు

# అభివృద్ధి సంక్షేమాన్ని ప్రతిపక్షాలు విస్మరిస్తున్నాయి...

**కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లడమే వారికి పని...**

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**



మెట్ పల్లి మార్చి 16 (వుదయం విలేకరి) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి ప్రజా సంక్షేమాన్ని ప్రతిపక్ష పార్టీలు విస్మరిస్తున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు అన్నారు ఆదివారం స్థానిక పాత్రికేయులకు ఈ సందర్భంగా ఒక పత్రిక ప్రకటనను విడుదల చేశారు దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళా సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు కోటి సంఖ్యలో మహిళలు ఈ ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు రాష్ట్రంలో కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు ఆర్టీసీ బస్సులను పెట్రోల్ బంకులు ఇతర కొన్ని సంస్థలను మహిళా సంఘాలకే అప్పజెప్పిన ఘనత తమ కాంగ్రెస్ ప్రభుత్వానిదని తెలిపారు అంతేకాకుండా విద్యారంగా అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అంశంలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను ఇప్పించడానికి ప్రభుత్వం సిద్ధమైందన్నారు

ఇలా మహిళలు విద్యార్థులు కార్మిక కర్షకులతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష పార్టీ నేతలు అనవసరమైన విమర్శలు చేస్తున్నారన్నారు ఇప్పటికైనా అనవసరపు విమర్శలు మానుకొని ప్రజా సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వంతో సహకరించాలని హితువు పలికారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు నిరుపేదలకు ఒక వారం లాంటిది...

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల మార్చి 16 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 102 లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 28 లక్షల 25 వేల రూపాయల విలువ గల చెక్కులను మోతే రోడ్డు లో గల పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు టీకాలు వేసుకోవడం ద్వారా రోగాలు నివారించవచ్చునని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి 320 పడకల ఆసుపత్రి మంజూరైయిందని త్వరలో పనులు ప్రారంభం కానున్నాయన్నారు జగిత్యాల నియోజకవర్గానికి రాష్ట్రంలోనే అత్యధిక పల్లె దవాఖానా లు మంజూరయ్యాయన్నారు లింగం పెట్ పల్లె దవాఖానను త్వరలో ప్రారంభం చేసుకుందామనీ మెడికల్ కాలేజి ఏర్పాటు తో నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు సిఎం సహాయ నిధి చెక్కుల నిరుపేదలకు ఒక వరం లాంటిదన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్ గిరి నాగభూషణం గోలి శ్రీనివాస్ మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్ రావు నాయకులు నారాయణరెడ్డి మనోహర్ రెడ్డి నారపాక రమేష్ చెరుకు జాన్ గోడిసెల గంగాధర్ సొల్లు సురేందర్ పాక్స్ చైర్మన్ నర్సింహారెడ్డి దుమాల రాజకుమార్ చెట్పల్లి సుధాకర్ ఆయా మండలాల పట్టణ నాయకులు మాజీ కౌన్సిలర్ లు సర్పంచులు ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేత...



కోరుట్ల మార్చి 16 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కుకునూరి గంగా నర్సయ్య కు మహేంద్ర (మేదరి) యూత్ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో మహేంద్ర యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



చెన్నరావుపేట. మార్చి16(వుదయం ప్రతినిధి): చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన దేనబోయిన రమ–రమేష్ యాదవ్ దంపతుల కూతురు ప్రవళిక–రాకేష్ యాదవ్ లా వివాహ వేడుకల్లో ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు చెన్నారావుపేట మండల మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్స్ సిద్దేన రమేష్, తప్పేట రమేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్,గ్రామ పార్టీ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అమీనోద్దిన్, మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కేటీర్, జగదీశ్వర్ రెడ్డి ల దిష్టి బొమ్మలు దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు



న్యూస్ కొండపాక మార్చి 16 (వుదయం ప్రతినిధి): అసెంబ్లీ సమావేశాలలో స్పీకర్ శ్రీ ప్రసాద్ ను అవమానకర రీతిలో ఏకవచనంతో సంభోదించిన బిఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, బిఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ల దిష్టిబొమ్మను వెలికట్ట అడ్డరోడ్డులో ఆదివారం రోజు దహనం చేశారు కొండపాక మండల కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో దళిత స్పీకర్ అయిన శ్రీ ప్రసాద్ ను సభా మర్యాదలను ఉల్లంఘిస్తూ ఏకవచనంతో సంభోధించడంతోపాటు, అసెంబ్లీ నీ జాగీర్ కాదు అంటూ మాట్లాడడం బిఆరెస్ పార్టీ నాయకుల తల బీరుసు తనానికి నిదర్శనం అన్నారు. ఒక దళిత వ్యక్తి అసెంబ్లీ స్పీకర్ గా ఉండడాన్ని జీర్ణించుకోలేక స్పీకర్ పట్ల అసభ్యంగా, అనుచిత వ్యాఖ్యలుచేస్తూ మాట్లాడడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నించారు.గత వారి ప్రభుత్వం లో రాజయ్య ను ఉపముఖ్యమంత్రిగా పదవి ఇచ్చినట్టే ఇచ్చి ఆయనని అవమానిస్తూ పదవిని నుండి తొలగించడం చూస్తుంటే బిఆర్ఎస్ నాయకులకు దళితుల పట్ల ఉన్న గౌరవం ఏంటో అర్థం చేసుకోవచ్చు అన్నారు, తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణకి మొదటి ముఖ్యమంత్రి గా దళతున్నే నియమిస్తానని చెప్పిన కేసీఆర్ మాట మార్చి 10 ఏళ్ల కాలం ప్రజలను పట్టించుకోకుండా ఏకచత్రాధిపత్యం చేసస్తూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడన్నారు, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానాని వాగ్దానం చేసి అధికారం చేపట్టగానే ఇచ్చిన మాటలని మరిచిపోవడమే గాక దళిత బంధు పేరుతో దళితుల మధ్య చిచ్చు పెట్టి వాళ్ళ జీవితాలతో నాటకాలు ఆడి మోసం చేసింది అప్పటి కెసిఆర్ ప్రభుత్వం అన్నారు. ఇలా చెప్పుకుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం లో దళితులను అణువణువునా కించపరిచి అవమానపరిచిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇప్పుడు దళిత స్పీకర్ అయిన ప్రసాద్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి జగదీశ్వర్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండలఅధ్యక్షులు వాసరి లింగారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కోయడ వెంకటేశం, గజవెల్లి సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బట్ట పరశురాములు, పాక్స్ డైరెక్టర్ సురేందర్ రావు, కొండపాక మండల యూత్ ప్రెసిడెంట్ బాబు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మెరుగు ప్రభాస్ ,కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము మల్లికార్జున్ మాదిగ , ఎన్ఎస్ యుఐ మండల్ ప్రెసిడెంట్ త్రినేష్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిరంజీవి యాదవ్ , మాజీ సర్పంచ్ నీలా మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ నరసింహారావు , రమేష్ , గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్ తాళ్లపల్లి అంజయ్య, బందారం మల్లేశం, వెంకట్, కరుణాకర్, కొండపాక రమేష్ ,గంగాధర్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సిద్దులు, రాసుల శ్రీనివాస్, సంజీవ్ , కొమ్ము రాజశేఖర్ , ప్రవీణ్ , నాగరాజు, కిషన్ రావు, నరేష్ , సాగర్, సురేందర్, అంబటి రాజు, నరేష్,మల్లేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి బొమ్మల దహనం...



కోరుట్ల మార్చి 16 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే జగదీశ్వర్ లు దళితులను కించపరుస్తూ సంబోధించడాన్ని నిరసిస్తూ వారి దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సూచనల మేరకు మారత రాష్ట్ర సమితి పార్టీ నేతల వైఖరిని అలాగే దళితుల పట్ల బి ఆర్ ఎస్ పార్టీ అవలంబిస్తున్న పద్ధతులను ఖండిస్తూ కథలాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాయితి నాగరాజ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వ్యగ్యారపు శ్రీహరి మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాధాకృష్ణ కాశవత్రి వంశీ పలువురు నాయకుడు ఆధ్వర్యంలో దిష్టిబొమ్మలను దహనం చేయడం జరిగిందన్నారు గత ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించి నా కూడా బిఆర్ఎస్ నాయకులు నేతలు తాము ఇంకా అధికారంలోనే ఉన్నామన్న భ్రమలో ఉన్నారని ఏమాత్రం అహంకారం తగ్గకుండా బడుగు బలహీన వర్గాలు అలాగే దళితుల పట్ల వారు అవలంబిస్తున్న పద్ధతులు మార్చుకోకపోవడం దురదృష్టకరమని గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారు లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదు దళిత ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారు ఇలా అనేక రకాలుగా దళితులను మోసం చేశారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు సభ ఇలాగే యధాతధంగా జరిగితే తాము గతంలో చేసిన అప్పును అలాగే దానికి వడ్డీని కూడా ప్రజా ప్రభుత్వం చెల్లిస్తూ ప్రజా సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్న విధానాలు ప్రజలకు బహిర్గతం అవుతాయన్న భయంతోనే వారు సభ నుండి ఏదో ఒక కారణంతో వెళ్లిపోయారని కానీ ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు ప్రజల సాధక బాధలు తెలుసుకొని ప్రభుత్వానికి సూచనలు ఇవ్వడంతో పాటు పరిపాలనలో తమ వంతు సహకారాన్ని అందించాలి కానీ దురదృష్టవశాత్తు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా శ్రేయస్సు కంటే కేవలం ఏదో విధంగా ప్రభుత్వంపై బురద జల్లుతూ అధికారాన్ని దక్కించుకోవడమే తమ లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు బిఆర్ఎస్ పార్టీ బడుగు బలహీన వర్గాలను దళితులను చిన్నచూపు చూడడం ఇకనైనా మానేసి సభాపతి గడ్డం ప్రసాద్ ని అమర్యాదగా సంబోధించినటువంటి ఎమ్మెల్యే జగదీశ్వర్ అలాగే ఆ సంబోధాన్ని సమర్థించినటువంటి మాజీ మంత్రి కేటీఆర్ బేషరతుగా సభాపతి గడ్డం ప్రసాద్ కి అలాగే బడుగు బలహీన వర్గాలు దళితులకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల గ్రామ స్థాయి వివిధ పలు హోదాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై మాజీ మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే జగదీశ్వర్ ల దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ నిరసనను తెలిపారు

# కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ ధర్నా





లక్షెట్టిపేట, మార్చి 16 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలుపుతూ, ధర్నా నిర్వహించారు. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.... అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని బేషరతుగా వెంటనే స్పీకర్ కి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణకు దళితుడిని సీఎం చేస్తామని చెప్పి మాట తప్పడమే కాకుండా దళితుల పట్ల అనుచితంగా వ్యవహరించడం సరికాదన్నారు. అసెంబ్లీకి రాకుండా లక్షల జీతం తీసుకున్న అసమర్థ నాయకుడు కేసీఆర్ అని విమర్శించారు. అనంతరం కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆరిఫ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం, మండలాధ్యక్షుడు పింగిలి రమేష్, ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, సయ్యద్ షాహిద్ అలీ, రామ్ దీని వెంకటేష్, నవాబ్ ఖాన్, గుత్తికొండ శ్రీధర్, వెంకట్ స్వామి గౌడ్, రంజిత్ సింగ్, దేవా, చిన్న వెంకటేష్, సురేష్ నాయక్, చిన్నా రమేష్, అమీర్, హాజీ, ఫెరోజ్, నయీం తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం :ఎమ్మెల్యే గండ్రలి



శాయంపేట16 (వుదయం ప్రతినిధి) : మండలం లోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేసారు. శాయంపేట మండలం కేంద్రంలో మరియు కొత్తగట్టు సింగారం, మైలారం, మాందారిపేట, వసంతాపూర్, పెద్దకోడేపాక, పత్తిపాక, నేరేడుపల్లి గ్రామాలలో బి.టి రోడ్లు మరియు %జ.జ% రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనల అనంతరం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ప్రజా పాలనలోనే పల్లెలు, గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, సంక్షేమ ఫలాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అందుతున్నాయని,ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయము తో పనిచేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేని సురక్ష పాలన అందించాలని కోరారు. రేవంతన్న ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసిందని మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా మరియు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు. జ.వీ.=.ఖీ% చెక్కుల అందచేత మండలం లోని వివిధ గ్రామాల్లో 20 మంది లబ్ధిదారులకు సుమారు 5,96,000 విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. పేదల కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, కార్పొరేట్ హాస్పిటల్ లలో చికిత్స చేయించుకోలేని వారికి సిఎంఆర్ఎఫ్ కొండంత అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మాజీ జడ్పిటిసిచల్లా చక్రపాణి, బాసాని చంద్రప్రకాష్, జక్కుల రఘు, సంపత్, మస్కె కుమార్ పల్లె బోయిన రాజుతదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ స్వామీజీకి పేట ఆర్యవైశ్యుల ఘన సన్మానం



నారాయణపేట టౌన్ మార్చ్ 16(వుదయం ప్రతినిధి): నారాయణపేట శక్తిపీఠం వ్యవస్థాపకులు పూజ శ్రీ డాక్టర్ శాంతానంద పురోహిత్ స్వామీజీని నారాయణపేట ఆర్యవైశ్య సంఘం నేతలు ఆదివారం ఘనంగా సన్మానించారు. శక్తిపీఠం సురభి గోశాలలో ఆదివారం జరిగిన శ్రీకృష్ణుడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా స్వామీజీని శాలువా పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. అమెరికా సంస్థ వారు స్వామీజీ చేసిన సేవలను గుర్తించి డాక్టరేట్ అవార్డు ఇవ్వడం నారాయణపేటకె గర్వకారణం అని వారు ఈ సందర్భంగా కొనియాడారు. స్వామి శాంతనంద స్వామీజీ కి డాక్టరేట్ అవార్డుతో పాటు మరిన్ని అవార్డులు రావాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట ఆర్యవైశ్య సంఘం నేతలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిమితికి మించి ప్రయాణం పెరుగుతున్న ప్రమాదాలు.



నడికూడ, మార్చి 16(వుదయం ప్రతినిధి): ప్రమాదమని తెలిసినా ట్రాలీఆటోలో పరిమితికి మించి ప్రయాణిస్తున్నారు. దీంతో వరుసగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వ్యవసాయ పనులలో కూలీల కొరత ప్రతీ గ్రామంలో ఉంది. దీంతో భూయజమానులు కూలీలను చుట్టుపక్కల గ్రామాల నుంచి పిలుపించుకుంటున్నారు. ఉపాధి కోసం కూలీలు ఎక్కడ పనులు ఉంటే అక్కడికి గుంపుగా ట్రాలీ ఆటోలలో ప్రయాణాలు చేస్తూ ప్రమాదాలబారిన పడుతున్నారు. ఇటీవల కమలాపూర్, గూడూర్, నడికూడ, శాయంపేట తదితర ప్రాంతాలలో పదుల సంఖ్యలో ట్రాలీ ఆటోల్లో ప్రయాణించి కూలీలు మృతి చెందడంతో పాటు తీవ్రంగా గాయపడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరగుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు.

## సంగీత దర్శకుడు రెహమాన్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్

ప్రముఖ సంగీత దర్శకుడు ఏ.ఆర్.రెహమాన్(58) ఆదివారం డీహైడ్రేషన్ కారణంగా ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చేరారు. ఆయనను చికిత్స అనంతరం కొన్ని గంటల తరువాత డిశ్చార్జ్ చేశారు. 'ఇప్పుడాయన ఇంటికొచ్చారు' అని ఆయన మేనేజర్ సెంథిల్ వేలన్ తెలిపారు. రెహమాన్ సోదరి రిహానా 'ఆయనకు ఏమి కాలేదు. ఆయన డీహైడ్రేషన్, గ్యాస్ట్రిక్ సమస్యలతో అనారోగ్యంగా ఉన్నారు, అంతే.' అని పిటిఐ వీడియోకు తెలిపింది. కాగా ఆయనకు మెడ నొప్పి కూడా ఉందని మేనేజర్ తెలిపాడు.రెహమాన్‌కు దూరంగా ఉంటున్న ఆయన భార్య సైరా కూడా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పైగా ఆమె తనను రెహమాన్ మాజీ భార్య అని పేర్కొనొద్దని, తాము విడాకులు ఇంకా తీసుకోలేదని, విడిపోలేదని ఓ ఆడియో స్టేట్‌మెంట్‌లో తెలిపారు. ఇదిలావుండగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె.స్టాలిన్ తాను హాస్పిటల్ డాక్టర్లతో మాట్లాడానని, రెహమాన్ ఆరోగ్యపరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నానని అన్నారు. రెహమాన్ బాగానే ఉన్నారని, త్వరగా కోలుకుని ఇంటికి వస్తారని ఓ సోషల్ మీడియా పోస్టును కూడా స్టాలిన్ పెట్టారు.

# ఆర్య వైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాముల కు ఘన నివాళి



మార్చి 16 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల కేంద్రంలో పొట్టి శ్రీరాముల జయంతి సందర్భంగా దమ్మపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని అలాంటి మహానీయుడు పేరు తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు తొలగించి రావి నారాయణరెడ్డి పేరు పెట్టడం అనేది దుర్మార్గమైయినా ఆలోచన అని రేవంత్ రెడ్డి అధికారం లో కి రాక ముందు వైశ్య కార్పొరేషన్ అని చెప్పి ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకుండా వైశ్యలను అవమానిస్తున్నారు అని రాష్టం లో ఉన్నటువంటి మన జనాభా లెక్కల నిష్పాతుల ప్రకారం అయితే 14% ఉన్నటువంటి ఆర్యవైశ్యలను వారి యొక్క ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసేల ఉన్నాయి అని వెంటనే పేరు తొలిగించే ఆలోచనను వెనక్కి తీసుకోవాలి అని అన్నారు. అనంతరం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు తొలగించడం అనే అనలోచన నిర్ణయం వలన ఆర్య వైశ్య ల యొక్క మనో భావాలు దెబ్బతీసేల ఉన్నాయి అని ఆంధ్ర రాష్టం కోసం పోరాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దారా ప్రసాద్, వాసవి క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్, ప్రదీప్,వినోద్,పోసి, సాయిరాం, బచ్చు సత్యనారాయణ అఖిల్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**నిరసన వ్యక్తం చేసిన పేట కాంగ్రెస్ పార్టీ నాయకులు**



నారాయణపేట టౌన్ మార్చ్ 16(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అసెంబ్లీలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి జి.జగదీశ్వర్ రెడ్డి చేసిన అణుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ టిపిసిసి,ఎమ్మెల్యే డా. చిట్టెం. పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నారాయణపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శివారెడ్డి పట్టణ అధ్యక్షులు ఎండి సలీంల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి సలీంలు మాట్లాడుతూ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి వెంటనే స్పీకర్ కు క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అధికారం కోల్పోయిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులకు అహంకారం తగ్గలేదన్నారు. దళితులను కించపరిచే విధంగా మాట్లాడుతున్నా టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వారికి మద్దతుగా వత్తాసు పలకడం సిగ్గుచేటన్నారు. దళిత బిడ్డను అత్యున్నతమైన అసెంబ్లీ స్పీకర్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ కూర్చోబెడితే ఓర్వలేని తనంతో స్పీకర్ ను కించపరిచే విధంగా మాట్లాడడం ఇది దొరల అహంకారానికి నిదర్శనం అన్నారు.స్పీకర్ కు వెంటనే జగదీశ్వర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ మాజీ మంత్రిని, బిఆర్ ఎస్ నాయకులను తిరగనియ్యకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల. మధుసూదన్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు మహేష్,సతీష్ గౌడ్, రమేష్,సూర్యకాంత్,ఆర్టీఏ బోర్డు మెంబర్ పోషల్ రాజేష్,మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప మహిముద్ ఖురేషి, యూనుఫ్ తాజ్,వళ్ళ అనిల్,బండగొండ రాంచందర్,రామ్ గోపాల్,ఎరకలి వెంకటయ్య,జలీల్,మజీద్, మసి పవన్, సునీల్,మాజీద్ పాషా,జనార్దన్,తదితరులు పాల్గొన్నారు.

# లికుంచాల చిరంజీవి హీరో ను సన్మానించినలి

**లితెలంగాణ షార్ట్ ఫిలిం అసోసియేషన్ సంఘం అధ్యక్షులు బడి కోళ్ దేవేందర్ రెడ్డి**



కరీంనగర్ మార్చ్ 16(వుదయం ప్రతినిధి): తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్స్. సంఘం. రాష్ట్ర నాయకులు. కలర్ సత్తన్న కుంచాల చిరంజీవి గారిని ఘనంగా సన్మానించారు.. ఈరోజు కరీంనగర్. అంబేద్కర్ స్టేడియంలో. షార్ట్ ఫిలిం నిర్వహిస్తున్న. క్రికెట్ పోటీల సెలక్షన్ కమిటీ జరుగుతున్న సందర్భంగా విచ్చేసిన.. కుంచాల చిరంజీవి గారికి.. ఫిలిం ఆర్టిస్టులు . వేరువేరుగా సన్మానించారు ఈ కార్యక్రమానికి.. పబ్లిక్ సెలబ్రిటీ స్టార్ . తెలంగాణ జివిస్ ఆనంద్. హాజరై. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు. మంచి మెసేజ్ ని అందించే విధంగా. మంచి సినిమాలు తీయాలని.గొప్ప యాక్టర్ గా ఎదిగాలని.. ప్రజల దీవెనలు ఉండాలని. భగవంతుని ఆశీస్సులు ఉండాలని.. ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు ప్రజాసేవలో పాల్గొని. మంచి చిత్రాలను తీయాలని మీడియా ఆశీస్సులు కూడా. ఉండాలని కోరుతూ అప్పుడే ఎదుగుదలకు దోహదం పడుతుందని తెలంగాణ జివిస్ ఆనంద్ అన్నారు కుంచాల చిరంజీవి గారు తీసిన సినిమా మాస్క్ బాప్ తండ్రి కూతురు సన్నివేశాలు.. ప్రజలకు హత్తుకునే విధంగా. ఉన్నాయని.. త్వరలో సినిమా రిలీజ్ కానున్నదని.. అన్నారు. అద్భుతంగా ఫైట్ బ్రహ్మాండంగా తీశారని. పాటలు అద్భుతంగా ప్రజలకు అందించాలని.. అన్నారు. మంచి కళాకారులను తన సినిమాలో పెట్టుకున్నందుకు హీరో కుంచాల చిరంజీవి గారిని పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో. డైరెక్టర్ నీరడి శ్యాం ప్రసాద్.. డాన్సర్ రజాక్ మాస్టర్. యాక్టర్ శ్రీనివాస్. యాక్టర్ రమేష్ కే కుమార. శంకర్ వీరితో పాటు ఫిలిం ఆర్టిస్టులు యువత పాల్గొన్నారు ఈ సందర్భంగా.. హీరో కుంచాల చిరంజీవి మాట్లాడుతూ ఇండస్ట్రీలో. మంచి అనుభవం ఉందని ఆ అనుభవమే.. నన్ను మంచి సినిమాలు తీయాలని నాకు కలిగిందని.. ప్రజలందరూ ఆడియన్స్ ఆశీర్వచనాలు ఉండాలని.. త్వరలో ఈవెంట్ కరీంనగర్ లో పెట్టబోతున్నామని తెలిపారు

# నూతన జాతీయ విద్యావిధానం వ్యతిరేకంగా

**భగత్ సింగ్ స్ఫూర్తి తో ఉద్యమించాలి.**

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి. దామెర కిరణ్**

భూపాలపల్లి మార్చి 16 (వుదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94 వ వర్ధంతి ఉత్సవాల సందర్భంగా ఎస్ఎఫ్ఐఆధ్వర్యంలో భూపాలపల్లి నుండి మహదేవ్ పూర్ వరకు బైక్ ర్యాలీ ప్రారంభించిన ఎస్ఎఫ్ఐరాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ .. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం తన ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ నీ ఆదర్శంగా తీసుకొని ఈ దేశంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పై ఈ దేశానికి పరిపాలిస్తున్న బీజే ప్రభుత్వం తీసుకొస్తున్న పేద విద్యార్థులకు విద్యా ద్రాక్షనుల చేసే నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేసేదాకా భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు చిన్న వయసులోనే ఈ దేశంలో బ్రిటిష్ ప్రభుత్వం పేద ప్రజలను పీడిస్తున్న క్రీడలకు వ్యతిరేకంగా రవి అస్తమించని సామ్రాజ్యమున్న ప్రభుత్వాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ నేటి ఈ దేశ స్వాతంత్ర హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించాలంటే భగత్ సింగ్ నీ ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు 23 సంవత్సరాల వయసులోనే ఈ దేశం కోసం ఉరుకోయ్యల సరసాలను ముద్దాడిన భగత్ సింగ్ త్యాగం ఎన్నడు ఈ దేశ ప్రజలు పదేపదే గుర్తు చేసుకుంటారని వారన్నారు. ఈ దేశంలో సంపూర్ణ స్వాతంత్రం అంటే ప్రతి ఒక్కరికి ఉ

యువతకి ఇల్లు [illegible] బట్టా [illegible] తిండి



అందరికీ నాణ్యమైన ఉచ్చిత విద్య వైద్యం కావాలని ప్రతి ఒక్కరికి ఉపాధి ఉండాలని అలాంటి పూర్ణ స్వాతంత్రం కోసం భగత్ సింగ్ తమ ప్రాణాలు అర్పించడం జరిగిందన్నారు స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటిన నేటికీ ఈ దేశంలో 70 శాతం మంది ప్రజలకు కనీసం ఉంటానికి ఇల్లు లేదన్నారు నేటికీ మన భారత దేశంలో అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందడం లేదన్నారు డబ్బుల్లోనికి ఉన్న విద్య లేనోనికి లేని విద్య అనే విధంగా మన దేశ విద్యా వ్యవస్థ ఉందన్నారు ఇలాంటి వ్యత్యాసం లేని సమాజ స్థాపనకై నేటి విద్యార్థులు యువకులు ఐక్యమత్యంతో పోరాడాలని మన స్వాతంత్ర హక్కులను సాధించుకోవడం కోసం భగత్ సింగ్ స్ఫూర్తి తొ పోరాడాలి ప్రశ్నించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లాలిఅధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ కుమ్మరి రాజు జిల్లా కమిటీ సభ్యులు అర్జున్ సాగర్ నితీష్ వంశీ లక్ష్మణ్ రామ్ తదితరులు పాల్గొన్నారు

బిజినెస్

# వచ్చే ఆర్థిక సంవత్సరం ఐటీలో 1.5 లక్షల ఫ్రెషర్ల నియామకాలు!

ఐటీ రంగంలో మళ్లీ ఉద్యోగావకాశాలు పెరగనున్నాయని, సాఫ్ట్‌వేర్ కంపెనీలు ప్రాంగణ నియామకాల జోరు పెంచే అవకాశాలు కన్పిస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఫ్రెషర్ల నియామకాలు 1.5 లక్షల స్థాయిని దాటవచ్చని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)తో పోలిస్తే దాదాపు రెట్టింపు కావచ్చన్న అంచనాలున్నాయి. ఈ నెలాఖరుతో ముగియనున్న 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఐటీ కంపెనీల ఫ్రెషర్ల హైరింగ్ 85,000-95,000కు పరిమితం కావచ్చని రిక్రూట్‌మెంట్ సేవల సంస్థ టీమ్‌లీజ్ భావిస్తోంది. సవాళ్ల సంద్రంలో ఐటీ: ప్రస్తుతం దేశీయ ఐటీ రంగం పలు సవాళ్లు ఎదుర్కొంటోంది. ఒకవైపు సాంకేతిక పరివర్తనం.. మరోవైపు ప్రధాన ఆదాయ వనరైన ఉత్తర అమెరికా మార్కెట్లో ఐటీ వ్యయాలు తగ్గడం. ఈ రెండు కారణాల వల్ల కంపెనీలు గత ఏడాదిలో ముందు జాగ్రత్త ధోరణితో వ్యవహరించాయి. వ్యయ నియంత్రణ సాకుతో ఉద్యోగాల్లో కోతలు పెట్టాయి. ప్రాంగణ నియామకాలూ పరిమిత స్థాయిలోనే జరిగాయి. ఐటీ రంగంలో ఇప్పుడిప్పుడే హైరింగ్ మళ్లీ పెరుగుతోందని, కంపెనీలు ముఖ్యంగా ఫ్రెషర్లతో పాటు ప్రత్యేక నిపుణుల నియామకాలపై దృష్టిసారించాయని రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలంటున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ పరివర్తన నిపుణులకు డిమాండ్ పెరిగిందని టీమ్‌లీజ్ డిజిటల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నీతి శర్మ తెలిపారు. మళ్లీ మాంద్యం భయాలు: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల వడ్డనతో అంతర్జాతీయంగా వాణిజ్య అనిశ్చితి పెరిగింది. యూఎస్ మళ్లీ మాంద్యంలోకి జారుకోవచ్చన్న ఆందోళనలూ




వ్యక్తమవుతున్నాయి. అమెరికాలో ఆర్థిక మాంద్యం మన ఐటీ రంగానికి ప్రతికూల పరిణామమే. కాస్త మెరుగువుతూ వస్తున్న నియమాకాల సెంటిమెంట్‌ను మళ్లీ దెబ్బతీయవచ్చని కొందరు భావిస్తున్నారు. జెనరేటివ్ ఏఐతో వచ్చిన సాంకేతిక పరివర్తన కారణంగా ఐటీ రంగంలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన వారికి భారీగా డిమాండ్ నెలకొందని ఇండస్ట్రీ వర్గాలంటున్నాయి. ఏఐ, మెషీన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, క్లౌడ్ సెక్యూరిటీ, క్లౌడ్ ఆర్కిటెక్ట్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్ నిపుణులకు ఆకర్షణీయ పారితోషికం ఆఫర్ చేసేందుకు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని రిక్రూటింగ్ ఏజెన్సీలంటున్నాయి. ఫ్రెషర్లు కోడింగ్‌తో పాటు ఆధునిక టెక్నాలజీల్లోనూ ప్రావీణ్యం సాధించగలిగితే భారీ వేతనంతో కూడిన ఉద్యోగం దక్కించుకోవచ్చని వారంటున్నారు.

## బీమా రంగంలోకి పతంజలి

ప్రముఖ కార్పొరేట్, యోగా గురు రామ్‌దేవ్ బాబా తన వ్యా పార సామ్రాజ్యాన్ని మరింత విస్తరించా రు. తాజాగా మాగ్మా జనరల్ ఇన్సూరె న్స్‌లో పతంజలి అయుర్వేద్ మెజారిటీ వాటాను కొనుగోలు చేసింది. దీంతో రామ్‌దేవ్ బాబా బీమా వ్యాపారంలోకి ప్రవేశించినట్లయ్యింది. మగ్మా జనరల్ ఇన్సూరెన్స్ కొనుగోలు తర్వాత ఆ సంస్థలో పతంజలి ప్రధాన ప్రమోటర్‌గా మారనుంది. మాగ్మా జనరల్ ఇన్సూరెన్స్‌లో తమ వాటాను విక్రయించే ప్రధాన విక్రేతలలో సెనోటి ప్రాపర్టీస్, సెలికా డెవలపర్స్, జాగ్వార్ అడ్వైజరీ సర్వీసెస్, కేకి మిస్త్రీ, అతుల్ డిపి ఫ్యామిలీ ట్రస్ట్, షాహి స్టెర్లింగ్ ఎక్స్‌పోర్ట్స్, షాహి స్టెర్లింగ్ ఎక్స్‌పోర్ట్స్ వంటి కంపెనీలు ఉన్నాయి. మాగ్మా జనరల్ ఇన్సూరెన్స్‌లో అధర్ పూనావాలాకు చెందిన సెనోటి ప్రాపర్టీస్ ఏకంగా 74.5 శాతం వాటాను కలిగి ఉంది. అది ఇప్పుడు పతంజలి గ్రూపునకు బదిలీ కానుంది. అయితే ఎంత మొత్తానికి కొనుగోలు ఒప్పందం జరిగిందనే విషయాన్ని ఆయా సంస్థలు వెల్లడించకపోవడం గమనార్హం. నూతన యాజమాన్యం పతంజలి అయుర్వేద్, డిఎస్ గ్రూప్ ఆధ్వర్యంలో ఈ బీమా కంపెనీ మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నానని అదార్ పూనవల్లా పేర్కొన్నారు. తమ సంస్థలో 18,000 మంది ఏజెంట్లు, 2,000 కార్పొరేట్లు, ఫైనాన్సియల్ రంగంలో 80 సంస్థలతో కార్యకలాపాలను కలిగి ఉందన్నారు. గడిచిన ఐదేండ్లలో సగటున 26 శాతం వృద్ధిని సాధించామన్నారు.

## ఎస్‌బిఐ వడ్డీ రేట్లు తగ్గొచ్చు




రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తదుపరి ద్రవ్య పరపతి విధాన సమీక్షల్లో వడ్డీ రేట్లను తగ్గించొచ్చని ఎస్‌బిఐ రీసెర్చ్ ఎకోరాప్ తాజా రిపోర్ట్‌లో అంచనా వేసింది. ఈ ఏడాది ఏప్రిల్, జూన్, అక్టోబర్ నెలల్లో జరిగే విధాన సమీక్షల్లో రెపోరేటును 25 బేసిస్ పాయింట్ల చొప్పున మొత్తం 75 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశాలున్నాయని విశ్లేషించింది. దాదాపు ఐదేళ్ల తర్వాత ఇటీవల ఆర్‌బిఐ నూతన గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన సంజరు మల్హోత్రా ఆర్బీఐ గవర్నర్ ఫిబ్రవరి సమీక్షలో వడ్డీ రేట్లను పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వచ్చే ఏప్రిల్, జూన్ ద్రవ్యసమీక్షల్లోనూ వడ్డీరేట్లు 25 బేసిస్ పాయింట్ల చొప్పున తగ్గవచ్చని, ఆగస్టులో విరామం ఇచ్చి అక్టోబర్ సమీక్షలో మళ్లీ 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని ఎస్‌బిఐ రిసెర్చ్ అంచనా వేసింది.

# మెట్రో నిర్వహణలోకి రైల్ వికాస్ నిగమ్!

ప్రభుత్వ రంగంలోని రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌విఎన్‌ఎల్) మెట్రో నిర్వహణ రంగంలోకి ప్రవేశించడానికి కసరత్తు చేస్తోంది. అంతర్జాతీయ భాగస్వాములతో జట్టు కట్టడం ద్వారా మెట్రో కార్యకలాపాలు, నిర్వహణ వ్యాపారాన్ని చేపట్టాలని యోచిస్తోన్నట్లు ఆర్‌విఎన్‌ఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) ప్రదీప్ గౌర్ తెలిపారు. బెంగుళూరు మెట్రో ఆపరేషన్స్ అండ్ మెయింటనెన్స్ (ఒఅండ్‌ఎం) కాంట్రాక్టులను చేపట్టేందుకు జర్మనీకి చెందిన డ్యుయిష్ బాన్ (డిబి)తో చర్చలు జరుపుతున్నామని గౌర్ ఇటీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. భారత్‌లో మెట్రో ప్రాజెక్టుల కోసం ఒఅండ్‌ఎం చేపట్టేందుకు డిబి తమ కంపెనీని సంప్రదించిందన్నారు. బెంగళూరు మెట్రో కోసం ఈ భాగస్వామ్యాన్ని అంచనా వేస్తున్నామని చెప్పారు. అదే విధంగా చెన్నరు మెట్రో ప్రాజెక్టు కోసం ఒఅండ్‌ఎం హక్కులను



పొందేందుకు ఆసక్తి చూపుతున్నామన్నారు. ఢిల్లీ-మీరట్ ప్రాంతీయ ర్యాపిడ్ రైల్ ప్రాజెక్ట్ కోసం జర్మన్ కంపెనీ ఇప్పటికే 12 సంవత్సరాల ఒఅండ్‌ఎం కాంట్రాక్టును కలిగి ఉందన్నారు. "మేము ఇప్పటికే ఢిల్లీలో నమోభారత్ కారిడార్‌ను నిర్వహిస్తున్నాము. దేశంలో మరిన్ని ఒఅండ్‌ఎం ప్రాజెక్ట్‌లు లేదా భాగస్వామ్యాల కోసం చర్చలు జరుపుతున్నాము. మెట్రో రైలు మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులలో ఆర్‌విఎన్‌ఎల్ పాల్గొంటుంది." అని గౌర్ తెలిపారు. చెన్నరు, ఇండోర్, అహ్మదాబాద్, సూరత్, నాగ్‌పూర్, పుణెలలో మెట్రో ప్రాజెక్టులను చేపట్టనున్నామన్నారు. బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, యుఎఇ, టర్కీ, పెరూ దేశాల్లోనూ తమ కార్యకలాపాలను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తమ మొత్తం రూ.1 లక్ష కోట్ల ఆర్డర్ బుక్‌లో విదేశీ పోర్టుపోలియో వ్యాపారం 5 శాతం వాటాను కలిగి ఉందన్నారు. వీటిని మొత్తం ఆర్డర్‌లో 50 శాతానికి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తాము రైల్వేయేతర ప్రాజెక్ట్‌లలో ట్రాన్స్‌మిషన్ లైన్లు, సోలార్ ప్రాజెక్ట్‌లు, జాతీయ రహదారులను కూడా కలిగి ఉన్నామన్నారు.

# పొట్టి క్రికెట్‌కు సర్వం సిద్ధం

అభిమానులు ఎంతో అతృతతో ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) సీజన్ 2025కి మార్చి 22న తెరలేవనుంది. మే 25న కోల్‌కతాలో జరిగే ఫైనల్‌తో మెగా టోర్నీకి తెరపడుతుంది. ఈసారి కూడా పది జట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య మార్చి 23న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగే మ్యాచ్‌తో టోర్నమెంట్ ప్రారంభమవుతోంది. ఈ సారి అన్ని జట్లు ట్రోఫీపై కన్నేశాయి. కిందటిసారి రన్నరప్‌గా నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి ఎలాగైనా ఛాంపియన్‌గా నిలవాలనే పట్టుదలతో ఉంది. కోల్‌కతా కూడా టైటిల్ నిలబెట్టుకోవాలనే లక్షంతో పోరుకు సిద్ధమైంది. ఇక ఆరంభం నుంచి టోర్నమెంట్‌లో ఆడుతున్నా ఒక్కసారి కూడా ట్రోఫీని సాధించడంలో విఫలమవుతూ వస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ ఈసారి ఆ లోటును తీర్చుకోవాలని భావిస్తున్నాయి. మూడు జట్లు కూడా కొత్త కెప్టెన్ల సారథ్యంలో బరిలోకి దిగుతున్నాయి. ఢిల్లీ అక్షర్ పటేల్‌ను కెప్టెన్‌గా నియమించుకుంది. పంజాబ్ కింగ్స్ శ్రేయస్ అయ్యర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. ఇక బెంగళూరు సారథిగా రజత్ పటిదార్ ఎంపికయ్యారు. కొత్త



కెప్టెన్ల సారథ్యంలో ట్రోఫీని గెలుచుకోవాలని ఈ మూడు జట్లు తహతహలాడుతున్నాయి. ఇక ప్రస్తుత ఛాంపియన్ కోల్‌కతా కూడా కొత్త సారథిని ఎంపిక చేసింది. ఈసారి అజింక్య రహానె కోల్‌కతా టీమ్ కెప్టెన్సీ బాధ్యతలను చేపట్టనున్నాడు. కిందటి సీజన్‌లో సారథిగా ఉన్న శ్రేయస్ అయ్యర్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్ రిటేన్ చేసుకునేందుకు ఆసక్తి చూపించలేదు. దీంతో అతను వేలం పాటలో బరిలోకి దిగిన పంజాబ్‌కు ఎంపికయ్యాడు. పంజాబ్ టీమ్ భారీ మొత్తాన్ని వెచ్చించి శ్రేయస్‌ను సొంతం చేసుకుంది. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్ కూడా భారీ ఆశలతో కనిపిస్తోంది. మెగా వేలం పాటలో రిషబ్ పంత్ భారీ మొత్తాన్ని వెచ్చించి సొంతం చేసుకుంది. అనుకున్నట్టే రిషబ్‌కే సారథ్య బాధ్యతలను అప్పగించింది. అతని కెప్టెన్సీలో లక్నో తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. గుజరాత్ టైటాన్స్ కూడా భారీ ఆశలతో పోరుకు సిద్ధమైంది. ఈసారి కూడా శుభ్‌మన్ గిల్ జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. రషీద్ ఖాన్, గ్లెన్ ఫిలిప్స్, రాహుల్ తెవాటియా, జోస్ బట్లర్ వంటి టి20 స్పెషలిస్టులు జట్టులో ఉన్నారు. మాజీ ఛాంపియన్‌లు ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌లు కూడా మెరుగైన ప్రదర్శన ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. రెండు జట్లలోనూ ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవలేదు. ఈసారి ట్రోఫీని సాధించాలనే పట్టుదలతో రెండు జట్లు కనిపిస్తున్నాయి.

# ముంబై ఇండియన్స్‌కు భారీ షాక్!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ మరో ఎనిమిది రోజుల్లో ప్రారంభం కానుంది. అయితే ఈ టోర్నమెంట్ ఆరంభానికి ముందు ముంబై ఇండియన్స్ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. గాయం కారణంగా జట్టు స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా కొన్ని మ్యాచ్‌లకు దూరం కానున్నట్లు సమాచారం. సిడ్నీలో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన ఐదో టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా వెన్ను భాగంలో గాయమైంది. అప్పటి నుంచి అతను మ్యాచ్‌లకు దూరంగా.. ఎన్‌సిఎలో ఉంటూ గాయం నుంచి కోలుకుంటున్నాడు. ఈ గాయం వల్లనే అతను ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఆడలేదు. అయితే గాయం నుంచి ఇంకా పూర్తిగా కోలుకోకపోవడంతో ముంబై ఇండియాన్స్ ఆడే తొలి మ్యాచ్‌లకు అతను దూరం అవుతాడని సమాచారం. ఏప్రిల్ మొదటి వారంలో బుమ్రా మళ్లీ జట్టుతో జత కట్టే అవకాశం ఉంది. ఆలోపు ముంబై.. చెన్నై సూపర్ కింగ్స్‌తో, గుజరాత్ టైటాన్స్‌తో, కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో మ్యాచ్‌లు ఆడనుంది. ఈ మూడు మ్యాచ్‌లకు బుమ్రా దూరం అయ్యే అవకాశం ఉంది. ఒకవేళ అతను పూర్తిగా కోలుకొని ఏప్రిల్‌లో జట్టులో చేరితే.. ఏప్రిల్ 4వ తేదీన లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగే మ్యాచ్‌లో అతను ఆడతాడు.



స్పోర్ట్స్

## ఢిల్లీ కెప్టెన్‌గా అక్షర్ పటేల్



ఐపీఎల్-2025 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త కెప్టెన్ ఎవరన్న ఉత్కంఠకు తెరపడింది. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ తమ కెప్టెన్‌గా నియమించింది. కాగా ఢిల్లీ క్యాపిటల్స్ తొలుత కేఎల్ రాహుల్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేయాలని భావించింది. కానీ అందుకు రాహుల్ సుముఖత చూపకపోవడంతో అక్షర్‌కు తమ జట్టు పగ్గాలను ఢిల్లీ యాజమాన్యం అప్పగించింది. ఐపీఎల్‌లలో అక్షర్ పటేల్ ఓ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనుండడం ఇదే తొలిసారి. కాగా అక్షర్ 2019 నుంచి ఢిల్లీ జట్టుతో కొనసాగుతున్నాడు. ఐపీఎల్-2025 మెగా వేలానికి ముందు రూ. 16.50 కోట్ల భారీ ధర వెచ్చించి అక్షర్‌ను ఢిల్లీ రిటైన్ చేసుకుంది. ఇక కెప్టెన్‌గా ఎంపికైన అక్షర్ పటేల్‌కు తన సహచర ఆటగాడు కేఎల్ రాహుల్‌కు అభినందనలు తెలిపాడు. "కంగ్రాట్స్ బాపు(అక్షర్ పటేల్). ఈ సరికొత్త ప్రయాణంలో మీకు అంతా మంచి జరగాలని కోరుకుంటున్నాను. నా వంతు సపోర్ట్ మీకు ఎల్లప్పుడూ ఉంటుంది" అని రాహుల్ తన ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చాడు. గాయపడ్డ జస్ప్రీత్ బుమ్రా ఈనెల 22 నుంచి ప్రారంభమయ్యే ఐపిఎల్ తొలి సీజన్ మ్యాచ్‌లకు దూరమయ్యాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధించకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఏప్రిల్ తొలి లేదా రెండో వారంలో ముంబయి జట్టుతో కలిసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఎన్ని మ్యాచ్‌లకు బుమ్రా దూరంగా ఉంటాడో ఇప్పుడే చెప్పలేమని ఆ ఫ్రాంచైజీ తాజాగా ప్రకటించింది. బుమ్రా తొలి వారం ముగిశాక వస్తే.. అప్పటికీ ముంబయి ఐదు మ్యాచ్‌లు ఆడేస్తుంది. ప్లేఆఫ్స్ రేసులో వెనుకబడకుండా ఉండాలంటే వాటిలో మూడు మ్యాచుల్లోనైనా ముంబయి గెలుపొందాల్సి ఉంది. ముంబయి ఇండియన్స్ మార్చి 23న తొలి మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనుంది.

# చక్కని ఆరోగ్యం

## నీలగిరి ఆయిల్లో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో..



నీలగిరి ఆకులతో అనేక ఔషధాలను తయారు చేస్తారు. ముఖ్యంగా జలుబు, తలనొప్పి వంటి వాటికి వాడే మందులు యూకలిప్టస్ ను వాడుతారు. అంతేకాకుండా ఇంకా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం...నీలగిరి ఆకులతో తయారుచేసిన ఆయిల్ తో శరీరానికి మర్దనా చేస్తే శరీరం చల్లబడుతుంది. అంతేకాకుండా శరీరంలో వేడి పెరగకుండా చేస్తుంది.

యూకలిప్టస్ ఆయిల్ తో శరీర మర్దన చేయడం వల్ల శరీరంపై ఉన్న అనేక బ్యాక్టీరియాలను చంపుతుంది. అలాగే శరీరాన్ని తాజాగా ఉంచడమే కాకుండా ఉత్సాహాన్ని కలిగిస్తుంది. నీలగిరి ఆకులు మంచి సువాసన వస్తాయి. చర్మంపై ఏర్పడే పుండ్లను, యోని సంబంధిత దురద సమస్యలను నివారించడానికి బాగా ఉపయోగపడుతుంది. ఒళ్ళు నొప్పులు ఎక్కువ బాధపడుతున్నప్పుడు ఒక బకెట్ వేడినీళ్ళల్లో 2 కప్పుల యూకలిప్టస్ ఆయిల్ వేసి స్నానం చేయడం వల్ల కళ్ళు నొప్పులు తగ్గడమే కాకుండా హాయిగా నిద్ర పడుతుంది.

శరీరంపై ఏర్పడిన మచ్చలను తొలగించడానికి నీలగిరి ఆకుల ఆయిల్ను మచ్చలపై రాయడం వల్ల మచ్చలు తొలగిపోవడమే కాకుండా శరీరం కొత్త నిగారింపును సంతరించుకుంటుంది. పురుషులు సేవ్ చేసుకున్న తర్వాత యూకలిప్టస్ ఆయిల్ ను ముఖంపై రాసుకోవడం వల్ల ముఖం పై పడే గాట్లు పోవడమే కాకుండా, ముఖం అందంగా కనిపిస్తుంది.

శరీరం పొడిబారినట్లు ఉంటే శనగపిండిలో కొంచెం యూకలిప్టస్ ఆయిల్ వేసి శరీరానికి నలుగు పెట్టుకుంటే పొడిబారిన చర్మం మెత్తగా అవుతుంది. మనం పళ్ళు తోముకునే పేస్టు లో కొంచెం యూకలిప్టస్ ఆయిల్ కలిపి పళ్ళు తోముకోవడం వల్ల పళ్లు దృఢంగా అవడమే కాకుండా, చిగుళ్లు నుంచి కారే రక్తం ఆగిపోతుంది. ఇంకా దంతాలు బాగా మెరుస్తాయి. తలలో పేలు ఉన్నవాళ్లు నీలగిరి తైలాన్ని తలకు బాగా మర్ధన చేయాలి. ఇలా చేయడం వల్ల పేల సమస్య తగ్గుతుంది.

## ఆహారాన్ని ఎలా తినడం వల్ల ఉత్తమం..?

ప్రస్తుతం కాలానికి అనుగుణంగా జరుగుతున్న మార్పులతో పాటు అలాగే ఆహారపు అలవాట్లలోనూ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. పూర్వం మన పెద్దవారు అరటి ఆకులలో అన్నం తినే వారు. అలాగే నేల మీద కూర్చుని తినేవారు. కానీ ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా చేతులతో తినడం మానేశారు, స్పూన్లతో తినడం అలవాటుగా చేసుకున్నారు. అలాగే నేలమీద కూర్చోవడం మానేసి డైనింగ్ టేబుల్ లో తినడం అలవాటు చేసుకున్నారు. అయితే ఆహారాన్ని స్పూన్ తో తింటే మంచిదా లేక చేతితో తింటే మంచిదా? అయితే ఈ రెండింటికీ మధ్య వ్యత్యాసం ఏమిటి? ఈ విషయం గురించి తెలుసుకుందాం. ఆహారాన్ని చేయి తాకగాన్నే న నాడుల ద్వారా మెదడు, పొట్టకు సంకేతాలు చేరుతాయి. దీని వల్ల జీర్ణరసాలు, ఎంజైములు విడుదలై జీర్ణక్రియ సక్రమంగా సాగుతుంది. సాధారణంగా ఆహారాన్ని వండేటప్పుడు నూనెతోపాటు ఇతర పదార్థాలను సమపాళ్లలో వేస్తారు. అయితే స్పూన్ లేదా ఫోర్క్తో తినడం వల్ల ప్రతిచర్య జరిగి వాటి రుచి దెబ్బతింటుంది. మన చేతులు, కడుపు, పేగులు కొన్ని మంచి బ్యాక్టీరియాలకు నిలయంగా ఉంటాయి. ఇవి వ్యాధుల నుంచి కాపాడతాయి. చేతులతో తినడం వల్ల శరీరానికి అవసరమయ్యే బ్యాక్టీరియా మన శరీరంలోకి ప్రవేశించగలదు. భోజనం కోసం కూర్చునే ముందు మీరు తప్పకుండా సబ్బు, హ్యాండ్‌వాష్‌తో చేతులు శుభ్రంగా



కడగాలి. స్పూన్‌తో అతిగా, వేగంగా తినడం వల్ల శరీరంలోని రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది. ఇది టైప్ -2 డయాబెటిస్‌కు దారితీస్తుంది. 'క్లినికల్ న్యూట్రిషన్' పత్రికలో ప్రచురించిన ఓ అధ్యయనం ప్రకారం. టైప్ -2 డయాబెటిస్ ఉన్నవారిలో స్పూన్లు లేదా ఫోర్క్‌లతో తినేవారే ఎక్కువగా ఉన్నారని తేలింది. చేతులతో తినడం వల్ల ఆహారం తీసుకొనే ప్రక్రియను నెమ్మదిస్తుందని, టైప్ -2 డయాబెటిస్ రాకుండా నిరోధిస్తుందని ఇప్పటికే నిరూపించబడింది. చేతితో ఆహారం తింటే శరీరానికి ఓ రకమైన వ్యాయామం జరుగుతుంది. వేళ్ల స్పర్శ ఆహారానికి తగిలినప్పుడు చేతిలోని చిన్న చిన్న నరాలు ఉత్తేజితమవుతాయి. పూర్వం ఆహారాన్ని చేతితోనే తీసుకునేవారు. కాబట్టి ఎలాంటి ఆరోగ్య సమస్యలు పూర్వీకులకు లేవని నిపుణులు పేర్కొంటున్నారు. వీలు కుదిరితే ఆకులో ఆహారం వడ్డించుకుని నేలపై కూర్చుని తినాలని సూచిస్తున్నారు.

నేలమీద కూర్చుని తినేటప్పుడు పొట్టలోని కండరాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ ఒత్తిడి వల్ల జీర్ణరసాలు సక్రమంగా విడుదలై ఆహారంలో కలవడంతో జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. నేలపై కూర్చోవడం వల్ల తక్కువ మొత్తంలో ఆహారాన్ని తీసుకోవచ్చు. ఇది పద్ధతి బరువును నియంత్రించేందుకు ఉపయోగపడుతుంది. ప్లేట్లు, చెంచాలతోనే తినాలనిపిస్తే మాత్రం పంచలోహ పాత్రలు ఎంచుకోవాలని, ఇది ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు తెలుపుతున్నారు. చెంచాతో తినడం కంటే చేతులతో తినడం చాలా నెమ్మదిగా జరిగే ప్రక్రియ. అందువల్ల, మీరు ఆహారాన్ని నమలడానికి ఎక్కువ సమయం గడపడపుతారు. చెంచాతో తీసుకొనే ఆహారంతో పోల్చితే చేతితో తినేప్పుడు తక్కువ ఆహారాన్ని తింటారు.

## గ్రీన్ టీ ఇలా చేసుకోని తాగితే షుగర్అధిక బరువు సమస్యలు తగ్గడం ఖాయం...



గ్రీన్ టీ చాలా ఆరోగ్యకరమైనది ఇంకా డయాబెటిస్ ఉన్న రోగులలో ఎటువంటి దుష్ప్రభావాలను కలిగించదు. ఎందుకంటే ఇందులో తక్కువ మొత్తంలో కెఫిన్ ఉంటుంది. మీరు రోజుకు 2-3 సార్లు గ్రీన్ టీ తాగవచ్చు. ఇది మీ బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది మీ జీవక్రియను ప్రేరేపిస్తుంది మరియు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇందులో బరువు తగ్గడానికి సహాయపడే పాలీఫెనాల్స్ ఉంటాయి. మరియు గ్రీన్ టీలో ఇతర టీ కంటే ఎక్కువ కాటెచిన్లు ఉన్నాయి. టీలో థానైన్ ఉంటుంది. శరీరంలో రక్తపోటు స్థాయిని నియంత్రించడంలో సహాయపడే అమైనో ఆమ్లం. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది మరియు మానసిక స్థితిని ఎత్తడానికి సహాయపడుతుంది. గ్రీన్ టీ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఉపవాసం గ్లూకోజ్ స్థాయిలు మరియు ఉపవాసం ఇన్సులిన్ స్థాయిలు తగ్గుతాయి. అవి డయాబెటిక్ ఆరోగ్యాన్ని కొలవడానికి ఉపయోగించే రెండు ప్రాథమిక పారామితులు. గ్రీన్ టీ యొక్క ప్రయోజనాలు ప్రధానంగా పాలీఫెనాల్స్ మరియు పాలిసాకరైడ్ల యొక్క యాంటీఆక్సిడెంట్ చర్య.

ఈ రెండు యాంటీఆక్సిడెంట్లు రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో మరియు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. రోజుకు ఆరు లేదా అంతకంటే ఎక్కువ కప్పుల గ్రీన్ టీ తాగిన వ్యక్తులు ఇతరులకన్నా టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం 33 శాతం తక్కువ. కానీ గ్రీన్ టీ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు దీనికి మాత్రమే పరిమితం కాదు. మరొక అధ్యయనం ప్రకారం, ఈ పానీయం మీ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి మరియు లక్షణాలు మరింత దిగజారకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిపై గ్రీన్ టీ ప్రభావం అర్థం చేసుకోవడానికి అనేక అధ్యయనాలు జరిగాయి. వారిలో ఎక్కువ మంది సానుకూల ఫలితాన్ని చూపించారని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గ్రీన్ టీ డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది మరియు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది అనేదానికి ఇది నిదర్శనం. తియ్యని, తక్కువ కేలరీలు మరియు యాంటీఆక్సిడెంట్లు, పాలీఫెనాల్స్ మరియు ఫ్లేవనాయిడ్లు అధికంగా ఉండే గ్రీన్ టీ సంపూర్ణ ఆరోగ్యకరమైన పానీయం. డయాబెటిస్ లక్షణాలను నిర్వహించడంలో వాటి ప్రభావానికి సైన్స్ కూడా మద్దతు ఇస్తుంది.

## బ్లూ బెర్రీస్‌లో ఎన్నో అద్భుతమైన పోషకాలు ఉన్నాయని...

బ్లూ బెర్రీస్ ఈ సంవత్సరం పొడవునా దొరుకుతాయి. బ్లూ బెర్రీస్ ఇప్పుడు వాణిజ్య పంటగా కూడా మారింది. ఈ చెట్టు పొదలా పెరుగుతుంది. బ్లూ బెర్రీ ముదురు నీలి రంగులో ఉంటాయి. బ్లూ బెర్రీస్ లో చాలా రకాల పోషకాలు ఉన్నాయని శాస్త్రజ్ఞులు తెలియజేస్తున్నారు. బ్లూ బెర్రీలు తినడంవల్ల జ్ఞాపకశక్తి బాగా పెరుగుతుంది. అంతేకాకుండా ఇంకా అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అవి ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం... బ్లూ బెర్రీస్ తినడం వల్ల శక్తి బాగా పెరుగుతుంది. అంతేకాకుండా మెదడు చురుగ్గా పని చేయడానికి సహాయపడతాయి. ఇంకా రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. మెదడుకు కావలసిన అన్ని పోషకాలు బ్లూ బెర్రీస్ లో ఉంటాయి. అందుకే బ్లూ బెర్రీస్ తినడం వల్ల జ్ఞాపక శక్తి మెరుగుపడుతుంది. ముసలి వాళ్ళ లో కూడా జ్ఞాపక శక్తి బాగా పెరుగుతుందని శాస్త్రజ్ఞులు సూచిస్తున్నారు. అందుకే బ్లూ బెర్రీస్ ను రోజు తినడం మంచిది.

బ్లూ బెర్రీస్ తినడం వల్ల జ్ఞాపక శక్తి బాగా పెరుగుతుంది అని తెలుసు. అది ఎలా అంటే బ్లూ బెర్రీస్ లో ' ఆక్సిడేటివ్ ఫైటో కెమికల్స్' ఉండడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని జర్నల్ ఆఫ్ అగ్రికల్చరల్ అండ్ ఫుడ్ కెమిస్ట్రీ లో చిత్రమైన ఒక వ్యాసంలో శాస్త్రజ్ఞులు తెలియజేశారు.

వయోజనుల జ్ఞాపక శక్తి పెరగడానికి బ్లూ బెర్రీస్ ఎంతగానో తోడ్పడతాయని అధ్యయన కర్త రాబర్ట్ క్రికొరియన్ తెలియజేస్తున్నారు. అలాగే 70 సంవత్సరాల వయసుపైబడిన వృద్ధుల మీద బ్లూ బెర్రీన్ జ్యూన్ బాగా పనిచేస్తుందని పరిశోధనలో తేలింది. రోజు రెండు కప్పుల జ్యూస్ తాగడం వల్ల జ్ఞాపకశక్తి బాగా పెరిగినట్లు తేలింది. ఈ ప్రయోగంలో బ్లూ బెర్రీస్ బాగా పనిచేయడంతో ' న్యూరో డిజినరేషన్ నిరోధించడానికి బ్లూ



బెర్రీస్ ఎంతో సహాయపడతాయని తెలుసుకున్నారు రాబర్ట్ క్రికొరియన్. బ్లూ బెర్రీస్ లో బీటా కెరోటిన్, లూటిన్, అనే కెరోటినాయిడ్స్, ఆంథో సియానిన్ అనే ఫ్లేవనాయిడ్లు, ఎలాజిక్ అనే పోలిఫినైల్, విటమిన్ సి, ఫోలేట్, క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, మరియు పీచు పదార్థం పుష్కలంగా ఉంటాయి.

## భయం ఇలా పోగొట్టండి


మార్చి మొదలైందంటేనే పరీక్షల టెన్షన్ మొదలైపోతుంది. ఇప్పటికే కొన్ని పోటీ పరీక్షలు మొదలైపోయాయి. ఇక సీనియర్ సెకండరీ బోర్డ్ ఎగ్జామ్స్ దగ్గర్లోనే ఉన్నాయి. ఆ వెంటనే పదో తరగతి పరీక్షలు కూడా వచ్చేస్తాయి. మరోవైపు దేశవ్యాప్తంగా విద్యార్థులు ఈ పరీక్షల్లో తమ సత్తా చూపించడానికి రెడీ అవుతున్నారు. పరీక్షలు వస్తున్నాయంటే అటు విద్యార్థుల్లోనే కాక ఇటు తల్లిదండ్రుల్లోనూ టెన్షన్ మొదలవుతుంది. కరోనా వైరస్‌తో పాటు ఈ పరీక్షలు కూడా పిల్లల్లో మరింత ఒత్తిడిని పెంచుతున్నాయి. కోచింగ్ క్లాసులు, పాఠాల రివిజన్ వంటివి ఆన్‌లైన్ ద్వారా జరగడంతో పాటు సాధారణంగా జరగాల్సిన పరీక్షల ప్రక్రియలో వైరస్ కారణంగా వివిధ అంతరాయాలు ఏర్పడటం వల్ల విద్యార్థుల్లో కొంత చికాకు లేకపోలేదు. అందుకే ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థులు పాఠాలను తొందరగా రివిజన్ చేసుకోవాలి. అలాగే తగినంత విశ్రాంతి తీసుకోవాలి. తృప్తిగా తినాలి. ముఖ్యంగా హాయిగా నిద్రపోవాలి. వీటితో పాటు పరీక్షలకు సిద్ధమయ్యే సమయంలో విద్యార్థులు ఈ చిట్కాలను పాటిస్తే ఒత్తిడి తగ్గుతుంది.

ఈ పరిస్థితుల్లో పరీక్షలకు సిద్ధమవ్వడం అంత సులభం కాదు. దీని కోసం ఎక్కువగా చదవాలి, రివిజన్ చేసుకోవాలి. అయితే దీనికోసం నిద్ర లేకుండా పని చేయాల్సిన అవసరం లేదు. మనం రీఛార్జ్ కావడానికి రాత్రి నిద్ర చాలా ముఖ్యం. దీని వల్ల ఎగ్జామ్ ప్రిపరేషన్‌లో మెదడు ఉత్సాహంగా పనిచేస్తుంది. పడక ఎంత సౌకర్యంగా ఉంటే నిద్ర అంత హాయిగా ఉంటుంది. బోర్డు పరీక్షలకు సిద్ధపడుతున్నప్పుడు కచ్చితంగా క్రమశిక్షణతో కూడిన రీడింగ్ టైమ్, సమగ్ర అభ్యాస పద్ధతులు అవసరం. అయితే శారీరక వినోదానికి కూడా తగినంత సమయాన్ని కేటాయించడం కూడా చాలా ముఖ్యం. శారీరక, మానసిక ఆరోగ్యానికి మీకు నచ్చిన వ్యాయామం చేయవచ్చు. సైక్లింగ్, వాకింగ్ ఉత్తమ వ్యాయామాలు. వీటి వల్ల పరీక్షల సమయంలో కలిగే ఆందోళన నుండి పూర్తిగా ఉపశమనం పొందవచ్చు. గుర్తుంచుకోండి. పరీక్షల వరకూ ఆనందంగా ఆడుతూ, పాడుతూ తిరిగి పరీక్షలు రాగానే అలా రాత్రి, పగలు కూర్చొని చదవడం వల్ల ఆరోగ్యం పాడవుతుంది. వ్యాయామం, మంచి ఆహారం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం సులభమవుతుంది.

ఈ కీలకమైన కాలంలో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల గురించి స్పష్టంగా తెలుసుకోవాలి. జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వల్ల గ్యాస్ట్రిక్ సమస్యతో పాటు జీర్ణక్రియ సమస్యలు ఎక్కువగా వస్తాయి. దీనితో నిద్ర సరిగా పట్టకపోవడంతో పాటు ఏకాగ్రత స్థాయి తగ్గడానికి దారితీస్తుంది. ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం తినడం వల్ల పగలు చదువుపై దృష్టి సారించడానికి, రాత్రి సమయంలో మంచి నిద్రకు సహాయపడుతుందని వైద్యుల అభిప్రాయం. సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినడం వల్ల చురుకుగా ఉండొచ్చు. ఇది మీకు అవసరమైన శక్తినిస్తుంది.

మీ గదిలో తగినంత ఉష్ణోగ్రత ఉండేలా చూసుకోవాలి. అలాగే గాలి, వెలుతురు బాగా వచ్చే దగ్గర కూర్చోవాలి. అలాగే ఎక్కువ సేపు కుర్చీపై కూర్చోవడం వల్ల కొన్నిసార్లు వెన్నెముకపై చాలా ఒత్తిడి వస్తుంది. ఈ నొప్పి చదువును డిస్టర్బ్ చేస్తుంది. కాబట్టి, ఒకే దగ్గర కూర్చోవడం కాకుండా కాసేపు కూర్చొని చదివితే కాసేపు అటు, ఇటు తిరుగుతూ చదువుకోవడం మంచిది. ఇది శారీరక ఒత్తిడిని తగ్గిస్తుంది. దీనితో ఎక్కువసేపు కూర్చున్నా అలసట ఉండదు. ఇది మీకు వెన్నునొప్పి రాకుండా, ఎక్కువసేపు కూర్చోవడానికి సహాయపడుతుంది.

## పండ్లను ఏ సమయంలో తినాలి..?




పండ్లు మానవుడికి ప్రకృతి ప్రసాదించిన అపురూపమైన వరము. ఆయా సీజన్లలో పండే పండ్లను ఆరగించడం మనకు తరతరాలుగా తెలుసును. అన్నంతో అవసరం లేకుండా ప్రకృతి సిద్ధమైన పండ్లు, కూరగాయలు ఇతర తృణ ధన్యాలను ఆహారంగా ఆహారముగా తీసుకుని జీవించినట్లయితే శరీరానికి కావలసిన అన్నిరకాల పోషకాలు లభిస్తాయి. ఇదే అసలు ఉత్తమమైన జీవన విధానమని పకృతి వైద్యులు సూచిస్తారు ఇందులో పండ్లు ఎలాంటి ఫలితాలు ఇస్తాయెా చూద్దాం. ఎండా కాలంలో చెమట కారణంగా మనలో నీరసం, అలసట వంటివి రావడంతో జీవ క్రియ వేగం తగ్గే ప్రమాదం ఉంటుంది. అందుకే వేసవి కాలంలో ఎక్కువగా పండ్ల రసాలను తాగితే మంచి ప్రయోజనం ఉంటుంది. జ్యూస్ చేసుకుని తాగినా లేదా సలాడ్స్ రూపంలో తీసుకున్నా మంచిదే. పండ్ల రసాలనే పూర్తి స్థాయి ఆహారంగా తీసుకునేటప్పుడు అందులో చక్కెర లేదా ఆర్టిఫిషియల్ స్వీటెనర్స్‌ని ఎట్టి పరిస్థితుల్లోనూ వేయకూడదు. వీటిని వేయడం వల్ల పోషక విలువలు తగ్గే ప్రమాదం ఉంది. అందుకే వేసవి కాలంలో ఎక్కువ జ్యూసులు తాగినా సరే.. వాటిని పోషకాహారం లానే చూడాలి తప్ప కూల్ డ్రింక్‌లా భావించి స్వీటెనర్స్ కలిపేయకూడదు. పళ్ల రసాల కంటే తాజా పండ్లనే తీసుకుంటే మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. దాదాపు అన్ని రకాల పండ్లలో పీచు పదార్థం ఎక్కువ స్థాయిలో ఉంటుంది.

పండ్లు తినడం ఆరోగ్యదాయకమే కాని వాటి యొక్క సుగుణం పొందాలంటే ఏంచేయాలి. మనం పండ్లు కొనడం వాటిని కట్ చేసి లేదా కొరుక్కుని తినడమే కాదు. ఇది మనం అనుకున్నంత సులభం కాదు. పండ్లు ఎలా మరియు ఎప్పుడు తినాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. అసలు పండ్లు తినడానికి సరైన మార్గం ఏమిటి? భోజనం తర్వాత పండ్లు తినకూడదు, ఖాళీ కడుపుతో మాత్రమే తినాలి. ఎవరైనా ఖాళీ కడుపుతో పండ్లను తినడం వలన శరీరం లోని ప్రధానంగా అవయావాల వ్యవస్థను ఆరోగ్యకంగా చేయడానికి ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఊబకాయులు బరువు తగ్గడం మరియు ఇతర జీవిత కార్యకలాపాలకు అధిక శక్తిని అందిస్తుంది. రోజులో ఎప్పుడు పడితే అప్పుడు పండ్లను తినకూడదు. ముఖ్యంగా ఉదయం 12 గంటల లోపే పండ్లను తింటే మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. అలా కుదరని వాళ్ళు సాయంత్రం స్నాక్స్‌లాగైనా తీసుకోవచ్చుగానీ రాత్రిళ్లు డిన్నర్ తర్వాత ఫ్రూట్స్ తీసుకోవడం మాత్రం శ్రేయస్కరం కాదు. భోజనం తిన్న వెంటనే మాత్రం పండ్లను లేదా పళ్ల రసాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదు. అలా తీసుకోవడం వల్ల శరీరంలో చక్కెర స్థాయిలు పెరిగిపోతాయి. ఫలితంగా శరీరం బరువు పెరుగుతారు. జీర్ణ వ్యవస్థపైనా దుష్ప్రభావం చూపిస్తుంది. యాపిల్, కమలా పండు, నిమ్మ, జామ, బొప్పాయి వంటి పండ్లను ప్రతి రోజూ తీసుకోవచ్చు. చక్కెర శాతం ఎక్కువగా ఉండే ద్రాక్ష, అరటి పండు, బెర్రీస్, మామిడి వంటి ఫలాలను వారానికి రెండు సార్లకు మించకుండా తీసుకుంటే మంచిది

## తలలో దురద ఎక్కువ అయితే ఏం చేయాలో తెలుసా..?

సాధారణంగా తలలో ఎక్కువ చుండ్రు ఉన్నప్పుడు దురద వస్తూ ఉంటుంది. అంతేకాకుండా పేలు, దుమ్ము, ధూళి కారణంగా కూడా దురద రావడం సహజం. ఈ దురద రావడం వల్ల చికాకు, ఇరిటేషన్ వంటివి వస్తాయి. అంతేకాకుండా ఒక్కొక్కసారి కోపానికి కూడా గురి అవ్వాల్సి వచ్చింది. అయితే ఈ దురద నుంచి తప్పించుకోవడానికి, ఎన్నో రకాల పద్ధతులను పాటించినప్పటికీ పెద్దగా ఫలితాలు ఉండవు. కానీ ఇప్పుడు చెప్పబోయే కొన్ని చిట్కాలు పాటిస్తే, తలలో దురద ను తగ్గించుకోవచ్చు అంటున్నారు నిపుణులు.. మందార పువ్వు, మందార ఆకులను మెత్తగా నూరి, పేస్ట్ లా తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్ళకు పట్టించి, 40 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే మంచి ఉపశమనం కలుగుతుంది. అంతేకాకుండా ఈ పద్ధతిని వారానికి రెండు సార్లు ఉపయోగించడం వల్ల దురద తగ్గడంతోపాటు జుట్టు రాలే సమస్యను అధిగమించవచ్చు. బాదం పప్పులను పొడిగా చేసుకొని, అందులో కొద్దిగా ఆలివ్ ఆయిల్ వేసి కుదుళ్ళకు బాగా పట్టించాలి. 30 నిమిషాల పాటు ఆరనిచ్చి, చల్లని నీటితో స్నానం చేయడం వల్ల తలకు తగినంత తేమను అందించడమే కాకుండా దురద కూడా తగ్గుతుంది. బీట్రూట్ రసంలో గోరింటాకు పొడి, పెరుగు కలిపి తల కుదుళ్ళ కు పట్టించి, 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత తలస్నానం చేయాలి. ఈ పద్ధతిని వారానికి ఒక్కసారి ఉపయోగించడం వల్ల త్వరగా ఉపశమనం కలుగుతుంది. అంతేకాకుండా దుమ్ము, ధూళి పడినప్పుడు తక్కువ గాఢత కలిగిన షాంపూతో తలస్నానం చేయడం మంచిది. అంతేకాకుండా గోరువెచ్చని నీటితో మాత్రమే తలస్నానం చేయడానికి అలవాటు పడాలి. అంతేకాకుండా అలోవెరా గుజ్జును కూడా తీసుకొని జుట్టు కుదుళ్ళకు పట్టిస్తూ ఉండడం



వల్ల కళ్లలో దురద నుంచి తప్పించుకోవచ్చు.. కాబట్టి పైన చెప్పిన పద్ధతులను వారానికి ఒకసారి పాటించి, తలలో ఉండే దురద, దుమ్ము, ధూళిని పోగొట్టుకోవడమే కాక జుట్టు రాలే సమస్య నుంచి కూడా బయటపడవచ్చు.

# సినిమా



## ఛావాకు రెండో బ్రేక్ పడింది

మూడు వారాలు ఆలస్యంగా విడుదలైనా మంచి వసూళ్లతో తెలుగు వెర్షన్ బోణీ మొదలుపెట్టిన ఛావాకు వసూళ్లు బాగానే నమోదవుతున్నా ఏదో ఒక బ్రేక్ పడుతూనే ఉంది. ఇప్పటిదాకా సుమారు పద్నాలుగు కోట్లకు పైగా గ్రాస్ వచ్చిందని ట్రేడ్ టాక్. దీని ఇండియా వైడ్ రేంజ్ కి ఇది కొంచెం తక్కువే అయినా డబ్బింగ్ అందులోనూ మరాఠి వీరుడి కథకి టాలీవుడ్లో ఇంత ఆదరణ దక్కడం విశేషమే. అయితే రిలీజ్ టైంలో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు రూపంలో కలెక్షన్లు కొంత ప్రభావితం కాగా తాజాగా కోర్ట్ చూపిస్తున్న జోరు ఛావాకు ఇంకో ప్రతిబంధకంగా మారింది. ఆడియన్స్ కి మరో ఛాయస్ దొరకడంతో షిఫ్ట్ అయిపోతున్నారు. సో ఛావా ఫైనల్ రన్ కు దగ్గరగా ఉన్నట్టే. దేశవ్యాప్తంగా ఏడు వందల కోట్లు వసూలు దాటేసిన ఈ హిస్టారికల్ డ్రామా సహస్రం అందుకుంటుందా లేదానే దాని గురించి బాలీవుడ్ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో ఛావా ఇప్పటికీ నెమ్మదించలేదు. ముఖ్యంగా మహారాష్ట్రలో ఏకంగా పుష్ప 2ని దాటేసి సరికొత్త బెంచ్ మార్కులు సృష్టించింది. ఢిల్లీ, ముంబై సర్క్యూట్స్ లో కలెక్షన్లు స్ట్రాంగ్ గా ఉన్నాయి. తెలుగు నుంచి కనీసం ఒక యాభై కోట్ల గ్రాస్ ని నిర్మాతలు ఆశించారు కానీ ఇప్పుడది నెరవేరే సూచనలు తగ్గిపోయాయి. పాతిక కోట్లను అందుకోవడమే అచీవ్ మెంటని చెప్పొచ్చు. నెమ్మదించిన సంగతి పక్కనపెడితే ఛావాకు మార్చ్ 26 దాకా ఛాన్స్ ఉంది. మధ్యలో చెప్పుకోదగ్గ రిలీజులేం లేవు. కోర్ట్ నిలబడింది కానీ కిరణ్ అబ్బవరం దిల్ రుబాకు వస్తున్న స్పందన చూస్తుంటే దాన్ని కొంతమేరకు ఛావా వాడుకోవచ్చు. పంపిణి చేస్తున్న గీత ఆర్ట్స్ ప్రమోషన్స్ ఆపేసింది. ఎలాగూ జనంలోకి వెళ్ళిపోయింది కాబట్టి కొత్తగా హంగామా చేయాల్సిన పని లేదన్న ఉద్దేశంతో సైలెంటయ్యింది. పరీక్షల సీజన్ కావడం కూడా ఛావాకు ఒక అడ్డంకి. పిల్లలను థియేటర్లకు దూరంగా ఉంచిన తల్లితండ్రులు తాము కూడా ఇంటికే పరిమితమయ్యారు. దీని వల్ల ఛావా రీచ్ మీద ప్రభావం పడిందన్నది వాస్తవం.



## క్లీవేజ్‌షోతో కుర్రకారుకు కిర్రెక్కిస్తున్న అలయ



## ఖైదీ 2 ఎప్పుడు రావొచ్చంటే

సౌత్ ఇండియన్ మోస్ట్ వాంటెడ్ డైరెక్టర్ గా పేరొందిన లోకేష్ కనగరాజ్ కు మర్చిపోలేని బ్రేక్ ఇచ్చింది ఖైదీ. తెలుగులో కార్తీ మార్కెట్ కి తిరిగి జీవం పోసింది కూడా ఈ బ్లాక్ బస్టరే. కేవలం ఒక రాత్రిలో జరిగే సంఘటనలు తీసుకుని పీక్స్ హీరోయిజం చూపించిన తీరుకి ఆడియన్స్ థ్రిల్ అయ్యారు. ఏకంగా విజయ్ లాంటి స్టార్ పిలిచి మరీ ఛాన్స్ ఇచ్చాడంటే అది ఖైదీ ప్రభావమే. అందుకే ఆ క్లాసిక్ అంటే అభిమానులకు తగని మక్కువ. అయితే ఆ సినిమాలో చాలా ప్రశ్నలు మిగిలిపోయాయి. ముఖ్యంగా కార్తీ ఎందుకు జైలుకొచ్చాడనే పాయింట్. ఇవన్నీ సీక్వెల్ లో చూపిస్తానని లోకేష్ చెబుతూ వచ్చాడు.రజనీకాంత్ కూలి తర్వాత ఖైదీ 2నే మొదలవుతుందని చెన్నై వర్గాలు గతంలో ఉటంకించాయి. తాజా అప్డేట్ ప్రకారం ఇప్పుడీ సీక్వెల్ 2026 ఏప్రిల్ కి వాయిదా వేశారట. అంటే దీనికన్నా ముందు మరో సినిమా తీస్తాడానే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ సూర్యతో రోలెక్స్ ఏమైనా పట్టాలు ఎక్కిస్తాడానే డౌట్ కూడా వస్తోంది. క్లారిటీ ఏంటంటే కూలి ఈ దసరా లేదా దీపావళికి రిలీజవుతుంది. ఆ తర్వాత లోకేష్ కొంచెం బ్రేక్ తీసుకుంటాడు. అంటే డిసెంబర్ దాకా అనుకుందాం. కొత్త స్క్రిప్ట్ మొదలుపెట్టినా దానికో ఆరు నెలలు పైనే కావాలి. అంటే అటు ఇటుగా ఏప్రిల్ వచ్చేస్తుంది. సో ఖైదీ 2నే నెక్స్ట్ అనే క్లారిటీ వస్తున్నట్టేగా. రోలెక్స్ కి ఇంకా చాలా టైం పడుతుంది. ఎందుకంటే రెట్రో అయిపోయింది. 45వ సినిమా ఇంకా సగమే అయ్యింది. వెట్రిమారన్ వడివాసల్ కోసం సూర్య ఎక్కువ సమయం త్యాగం చేయాల్సి ఉంటుంది. వీటి మధ్యలో రోలెక్స్ అవ్వని పని. పోనీ విక్రమ్ 2 అనుకుంటే అటు కమల్ హాసన్ కూడా బిజీగా ఉన్నారు. సో ఖైదీ 2కి రూట్ క్లియర్ గా ఉందనేది ఓపెన్ సీక్రెట్. కాకపోతే ఖచ్చితంగా ఇదే మొదలవుతుందా లేక లోకేష్ మనసు మారుతుందా అనేది వేచి చూడాలి. విపరీతమైన అంచనాలు మోస్తున్న కూలి కనక బ్లాక్ బస్టర్ అయితే లోకేష్ పేరు దేశం దాటి మారుమ్రోగడం ఖాయం.



## హిట్ 3 బుకింగ్స్ మొదలెట్టొచ్చు

కోర్ట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో నాని మాట్లాడుతూ ఒకవేళ ఈ సినిమా నచ్చకపోతే హిట్ 3 చూడొద్దంటూ పిలుపునివ్వడం ఎంత హాట్ టాపిక్ అయ్యిందో చూశాం. ఎంత నమ్మకం ఉన్నా మరీ ఇంత పెద్ద స్టేట్ మెంట్ ఇవ్వడం ఏంటని అభిమానులు కూడా ఆశ్చర్యపోయారు. కానీ నాని కాన్ఫిడెన్స్ మరోసారి గెలిచింది. కోర్ట్ యునానిమస్ విన్నర్ గా నిలిచింది. సాధారణంగా కోర్ట్ రూమ్ డ్రామాలు టాలీవుడ్ లో ఆడిన దాఖలాలు తక్కువ. ఇప్పుడు హిలేరియస్ అంటాం కానీ అప్పట్లో చెట్టు కింద ప్లీడర్ కూడా యావరేజే. వకీల్ సాబ్ వంద కోట్లు దాటలేదు. అందుకే కోర్ట్ విజయావకాశాల మీద అనుమానాలు లేకపోలేదు.ఇప్పుడవన్నీ బద్దలైపోయాయి. కోర్ట్ బుకింగ్స్ మొదటి రోజుకు పోటీగా శని ఆదివారాలు ఎక్కువగా జరిగే సంకేతాలు కనిపిస్తున్నాయి. పోటీలో ఉన్న వాటిని తోసిరాజని బుకింగ్ ట్రెండ్స్ లో జోరు చూపిస్తోంది. ఇప్పుడు నాని నిశ్చింతగా ఉన్నాడు.



## స్కూల్ లవ్‌స్టోరీ .. ఆకట్టుకుంటున్న ట్రైలర్

ప్రేమ కథలకు టాలీవుడ్‌లో ఎప్పుడు మంచి ఆదరణనే ఉంటుంది. డిఫరెంట్ లవ్‌స్టోరీతో వచ్చిన చిత్రాలను ఆడియన్స్ హిట్ చేస్తుంటారు. అందుకే తెలుగు తెరపై ప్రేమ కథలు వస్తూనే ఉంటాయి. త్వరలోనే మరో స్వచ్ఛమైన ప్రేమ కథ తెలుగు ప్రేక్షకుల ముందకు రానుంది. వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "కాలమేగా కరిగింది" ఈ సినిమాను శింగర క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. శింగర మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. పొయెటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన "కాలమేగా కరిగింది" సినిమా ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేశారు. "కాలమేగా కరిగింది" సినిమా ట్రైలర్ ఎలా ఉందో చూస్తే - ఫణి, బిందు విద్యార్థులుగా ఉన్నప్పటి నుంచి ప్రేమికులు. అమాయకత్వం నిండిన స్వచ్ఛమైన ప్రేమ వారికి ఎంతో సంతోషాన్నిస్తుంది. తమ ప్రేమే లోకంగా జీవిస్తుంటారు ఇద్దరు. కలహాలే లేని ఈ ప్రేమ కథను కాలం విడదీస్తే ఆ జ్ఞాపకాలు వెతుక్కుంటూ కథానాయకుడు ఫణి ప్రయాణం సాగిస్తాడు. బిందుతో కలిసి చదువుకున్న స్కూల్, తామిద్దరు మాట్లాడుకున్న ప్లేస్ లు...అన్నింటిలో ప్రేమను గుర్తుల్ని పోగేసుకుంటాడు. ఈ ప్రేమికులు తిరిగి ఎలా కలిశారు అనేది ట్రైలర్ లో ఆసక్తిని కలిగించింది. ఈ ప్లెజంట్ లవ్ స్టోరీని పొయెటిక్ గా అందంగా రూపొందించారు దర్శకుడు శింగర మోహన్. గుడప్పన్ బ్యూటిఫుల్ మ్యూజిక్ ట్రైలర్ లో ఆకట్టుకుంది.

# ఏక్‌నాథ్ షిండే కాంగ్రెస్ వైపు మొగ్గుచూపారు'



**ముంబై:** మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఒకానొక సమయంలో కాంగ్రెస్ లో జాయిన్ అయ్యేందకు మొగ్గు చూపారన్నారు శివసేన(యూబీటీ) నేత, ఉద్ధవ్ ఠాక్రేకు అత్యంత సన్నిహితుడు సంజయ్ రౌత్. ఆ విషయం తనతో పాటు కాంగ్రెస్‌లో కొంతమంది నేతలకు సైతం తెలుసంటూ ఎంపీ సంజయ్ రౌత్ నొక్కి మరీ చెప్పారు. ఈ క్రమంలోనే దివంగత కాంగ్రెస్ నేత అహ్మద్ పటేల్ తో ఏక్‌నాథ్ షిండే బేరసారాలు జరపారన్నారు. ఇప్పుడు ఆ విషయాన్ని చెప్పడానికి అహ్మద్ పటేల్ మన మధ్య లేరని, ఇంకో సీనియర్ నేత, మాజీ సీఎం పృథ్వీరాజ్ చౌహాన్ కు ఈ విషయం తెలుసన్నారు. దీనిపై ఇంతకు మించి తాను ఎక్కువ మాట్లాడదలుచుకోలేదని స్పష్టం చేశారు సంజయ్ రౌత్. అయితే సంజయ్ రౌత్ కామెంట్లపై పృథ్వీరాజ్ చౌహాన్ ను మీడియా సంప్రదించగా, ఆయన మాట్లాడటానికి నిరాకరించారు. మరొకవైపు ఏక్‌నాథ్ షిండే కూడా అందుబాటులో లేరు. ఇందులో వాస్తవం ఎంత ఉందో తెలియాలంటే ఏక్ నాథ్ షిండ్, పృథ్వీరాజ్ చౌహాన్ లు స్పందిస్తే గానీ క్లారిటీ రాదు. 2022లో శివసేన(యూబీటీ) నుంచి ఏక్‌నాథ్ షిండే దూరం కావడంతో పాటు ప్రత్యేక వర్గంతో మహాయుతి కూటమిలో జాయిన్ అయ్యారు. దాంతో శివసేన రెండు ముక్కలైంది. ఈ క్రమంలోనే మహారాష్ట్రకు ఏక్‌నాథ్ షిండే సీఎం అయ్యారు. ఆపై 2024లో మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘన విజయం సాధించడంతో పాటు అందులో బీజేపీకి అత్యధిక సీట్లు రావడంతో దేవేంద్ర ఫడ్నవీస్ సీఎం అయ్యారు. ప్రస్తుతం ఏక్‌నాథ్ షిండే మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా ఉన్నారు. కొన్ని రోజుల క్రితం ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండేల మధ్య విభేదాలు వచ్చాయంటూ ప్రచారం జరిగింది. దీనికి బలం చేకూరుస్తూ ఏక్‌నాథ్ షిండే మీడియా ముఖంగా కొన్ని ఘాటు వ్యాఖ్యలు సైతం చేశారు. తన బలమేమిటో కొంతమంది తెలుసుకుంటే బాగుంటుందని వ్యాఖ్యానించారు. తన చరిత్ర ఏమిటో గతాన్ని అడిగితే చెబుతుందంటూ కూటా శివసేనను ముక్కలు చేసిన చరిత్రను చెప్పుకొచ్చారు. ఇదే వార్నింగ్ మహారాష్ట్ర బీజేపీకి కూడా పరోక్షంగా ఇస్తున్నారా? అని ఏక్‌నాథ్ షిండే వ్యాఖ్యల ద్వారా అనుమానం కల్గింది.

# హిందీపై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకు.. డీఎంకే నేతల రియాక్షన్





జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యల నేపథ్యంలో హిందీ భాషా వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే తాజాగా పవన్ వ్యాఖ్యలపై డీఎంకే ప్రతినిధి డాక్టర్ సయ్యద్ హఫీజుల్లా స్పందించారు. ఈ క్రమంలో తమిళనాడు ఎప్పుడూ హిందీని వ్యతిరేకించలేదు కాదని, మేము వ్యతిరేకించేది ప్రజలపై హిందీ లేదా మరే ఇతర భాషను బలవంతంగా రుద్దొద్దని డాక్టర్ హఫీజుల్లా అన్నారు. తమిళనాడు సుదీర్ఘ కాలంగా హిందీకి బలవంతపు ప్రాధాన్యత ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తోందన్నారు.

**అవగాహన లేనట్లు..**

ఈ నేపథ్యంలో భాషా విధానం, విద్యలో ప్రాంతీయ భాషల ప్రాముఖ్యతను ప్రోత్సహించేందుకు డీఎంకే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జాతీయ విద్యా విధానం ద్వారా కేంద్రం హిందీని ప్రజలపై రుద్దాలని ప్రయత్నిస్తోందని, అయితే తాము దీన్ని నిరంతరం వ్యతిరేకిస్తున్నామని ఆయన చెప్పారు. హిందీని స్వేచ్ఛగా నేర్చుకోవాలనుకునే వారికి ఎలాంటి అభ్యంతరం లేదని, ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ క్రమంలో తమిళనాడు భాషా విధానంపై పవన్ కల్యాణ్‌కు సరైన అవగాహన లేనట్లు ఉందన్నారు.

**ఎలాంటి అడ్డంకులు లేవు..**

తమిళ సినిమాలు హిందీలోకి డబ్ చేయడం వాణిజ్య ప్రయోజనాల కోసం మాత్రమేనని డీఎంకే నాయకులు అన్నారు. మూవీలు డబ్బింగ్ చేయడం ఒక వ్యాపార నిర్ణయం. కానీ భాషా విధానం ఒక సామాజిక, రాజకీయ అంశం. వీటిని కలిపి చూడటం తగదని హఫీజుల్లా స్పష్టం చేశారు. ప్రజలు తమ ఇష్టంతో హిందీ నేర్చుకోవాలనుకుంటే వారికి ఎలాంటి అడ్డంకులు లేవన్నారు. కానీ, ప్రభుత్వం అనుసరం చాల్సిన భాషా విధానం వేరుగా ఉంటుందని డీఎంకే తెలిపింది.

**హిందీకి వ్యతిరేకంగా..**

సీనియర్ డీఎంకే నాయకుడు టికెఎస్ ఎలంగోవన్ మాట్లాడుతూ తమిళనాడు భాషా విధానం చాలా కాలంగా స్థిరంగా ఉందని చెప్పారు. 1938 నుంచే తమిళనాడు హిందీకి వ్యతిరేకంగా పోరాడుతోంది. 1968లో ద్విభాషా విధానం అమలులోకి వచ్చింది. పవన్ కళ్యాణ్ అప్పటికీ జన్మించలేదు కూడా. తమిళనాడు భాషా విధానంపై ఆయనకు అవగాహన ఉండకపోవచ్చని ఎలంగోవన్ వ్యాఖ్యానించారు.

**పవన్ వ్యాఖ్యలపై రియాక్షన్**

పవన్ కళ్యాణ్ ఇటీవల తమిళనాడు రాజకీయ నాయకులపై విమర్శిస్తూ, తమిళ సినిమాలు వాణిజ్య ప్రయోజనాల కోసం హిందీలోకి డబ్ చేయించుకోవడం అర్థం అయితే, అదే హిందీని వ్యతిరేకించడమంటే ఏంటని ప్రశ్నించారు. ఆయన ఈ వ్యాఖ్యలు చేయడంతో డీఎంకే, ఇతర తమిళ రాజకీయ నేతలు తీవ్రంగా స్పందించారు.

# డాన్స్ చేస్తావా? సస్పెండ్ చేయనా?

# పోలీసుకు తేజ్ ప్రతాప్ హుకుం







**పాట్నా:** హోలీ వేడుకలో ఆర్జేడీ సుప్రీం లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు తేజ్ ప్రతాప్ యాదవ్ నిర్వాకం ఇప్పుడు బీహార్‌లో రాజకీయ వివాదమవుతోంది. హోలీ సెలబ్రేషన్స్‌లో ఒక పోలీసును డాన్స్ చేయమని తేజ్‌ప్రతాప్ హుకుం జారీ చేసి, ఆయనను బెదిరించినట్లు వీడియో సామజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఆ వీడియోలో తేజ్ ప్రతాప్ స్టేజ్‌పై మైకు పట్టుకుని, కింద ఉన్న వారికి ఆదేశాలిస్తున్నారు. ఒక దశలో ఒక పోలీసును డాన్స్ చేయమని తేజ్‌ప్రతాప్ ఆదేశించి, అలా చేయకుంటే సస్పెండ్ చేస్తామంటూ బెదిరించారు. పాట్నాలోని తేజ్ ప్రతాప్ నివాసంలో జరిగిన హోలీ వేడుకలో ఈ ఘట్టం చోటుచేసుకుంది.

**జంగిల్ రాజ్‌కు తావులేదు: జేడీయూ**

తేజస్వి యాదవ్ చర్యపై జేడీయూ జాతీయ ప్రతినిధి రాజీవ్ రంజన్ మండిపడ్డారు. ఇవాళ బీహార్‌లో అలాంటి చర్యలకు తావులేదన్నారు. "ఆటవిక రాజ్యం (జంగిల్ రాజ్) ముగిసింది. కానీ లాలూ పెద్ద కుమారుడి ప్రవర్తన చూడండి. పోలీసును డాన్స్ చేయమని, లేకుండా చర్య తీసుకుంటానని ఆయన ఆదేశిస్తున్నాడు. లాలూ కుటుంబం ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. బీహార్ మారింది, ఇలాంటి చర్యలకు ఎంతమాత్రం చోటులేదు" అని రంజన్ అన్నారు.

**ఇది ట్రయిలర్ మాత్రమే: బీజేపీ**

ఆర్జేడీ ఏ విధంగా చట్టరహిత పాలన సాగిస్తుందో, అధికారాన్ని దుర్వినియోగం చేస్తుందో చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలని బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా అన్నారు. "తండ్రి లాగానే కొడుకు. ఇంతకు ముందు లాలూ ప్రసాద్ చట్టాన్ని గుప్పిట్లో పెట్టుకుని బీహార్‌ను జంగిల్ రాజ్‌గా మార్చారు. ఇప్పుడు అధికారంలో లేకపోయినా కూడా ఆయన కుమారుడు పోలీసులను డాన్స్ చేయమని ఒత్తిడి తేవడం, బెదిరించడం చేస్తున్నారు" అని మండిపడ్డారు. ఇది కేవలం ట్రయిలర్ మాత్రమేనని, ఒకవేళ ఆర్జేడీ అధికారంలోకి వస్తే చట్టాన్ని చెప్పుచేతల్లో పెట్టుకుని చట్టాన్ని అమలు చేసే అధికారులను కీలుబొమ్మలుగా మారుస్తుందని, అందుకే వారిని అధికారానికి దూరంగా ఉంచాలని అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది అక్టోబర్-నవంబర్ నెలల్లో జరగాల్సి ఉన్నాయి.

## భారత్‌కు ఆ రెండు టెస్లా కార్లు!





టెస్లా భారతదేశంలో తన కార్ల విక్రయాలను ప్రారంభించడానికి సిద్ధమైంది. ఇప్పటికే దీనికి సంబంధించిన అన్ని సన్నాహాలు చేస్తున్న సంస్థ.. తాజాగా భారతదేశంలో రెండు ఎలక్ట్రిక్ కార్ల విక్రయాల కోసం.. సర్టిఫికేషన్ - హోమోలోగేషన్ ప్రక్రియను ప్రారంభించింది. దేశంలో కార్లను విక్రయించే ముందు సర్టిఫికేషన్ - హోమోలోగేషన్ ప్రక్రియ తప్పనిసరి. కాబట్టి టెస్లా ఇండియా మోటార్ - ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ భారతదేశంలో 'మోడల్ వై, మోడల్ 3' కార్ల హోమోలోగేషన్ కోసం రెండు దరఖాస్తులను సమర్పించింది. హోమోలోగేషన్ అనేది.. ఒక వాహనం రహదారికి యోగ్యమైనదని, భారతదేశంలో తయారు చేసిన లేదా దేశంలోకి దిగుమతి చేసుకున్న అన్ని వాహనాలకు నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఉందని ధ్రువీకరించే ప్రక్రియ. కేంద్ర మోటారు వాహన నియమాలకు అనుగుణంగా ఉద్గారం, భద్రత, రహదారి యోగ్యత పరంగా వాహనం భారత మార్కెట్ అవసరాలకు సరిపోతుందని సంబంధిత శాఖ నిర్ధారించాలి. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద కార్ల మార్కెట్ అయిన భారతదేశంలో.. అమెరికన్ కంపెనీ టెస్లా అడుగుపెట్టడానికి ప్రయత్నిస్తూనే ఉంది. దీనికి సంబంధించిన ద్వైపాక్షిక ఒప్పందాలు కూడా పూర్తయ్యాయి. కాబట్టి త్వరలోనే టెస్లా కార్లు ఇండియన్ మార్కెట్లో అమ్మకానికి రానున్నాయి. అయితే టెస్లా తయారీ ప్లాంట్ ఇండియాలో ప్రారంభిస్తారా?.. లేదా? అనేదానికి సంబంధించిన వివరాలు ప్రస్తుతానికి అందుబాటులో లేదు.

**టెస్లా ధరలు ఎలా ఉంటాయంటే?**

ప్రస్తుతం అమెరికాలో టెస్లా చౌకైన కారు.. 'మోడల్ 3' ధర ఫ్యాక్టరీ స్థాయిలో దాదాపు 35,000 డాలర్లు (సుమారు రూ. 30.4 లక్షలు). భారతదేశంలో దిగుమతి సుంకాలను 15-20 శాతానికి తగ్గించడంతో పాటు, రోడ్ ట్యాక్స్ %ఉ% ఇన్సూరెన్స్ వంటి అదనపు ఖర్చులతో, ఆన్-రోడ్ ధర 40,000 డాలర్లు లేదా దాదాపు రూ. 35-40 లక్షలుగా ఉంటుంది. టెస్లా మోడల్ వై ధరలు రూ. 70 లక్షల నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాలు 2023లో 82,688 యూనిట్ల నుంచి 2024లో 20 శాతం పెరిగి 99,165 యూనిట్లకు చేరుకున్నాయి. టాటా మోటార్స్.. జేఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్స్ కంపెనీలు ప్రస్తుతం మార్కెట్ లీడర్లుగా ఉన్నాయి. లగ్జరీ ఎలక్ట్రిక్ వాహన మార్కెట్ కూడా ఈ సంవత్సరంలో అమ్మకాలలో పెరుగుదలను నమోదు చేసింది. 2024లో బీఎండబ్ల్యు, మెర్సిడెస్ బెంజ్ ఇండియా, వోల్వో కార్స్ ఇండియా, ఆడి, పోర్షే కంపెనీలు 2,809 ఎలక్ట్రిక్ కార్లను విక్రయించాయి. 2023లో ఈ అమ్మకాలు 2,633 యూనిట్లుగా ఉన్నాయి. మాత్రమే. ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ ప్రకారం.. భారతదేశంలో ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వెహికల్ రిటైల్ అమ్మకాలు దాదాపు 20 శాతం పెరిగాయి.

## 'రాహుల్‌కు వియాత్నాంపై అంత ఇంట్రెస్ట్ ఏమిటో?'

**న్యూఢిల్లీ:** ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ వియాత్నాం పర్యటనపై బీజేపీ మరోసారి విమర్శల వర్షం కురిపించింది. ప్రత్యేకంగా న్యూ ఇయర్, హోలీ సమయాల్లో రాహుల్ వియాత్నాంకు వెళ్లడానికి కారణం ఏమిటో అని సెటైర్లు వేసింది. ఈ మేరకు బీజేపీ ఎంపీ రవి శంకర్ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ వియాత్నాం పర్యటనను ప్రధానంగా టార్గెట్ చేశారు. వియాత్నాం పర్యటనలు పదే పదే చేయడంపై రాహుల్ గాంధీనే క్లారిటీ ఇవ్వాలంటూ ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ తరచు వియాత్నాం అంటూ విమానం ఎక్కుతున్నారని, ఈ ఏడాది న్యూ ఇయర్ వేడుకలకే కాకుండా, ఇప్పుడు హోలీ సంబరాల సమయంలో కూడా రాహుల్ వియాత్నాంలోనే ఉన్నారన్నారు. రాహుల్ ఆ దేశ పర్యటనకు వెళ్లడానికి అంతర్యం ఏమిటో తెలుసుకోవాలని తమకు కూడా చాలా ఆత్రుతగా ఉందన్నారు. గతంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు జాతీయ సంతాప సభ ఏర్పాటు చేసిన సమయంలో కూడా రాహుల్ గాంధీ వియాత్నాంలోనే ఉన్నారు. అప్పుడు కూడా బీజేపీ విమర్శలు ఎక్కువ పెట్టింది. తమ నాయకుడు మన్మోహన్ సింగ్ సంతాప సభకు దూరంగా ఉండి రాహుల్ రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడింది. ఈ జనవరిలో రాహుల్ వియాత్నాం పర్యటనకు వెళ్లిన సమయంలో బీజేపీ విమర్శించగా, కాంగ్రెస్ సంయమనం పాటించింది.. అదే సమయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హరీష్ రావత్.. రాహుల్ ను వెనకేసుకొచ్చారు. వియాత్నాం ఎకానామిక్ ఫ్రేమ్ వర్క్ ను స్టడీ చేయడానికి రాహుల్ అక్కడకు వెళ్లారంటూ చెప్పుకొచ్చారు.

## పాకిస్థాన్‌లో ఆర్మీ కాన్వాయ్ పై మరో దాడి

పాకిస్థాన్ లోని బలూచిస్థాన్ ప్రావిన్స్ లో పాక్ ఆర్మీపై మరోసారి దాడి జరిగింది. చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ మార్గంలో పాక్ బలగాలకు చెందిన కాన్వాయ్ లక్ష్యంగా శక్తివంతమైన బాంబు పేలుడు సంభవించింది. ఈ దాడిలో పెద్ద ఎత్తున మరణాలు సంభవించినట్టు సమాచారం. పాకిస్థాన్ బలగాలపై దాడి జరగడం గత 24 గంటల్లో ఇది రెండోసారి. హర్నైలో బాంబ్ డిఫ్యూజ్ స్క్వాడ్ రైల్వే ట్రాక్ ని క్లియర్ చేస్తున్న సమయంలో బాంబు పేలుడు జరిగింది. ఈ వారం ప్రారంభంలో బోలాన్ ప్రాంతంలో క్వెట్టా నుంచి పెషావర్ వెళుతున్న రైలును బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) హైజాక్ చేసింది. 200కు పైగా పాకిస్థాన్ సైనికులు, ఐఎస్ఐ సిబ్బందిని బీఎల్ఏ బందీలుగా పట్టుకుంది. తమకు చెందిన ఖైదీలను పాక్ ప్రభుత్వం విడుదల చేయాలని, లేకపోతే అందరినీ చంపేస్తామని పాక్ ప్రభుత్వానికి అల్టిమేటం విధించింది. అయితే, తాము విధించిన గడువు ముగియడంతో... 214 మందిని చంపేశామని బీఎల్ఏ ప్రకటించింది.

## నన్ను కూడా కొట్టారు..

## ఏడు రోజులు జైలు తిండి తిన్నా





**గోహాటీ:** కాంగ్రెస్ హయాంలో ఒకప్పుడు అసోంలో తనకు ఎదురైన అనుభవాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా గుర్తుచేసుకున్నారు. అసోంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తనను కొట్టడం, జైలులో పెట్టడం జరిగిందని, ఏడు రోజుల పాటు జైలు తిండి తిన్నానని అమిత్‌షా చెప్పారు. అసోంలోని డెర్గావ్‌లో "లచిత్ బర్ఫుకాన్ పోలీస్ అకాడమీ"ని శనివారంనాడు ఆయన ప్రారంభించారు. ఈశాన్య రాష్ట్రాలైన అసోం, మిజోరంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా ఆయన ఇక్కడకు వచ్చారు. "అసోంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నన్ను కూడా కొట్టారు. అప్పుడు ముఖ్యమంత్రిగా హితేశ్వర్ సైకియా ఉన్నారు. మేము ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా "అస్సాం కీ గాలియాన్ సునీ హై, ఇందిరా గాంధీ ఖూనీ హై" అనే నినాదాలు ఇచ్చేవాళ్లం. నేను కూడా అసోంలో జైలు తిండి తిన్నాను. అసోంని కాపాడేందుకు యావద్దేశం నుంచి ప్రజలు వచ్చారు. ఈరోజు అసోం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తోంది" అని అమిత్‌షా తెలిపారు. అసోం సీఎంగా హితేశ్వర్ సైకియా 1983-85, 1991-1996 వరకూ ఉన్నారు.

**పోరాట యోధుడు లచిత్ బర్ఫుకాన్**

మొఘులులకు వ్యతిరేకంగా విజయం సాధించడంలో అసోంకు సహకరించిన పోరాట యోధుడు లచిత్ బర్ఫుకాన్ అని, ఆయన పేరును పోలీసు అకాడమీకి పెట్టిన సీఎం హిమంత శర్మ అభినందనీయుడని అమిత్‌షా అన్నారు. లచిత్ బర్ఫుకాన్ అసోంకే పరిమితమైనప్పటికీ ఆయన బయోగ్రఫీ 23 భాషల్లో వెలువడి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. రాబోయే ఐదేళ్లలో లచిత్ బర్ఫుకాన్ పోలీసు అకాడమీ దేశంలోనే నెంబర్ వన్ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి సర్బానంద్ సోనోవాల్ తదితరులు పాల్గొన్నారు.

## గెలవక ముందు జనసేనాని..

## గెలిచాక 'భజన' సేనాని: ప్రకాశ్ రాజ్





**అమరావతి:** త్రిభాషా సూత్రం అమలు విషయంలో కేంద్రం, తమిళనాడు డీఎంకే ప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. అయితే, నిన్న(శుక్రవారం) రాత్రి జనసేన జయకేతనం సభలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై నటుడు ప్రకాశ్ రాజ్ కౌంటర్ల మీద కౌంటర్లు ఇస్తున్నారు. తాజాగా, పవన్ గెలవక ముందు "జనసేనాని".. గెలిచిన తరువాత "భజన సేనాని" అంతేనా? అంటూ సెటైర్లు వేశారాయన. హిందీ వద్దంటూ దక్షిణాది రాష్ట్రాలకు మద్దతుగా పవన్ గతంలో చేసిన పోస్టులను ట్వీట్‌కి ప్రకాశ్‌రాజ్ జత చేశారు. "హిందీ భాషను తమిళనాడు ప్రజల మీద రుద్దకండి అని చెప్పడం ఇంకో భాషను ద్వేషించడం కాదంటూ అంతకుముందు మరో ట్వీట్ కూడా చేశారు ప్రకాశ్‌రాజ్. "స్వాభిమానంతో మా మాతృభాషను, మా తల్లిని కాపాడుకోవడం" అని పవన్ కళ్యాణ్ గారికి ఎవరైనా చెప్పండి ప్లీజ్..' అంటూ కామెంట్స్ చేశారాయన. కాగా, పవన్ కల్యాణ్ బహుభాషా వ్యాఖ్యలపై డీఎంకే కూడా స్పందించింది. "మా వైఖరిని పవన్ తప్పుగా అర్థం చేసుకున్నారు. ఇతర భాషలు నేర్చుకునేందుకు మేం వ్యతిరేకం కాదు" అంటూ డీఎంకే అధికార ప్రతినిధి సయాద్ హఫీజుల్లా స్పష్టం చేశారు. తమిళనాడుపై హిందీని బలవంతంగా రుద్దుతున్నారని.. హిందీపై కేంద్రం తీరును తాము వ్యతిరేకిస్తున్నామన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.